# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక


పాఠకులకు దసరా దీపావళి శుభాకాంక్షలు



GREETINGS OF Dussera & Deepavali TO READERS


Visit TFAS Home Page http://www.tfas.net ❁ August 01 - September 01

Bulk Rate
US Postage

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

*On Other Days By Appointment Only*





1096/997

నమస్తే. ఆగష్టు-సెప్టెంబరు సంచిక విడుదలకు సిద్ధమవుతున్న సమయంలో, న్యూయార్కు నగరంలోని ప్రపంచ వ్యాపార కేంద్రంపై పెద్దపెట్టున విమానాలతో దాడి జరిగి అక్కడి రెండు నూటపది అంతస్థుల భవనాలతోపాటు మరో ఆరు భవనాలు కుప్పకూలి పెద్దయెత్తున ధన, ప్రాణనష్టాలు జరిగాయి. ఆ భయానకచర్యలనుండి కోలుకొని, మనస్సు స్థిమితం చేసుకుని పత్రికావ్యాసంగం మళ్ళీ చేపట్టేందుకు యింతకాలం పట్టింది. తెలిసినవారు, తెలియనివారు, యువతరం, పెద్దలు, తెల్లవారు, నల్లవారు, ఎందరెందరో దుర్మరణం పాలైనారు. వారి ఆత్మలకు శాంతి కలిగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతినందిస్తున్నాం. వస్తువయినా, మనిషైనా దూరమవుతేగానీ విలువ తెలిసిరాదంటారు. న్యూయార్కు, న్యూజెర్సీ నివాసులదరూ అమూల్యమైన భవనాలతోపాటు ఆత్మబంధువులును కూడ పోగొట్టుకుని విలవిలలాడిపోయారు. అమెరికనుల కీర్తికి చిహ్నంగా, WTC-న్యూజెర్సీ వాస్తవ్యులకు గర్వకారణంగా, వేలాదికుటుంబాలకు బ్రతుకుతెరువు కల్పించిన ఆకాశాన్నంటి నిలిచిన WTC భవంతులు రెండూ కూలిపోయి ఎందరినో అనాథలుగా, నిరుద్యోగులుగా గావించిన ఈ వెలితి తీరనిది, తీర్చలేనిది. ఆ బాధ మరువలేనిది, మరువరానిది.

WTC విధ్వంసకాండలో మృతజీవుల సంఖ్య ఐదువేలయితే, కాశ్మీర్‌లో టెర్రరిస్టుల విప్లవంమూలంగా గత పదిసంవత్సరాల కాలంలో మరణించిన భారతీయుల సంఖ్య యాభైవేలు దాటింది. ఈ హింసావ్యవస్థకు యిది కేవలం ప్రారంభమే. దీనికి ముగింపు రానున్నదో? గుజరాతు భూకంపంతో ప్రారంభమై- WTC విధ్వంసకాండలో అంతమవుతున్నదీ సంవత్సరం. రాగలకాలంలో కనీసం మన యువతరమయినా శాంతియుతంగా జీవితాలు గడుపగలరని ఆశిద్దాం.

అమెరికామాత అన్నపూర్ణలా నిండుమనసుతో ఎందరోదేశీయులను ఆహ్వానించి, ఆదరించి, భుక్తినిచ్చింది. యీనాడు ఆతల్లిని అవమానించి, ఆమె చేతులు నరికివేసి, వికలాంగినిగా తయారుచేయాలని ప్రయత్నిస్తున్నారు మతోన్మాదులు కొందరు. ఆతల్లికి యీనాడు మనసాయం ఎంతయినా అవసరం. ప్రతిదేశీయుడికీ, ప్రతిభారతీయుడికీ ఆతల్లి ఋణం తీర్చుకోవలసిన అవసరమెంతయినా ఉంది. శక్తికి లోపంలేకుండా తెలుగువారందరూ విరాళాలివ్వవలసినదిగా కోరుతున్నాము. ఎన్నో పెద్దసంస్థలు matching donations ఇస్తున్నారు. ఆ అవకాశం లేనివారు, చిన్నమొత్తాలు యివ్వగలిగినవారు TFAS-WTC కు చెక్కులు వ్రాసి విరాళాలు పంపగలరు. తె.క.స. యీ నిధిని రెడ్‌క్రాస్ వారికి అందజేయగలరు.

ఈ సంవత్సరంనుంచి మన తె.క.స. యువతరాన్ని ప్రోత్సహిస్తూ Youth Excellence Awards యివ్వదలచుకొంది. చదువులోనే కాక లలితకళలలో, క్రీడారంగంలో ప్రావీణ్యత సంపాదించి పేరు తెచ్చుకొన్న యువతీయువకులందరూ (వయసు 16-24) వారికి ప్రవేశమున్న విద్యలను తెలియజేసి, వారి ప్రతిభలను వ్యక్తంచేస్తూ శ్రీ భావరాజు మూర్తిగారికి నామినేషను పంపవలసినదిగా కోరుతున్నాము.

తె.క.స. దీపావళి కార్యక్రమం నవంబరు 18వ తేదీన జరుగనున్నది. మీకందరికీ సంవత్సరాంతంలో ఆహ్లాదకరంగా చక్కని కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం.

రేపటిమీది ఆశతోనే మానవజీవితాలు నిలచివుంటాయి. మన కలతలకు, కన్నీటికి స్వస్తిచెప్పి మన జీవితాలకు, మనసులో చిరుదివ్వెలు వెలిగిద్దాం.

"అగాధమౌ జలనిధిలోన ఆణిముత్యమున్నటులే-శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే-ఏది తనంతతానై నీదరికి రాదు-శోధించి సాధించాలి"........

జనని

## తె.క.స. వార్తలు:

ఆగష్టు 11. పాతికేళ్ళుగా న్యూయార్కు, న్యూజెర్సీలలో నాట్యతారగా, గురువుగా ప్రఖ్యాతిగాంచిన శ్రీ మతి లక్ష్మి-శ్రీ ఆనంద్ గారల ఏకైక కుమార్తె అనూరాధకు, రవిదేశాయ్‌తో క్రౌన్ ప్లాజా హోటల్‌లో బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా వివాహం జరిగింది. వధువు లాయరు, వరుడు నేవల్ పైలట్. వధూవరులకు తె.క.స. శుభాకాంక్షలు.

ఆగష్టు 12. తె.క.స. వనభోజనం మెర్సర్ కౌంటీ పార్క్‌లో జరిగింది. చాలమంది ఫోనుచేసి సిద్ధమయినా, ప్రకృతిమాత అనుకూలించనిమూలంగా వర్షంవల్ల చాలమంది నిరుత్సాహపడి రాలేకపోయారు. వచ్చిన 65 మందిలో యువతరం ఎక్కువ. ఇది ప్రోత్సాహకరమైన వార్త.

ఆగష్టు 18. తె.క.స. సభ్యులు, శ్రేయోభిలాషులు డా.రామలక్ష్మి, శ్రీ మూర్తి య్యరమిల్లి గారల ప్రథమ పుత్రిక డా.అనిత వివాహం విక్టర్ మిశ్రాతో రాయల్ ఆలబర్ట్ పాలెస్‌లో బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగింది. వధూవరులకు తె.క.స. శుభాకాంక్షలు.

ఆగష్టు 18. విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అయ్యగారి శ్యామసుందర్ గారి వీణా వాయిద్యకచ్చేరి బ్రిడ్జ్‌వాటర్ దేవాలయంలో బాగా జరిగింది.

సెప్టెంబర్ 1. పాతికేళ్ళుగా న్యూజెర్సీలో నివాసముండి ప్రస్తుతం కాలిఫోర్నియా తరలివెళ్ళిన మన మిత్రులు- శ్రీ పూర్ణచంద్రరావు,శ్రీ మతి శోభ పోతర్లంక గార్ల ద్వితీయ పుత్రిక వివాహం హిల్టన్ హోటల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. వధువు డా. విజయ, వరుడు డా. ఏడం రెడ్‌లిఫ్ వివాహంలో హైందవ-జ్యూయిష్ సంప్రదాయములను రెంటినీ చక్కగా పాటించినారు. నూతన దంపతులకు తె.క.స హార్దికాభినందనలు.

సెప్టెంబరు 9. హైదరాబాదులో తెలుగు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ యన్.గోపి గారి అమెరికాయాత్ర సందర్భంగా, వారి గౌరవార్థం తె.క.స. అధ్యక్షురాల శ్రీ మతి జనని కృష్ణ గారింట పుర్రప్రముఖులందరు కలిసి సాహితీగోష్ఠి-విందుభోజనం జరిపారు. స్వల్పవ్యవధిలో అందరూ విచ్చేసి సభను జయప్రదం చేయడమూ, ప్రత్యేక అతిథిగా చికాగోనుండి శ్రీ మతి శాంతి శారదాపూర్ణ గారు రావడం ముదావహం.

సెప్టెంబరు 16. సెప్టెంబరు 11న న్యూయార్కునగరంలో జరిగిన విధ్వంసంమూలంగా ఆవేదనతో, అశాంతితో అలమటిస్తున్న తెలుగువారందరికా మనోరంజకంగా బ్రిడ్జివాటర్ దేవాలయ ప్రాంగణంలో హైదరాబాదునుంచి వచ్చిన ప్రముఖగాయకులు శ్రీ జి.వి. ప్రభాకర్ గారు కర్ణపేయంగా పాటలుపాడి మనశ్శాంతి కలిగించారు. "మ్యూజిక్ ఈజ్‌ది బెస్ట్ హీలర్" అంటూ నడుంకట్టి, కళాంజలి డాన్సు స్కూలు తరఫున యీ కార్యక్రమం నిర్వహించిన శ్రీ మతి సుధ దేవులపల్లి గారికి తె.క.స. కృతజ్ఞతలు.

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 18 సంచిక : 4

ఆగష్టు - సెప్టెంబరు 2001



**Board of Trustees**
**2000 & 2001**

**President**
***Dr. Janani Krishna***
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
***Mr. Neppalli Prasada Rao,***
(732) 251-8326

**Secretary**
***Mr. Patri Raghava***
9/14,StratfordApts.
Oldbridge,NJ 08857
(732) 316-9380
secretary@tfas.net

**Treasurer**
***Mr. Thoga Viswam***
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
***Dr. Satyaveni Rao***
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
***Mr. Seethala Ramakrishna***
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
***Mrs. Avatapalli Seetha***
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
***Mrs. Kasinadhuni Radha***
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
***Mr.Chilumula ShanthiKumar***
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

తెలుగుజ్యోతి పాఠకులకు దసరా దీపావళి శుభాకాంక్షలు. నేను ఇండియానుండి తిరిగి వచ్చినవెంటనే ఎన్నో కబుర్లతో ఈ సంచికను ˘సుందరంగా తీర్చిదిద్దాలనుకుంటూండగా న్యూయార్కులో జరిగిన ప్రమాదం మనస్సును కలచివేసింది. అప్పటినుండి ఉత్సాహం కుదరక పత్రికను సకాలంలో కూర్చునకు చాలా ఆలస్యం జరిగింది. ఈ పరిస్థితికి నేనే బాధ్యుణ్ణి. అందుకు మీ క్షమాపణ కోరుతూ మున్ముందు ఇలాంటి ఆలస్యం జరుగదని హామీ యిస్తున్నాను.

ఇంకో కారణం కూడా వుంది. మనమంతా తెలుగువారం. ఈ దేశంలో మన సంస్కృతిని, మన భాషను, మన కళలను పదికాలాలపాటు మన భావితరానికి అందించాలనే తాపత్రయంతో గత పద్దెనిమిది సంవత్సరాలుగా తెలుగు జ్యోతి, తెలుగు కళాసమితులు పాటుపడుతూనే ఉంది. కానీ ఈ మధ్య మనవారు పై లక్ష్యాలకు అంతగా ప్రాధాన్యత యివ్వడంలేదు. ఎంతో ఆశతో ఏర్పాటుచేస్తున్న శాస్త్రీయ నృత్య సంగీతాలకు, నాటికలకు, శతావధానంలాంటి కార్యక్రమాలకు పట్టుమని పదిమంది కూడా రావడం లేదు. అంతేగాక, మన యువతరానికి తెలుగులమనే మాటే అవసరంలేకుండా పోతున్నది. ఈమధ్య జరుగుతున్న వివాహాలను చూస్తూంటే, భవిష్యత్తులో తెలుగువారు, తెలుగుభాష గగనకుసుమంలాగుంటుందేమో! తెలుగువారు తమ ఇంట్లో తెలుగుతన రక్షణకు చోటివ్వకుండా వుంటున్నప్పుడు కొందరు సంస్కృతి పరిరక్షణయని, పాటుపడడం ఎంతకాలమని, ఎందుకని కూడా అనిపిస్తోంది. మరి మీరేమంటారు?

ఇట్లు,

తమ నేస్తం, కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


1. From the President ............... 3
2. తె.క.స. వార్తలు, విశేషాలు........ 3,4
3. రాజాలక్ష్మి పురస్కారాలు ....... 7
4. అద్దె ఇళ్ళ భాగోతం... కథ.. సీతారామదాసు ... 8-11
5. మధన .. గేయం... జి.వి.ఆర్..కే శర్మ........ 11
6. తెలుగులో అక్షరాలు ఏవేమిటి... డా. వేమూరి .. 13
7. గరికపూలు.. వ్యాసం... సుప్రభ......... 14, 15, 19
8. ఇంతేనా ...కథ... రాధికా నోరి........ 17,18,19
9. మెఱపులు ... వేమూరి వేంకట రామనాథం... 20,21
10. భారతమాతా! .ఉత్తరం గవరసాన సత్యనారాయణ... 23
11. నయాగరా ..... పాట.. ఆచార్య ఎన్. గోపి.......... 23
12. Temple & spiritual insight. Dr. M.G. Prasad..24,25
13. కారములు.... ప్రభాకర్ విస్సావజ్ఝల..... 25
14. Matrimonials & Application Form....... 27
15. నోరి నరసింహశాస్త్రి. ముదిగొండ శివప్రసాద్....28,29,37
16. Women in AP . Essay, Malladi Subbamma 31,37
17. అన్నమయ్య భావలహరి...సత్యవాడ ఇందిరాదేవి. 32,33
18. స్నేహ (వావి - వలస).. పులవర్తి రామారావు .. 35,37


1. గత సంచికలో స్థలాభావం వల్ల ధారావాహికంగా వెలువడుతున్న మెఱపులు ప్రచురింపబడలేదు.
2. ప్రప్రథమంగా న్యూజెర్సీ అసెంబ్లీకి ఎన్నికయిన మొదటితరం అమెరికన్ ఇండియన్, మన తెలుగువాడు శ్రీ చివుకుల ఉపేంద్రకు అభినందనలు. ఆయన విశేషాలు వచ్చే సంచికలో...
3. అప్పాజోస్యుల - విష్ణుభొట్ల ఫౌండేషన్ 2001 ప్రతిభామూర్తి పురస్కారం మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుగారికి లభించింది. ఆయనకు అభినందనలు.


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $175 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

సెప్టెంబరు 23. తె.క.స సభ్యులు-మాజీ ఉపాధ్యక్షులు డా.శ్రీ శైలం, శ్రీ మతి ప్రేమ వర్ధాగార్ల ప్రథమపుత్రుడు డా.వివేక్ వివాహం- స్మృతి వరారియాతో గ్రాండ్ మేనర్‌లో వైభవంగా జరిగింది. వధూవరులకు తె.క.స. శుభాకాంక్షలు.

సెప్టెంబరు 30. తానా సభలకని విచ్చేసిన ప్రముఖ గాయని శ్రీ మతి శోభారాజుగారు బ్రిడ్జివాటర్ దేవాలయంలో అన్నమయ్య కీర్తనలు శ్రావ్యంగా ఆలాపించి ప్రేక్షకులమన్ననలందుకున్నారు.

సెప్టెంబరు 6. తె.క.స. సభ్యులు శ్రీ మల్లాది మూర్తిగారి షష్టిపూర్తి మహోత్సవం బంధుమిత్రుల సమక్షంలో చక్కగా జరిగింది. శ్రీ మతి శ్యామల, శ్రీ మూర్తిగారలకు తె.క.స శుభాకాంక్షలు.

అక్టోబరు 31. మన సంఘుసభ్యురాలు, శ్రీ మతి ఉషా కిడాంబి, శ్రీ శ్యామసుందర్ దంపతులకు శ్రీ నాథ్ పుత్రోదయం జరిగింది. శ్రీ నాథ్ మన తెలుగుజ్యోతి సంపాదకులు శ్రీ కిడాంబి రఘునాథ్, ఆయన సతీమణి ప్రభ ల యొక్క మనుమడు. వీరందరికీ తె.క.స. శుభాకాంక్షలను తెలుపుతున్నది.

నవంబరు 3. మన సంఘు సభ్యులు, మొదటి కార్యవర్గ ట్రస్టీ, శ్రీ మతి భారతి, శ్రీ నరహరి కొండిశెట్టి గారల కుమారుడు చి. సుధీర్ వివాహం చి.కుం.సౌ పాయల్ గుప్తతో చెర్రీహిల్ లో బంధుమిత్రుల సమక్షంలో జరిగింది. వారందరికీ, తె.క.స. శుభాకాంక్షలను తెలుపుతున్నది.


Dr. Shreedevi Thulasidas,
BDS, DDS

**Family & Cosmetic Dentistry of Ryders Lane**
**100 Ryders Lane, Milltown, NJ 08850**
**(732) 296-1010**

- periodontal Cleaning & Preventive maintenance
- Root canal Treatment
- Oral Surgery and Extraction
- Tooth Colored Fillings
- Complete & Partial Dentures
- Cosmetic Dentistry - Veneers, Bleaching etc.
- Crown and Bridge
- Implants
- State of the Art Sterilization
- Evening & Saturday Hours
- We work closely with your Insurance
- All Major Insurances Welcome

**New Patient and Children Welcome**



*Dr. Uma Eyyunni's* "**Tuhina Kanaalu**"

*Launched at Ravindra Bharati, Hyderabad*

*by poet laureate*

*Dr. C. Narayana Reddy*




Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

**Harivillu**
**Smt. S. Janaki**
**B.V. Balasai**

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

**Selected songs are available in 3 audio tapes/CD's**

*http://www.pranavamusic.com*

*Contact: (904) 940-0706 / e-mail: eyyunni@yahoo.com*

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## 2001 రాజాలక్ష్మి పురస్కారం

2001 రాజాలక్ష్మి పురస్కారం మధురైలో ఉండే అరవింద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపకులు, నిర్వాహకులు పద్మశ్రీ డా. గోవిందప్ప వెంకటస్వామి గారికి లభించింది.

అక్టోబరు 1,. 1918 వ సంవత్సరంలో మధురై సమీపాన వడమల్పురం లో జన్మించిన శ్రీ వెంకటస్వామిగారు మధురై లోని అమెరికన్ కళాశాలలోను, మద్రాసులోని స్టాన్లీ వైద్యకళాశాల లో విద్యనభ్యసించి ప్రథమంగా ఇండియన్ ఆర్మీలోనూ తరువాత మధురైలోని ప్రభుత్వవైద్యకళాశాలలో నేత్రవైద్యవిభాగంలోనూ, తరువాత ప్రభుత్వ ఆర్స్కిన్ వైద్యశాలలో ఇరవై సంవత్సరాలు పనిచేసి 1976లో మధురైలో అరవింద్ వైద్యశాలను స్థాపించి, ఇంతవరకు సుమారు ఎనిమిది లక్షల నేత్రశస్త్రచికిత్సలు జరిగాయి. అందులో ఒక లక్ష శస్త్రచికిత్సలు ఆయన చేశారు. సుమారు ఎనిమిది మిలియన్ల రోగులకు సేవలనందించారు. ఆయన అంధత్వం గురించి పెక్కు పరిశోధనలు జరిపారు. భారతప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ బిరుదుతో సత్కరించింది. అంతేకాక ఆయన ఎన్నో బహుమతులు, పురస్కారాలు పొందారు. తెలుగు కళాసమితి ఈ పురస్కార గ్రహీతకు అభినందనలు తెలుపుతున్నది.

ఈ పురస్కారగ్రహీతకు లక్షరూపాయల నగదుతోపాటు, జ్ఞాపికతో పాటు సన్మానపత్రమేకాకుండా న్యూజెర్సీలోని తెలుగుకళాసమతి వారి తరఫున 'కేవి రావు - జ్యోతి రావు' అవార్డును అమెరికాలో బహూకరిస్తారు. ఈ గ్రహీతకు అమెరికా ప్రయాణసౌకర్యాలు ప్రభ, కిడాంబి రఘునాథ్‌గారలు సమకూరుస్తారు.

## 2001 లక్ష్మీరాజా వైదిక పురస్కారం

2001 లక్ష్మీరాజా వైదిక పురస్కారం ఈ సంవత్సరం బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనాపాఠి గారికి లభించింది. 1934లో పశ్చిమ గోదావరిజిల్లాలోని ఇరగవరం గ్రామంలో జన్నించిన శ్రీ ఆంజనేయ ఘనాపాఠిగారు కృష్ణయజుర్వేద సలక్షణ ఘనాంతము - తైత్తరీయ శాఖాజతమాల, శిఖ, రేఖ, ధుజ్వా, ఢంక్ల, రథన, ఘన మొదలైన వాటిలోను, వికృత వ్యాఖ్యలలోను, అథర్వణవేదం - శౌనకశాఖలోను, శిక్షమ వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిష్యం, కల్పసూత్రములు మొదలుగు వేదాంగములలోను నిష్ణాతులు. ఆయన తన శిష్యపరంపరకు వేదవిద్యను ఉపదేశించి ప్రచారము గావించారు. ఆయనకు వేదకోవిద, ఘనాచూడామణి మొదలగు బిరుదులు ప్రసాదించారు. 1999 లో ఆయనకు భారతప్రభుత్వ అధ్యక్ష పురస్కారం లభించింది.

ఈ పురస్కార గ్రహీతకు , రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు పదిహేనువేల రూపాయల నగదు, జ్ఞాపిక, సన్మానపత్రముతో పాటు పదివేల రూపాయల మాన్ మాప్ అవార్డు కూడా లభిస్తుంది. తెలుగు కళాసమితి ఈ పురస్కార గ్రహీతకు అభినందనలు తెలుపుతున్నది.

## 2001 RAJA-LAKSHMI AWARD

The winner of Raja-Lakshmi Award for 2001 is **Padmasri Dr. Govindappa Venkataswamy.**

Born on October 1, 1918 in Vadamalpuram near Madurai, Dr. Venkatasway ahd his education at American College, Madurai and Stanley Medical College, madras. He first joined the Indian Army as a Physician. Later in 1956, Dr. Venkataswamy was appointed Head of Department of Ophthamology at the Government Madurai Medical College and eye surgeon at Government Erskine Hospital in Madurai. After 20 years of service, in 1976, he established Aravind Eye Hospital in Madurai where about 800,000 eye surgeries have been performed and over 8 million patients have benefited from services rendered. He personally performed over 100,000 eye surgeries. He has been actively involved with research and development. He developed and pioneered the concept of eye camps and safe assembly-line techniques, which have become models for blindness prevention and treatment worldwide.

He has been awarded Padmasri by the Goverment of India and is also a recipient of numerous other awards. TFAS congratulates the award winner.

The RAJA-LAKSHMI AWARD carries a purse of Rs. 100,000, a citation and a memento and is presented at a function in Chennai on November 19, 2001. The Awardee also receives Dr. K.V. Rao & Dr. Jyothi Rao Award of another Rs. 100,000 in association with the Telugu Fine Arts Society (New Jersey). The awardee is provided with travel expenses by Prabha and Dr. Kidambi Raghunath of New Jersey.

## 2001 Lakshmi - Raja Vaidika Puraskaram

2001 Lakshmi-Raja Vaidika Puraskaram for 2001 is awarded to **Brahmasri Gullapalli Anjaneya Ghanapaathi**. Born in 1934 in Iragavaram in West Godavari District, he ahs undergone training in Veda Sakhas and Samnitas beginning with 1. Krishan Yajurveda Salakshana Ghanantham - Tyttareeya Sakhajata Mala, Rekah, Rekah, Dhujuah, Danicah, Rathan, Ghana etc, Vikrit Phrases, specialised in GHANA, 2. Adhavana Vedam - Sounak Sakha, 3. Vedangas - Siksha, Vyakaranam, Chandas, Niruktam, Jyotisham, Kalpa Sutras. He propagated his knowledge of Vedas among his disciples,. H has rieceived several awards and titles - 'Vedka Kovida', 'Ghanachoodamani' area few among them. He has also received the President of India Award in the year 1999.

This award instituted in 1994 to coincide with the 60th birthday of Late Smt. Mahalakshmi Raja. The award carries a citation, a memento and a cash prize of Rs. 15,000. The awardee also receives the MAN-MAP Award of Rs. 10,000. The award is presented at a function on November 19, 2001 in Chennai, India. TFAS congratulates the awardee.

# అద్దె ఇళ్ల భాగోతం

వి.వి. సీతారామదాసు



'తెలివితక్కువ వాడు యిల్లు కడితే, తెలివయినవాడు అందులో ఉంటాడు' అని ఒక్క యింగ్లీషు సామెత. ఇది అక్షరాలా నిజం. ఎందుకంటే ఈ రోజుల్లో మధ్యతరగతి పట్టణాల్లో, ఒక మధ్యతరగతి ఇంటికి సుమారు నాలుగు లక్షలవుతుంది. అంటే రూపాయి వడ్డీవేసుకున్నా నెలకు నాలుగవేలు. ఇవికాక రంగులూ, సున్నాలూ, పన్నులూ, మరమ్మత్తులూ, అన్నీ కలిస్తే తడిసి మోపెడవుతుంది. ఆ యిల్లూ, ఆ పరిసరాలూ, ఆ యిరుగు పొరుగువారూ, వాతావరణం యివన్నీ మనకు నచ్చినా, నచ్చకపోయినా, ఎలాటి యిబ్బందులున్నా చచ్చినట్టు పడుండాలి.

ఆ మాత్రం యిల్లు నెలకో రెండు వేలు పారేస్తే ఎక్కడయినా అద్దెకు దొరుకుతుంది. అంటే రెండు వేలు మిగులు. సున్నాలు, రంగులూ, పన్నులూ, మరమ్మతులూ గొడవలేదు. ఇంటాయన వేయించకపోతే, మనమే వేయించి అద్దెలో తగ్గించడమే. లేదా యిల్లు ఖాళీచేసి మరో యింటికి పోవచ్చు. మనకు మరో ఊరు ట్రాన్స్‌ఫరయినా, లేక అదే ఊర్లో మరోచోటుకు ఆఫీసుకు దగ్గరనో, పిల్లల కాలేజీలకు దగ్గరనో, మారాలన్నా సమస్య ఉండదు. అదే స్వంత యిల్లు అయితే ఆ మారడం అంత సులభం కాదు కదా.

ఇవన్నీ ఆలోచించి, తెలివైనవాడిగా మిగిలిపోవాలని కోరుకుంటున్న నన్ను తెలివితక్కువ వాడిగా మార్చాలని, మా ఆవిడతో సహా మా బంధువులందరూ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కానీ నేనులొంగడంలేదు. దీనికి మరొక కారణం కూడా ఉంది. అవి అద్దె యిళ్లలోని అనుభవాలు. వాటిలో రెండు ఉదహరిస్తాను.

---

**ఆంధ్రజ్యోతి, తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజ్యలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు) వారి కథల పోటీలో ఎంపికైన కథ**

---

నేను ఈ ఊరికి మొట్టమొదట ట్రాన్స్‌ఫర్ అయి వచ్చినప్పుడు, రామ్‌నగరులో ఒక యిల్లు అద్దెకు తీసుకున్నాను. అద్దె వెయ్యి రూపాయలు. మూడు గదుల డాబా. గదులు రైలు పెట్టెల్లా ఉన్నాయి. గదులు మూడే అయినా మాకు సరిపోతాయి. మేం ఉన్నది ఒక్క మొగుడూ, ఒక్క పెళ్ళామే కదా. వంటగదిలో వండుకొని భోంచేసి, ముందు గదిలో కాసేపు ముచ్చట్లాడుకొని, మధ్యగదిలోని మంచం ఎక్కెయ్యడమే. ఇలా ఒకవారం రోజుల పాటు సాఫీగా గడిచిపోయింది.

ఆరోజు ఉదయం యింకా ఎవరు రాలేదు కదా అని ఊసుపోక డాబా మీదకెళ్ళేను. పిట్టగోడ దగ్గర నిలబడి చుట్టుపక్కలున్న యిళ్లూ, రోడ్డూ అవి చూస్తున్నాను. ఉదయం చల్లటిగాలివీస్తున్నది. అంతా ప్రశాంతంగా ఉంది. మనసుకు ఆహ్లాదంగా వుంది. అలా నేను పరవశిస్తూ ఉండగా.

'ఏమండీ బావగారూ, బాగున్నారా' అన్న పలకరింపు వినపడింది. ఊరి నుంచి మా మరదళ్ళెవరయినా వచ్చి పలకరిస్తున్నారేమోనని డాబావైపు చూసేను. ఎవ్వరూ లేరు. పిట్టగోడ మీద నుంచి తొంగి క్రిందికి చూసేను. మా వాకిట్లోకానీ, రోడ్డుమీదకానీ ఎవ్వరూ లేరు. ఎవరో ముసలమ్మ కూరలబుట్ట నెత్తినపెట్టుకుపోతున్నది. ఆవిడ అలా పలకరించే అవకాశం లేదు. సరేలే. మనభ్రాంతి అయి వుండదులే అని సరిపెట్టుకోబోతూ ఉండగా.

'ఇక్కడ అండి పిలుస్తుంటే. అలా దిక్కులు చూస్తారేంటండీ?' మళ్ళీ వినిపించింది అదే కంఠం. కమ్మని కంఠం. కోకిల కంఠం. అప్పుడు చూశాను పక్కింటి డాబావైపు సుమారు పాతిక సంవత్సరాల అమ్మాయి నిలబడి వుంది. మనిషి అందంగానే వుంది.ఎక్కడ ఉండవలసినవి అక్కడ, ఏ సైజులో ఉండవలసినవి ఆ సైజులో ఉన్నాయి కొంచెం

ఖరీదయిన చీరకట్టింది. పెద్దగా ముస్తాబు చేసుకున్నట్టు కనిపించలేదు. అయినా మరొక్కసారి చూడాలనిపించే అందం. నవ్వుమన్న కళ్లతో నన్ను చూస్తున్నది.

'మీరు పిలిచింది నన్నేనా' అని అడగాలుకుంటున్న సమయంలో వాళ్ల డాబా మెట్లమీద ఎవరో వస్తున్న అలికిడి అయి ఆగిపోయేను. ఒకాయన వచ్చేడు. టి.బి. పేషెంటు తాలూకు అస్థిపంజరంలా ఉన్నాడు. వంటిమీద లుంగీ తప్ప మరేమీ లేదు. అదయినా పైకి ఎగగట్టబడి వుంది. సగం బట్టతల. మిగిలిన సగం తలమీద అక్కడక్కడ వెంట్రుకలు రాగిరంగులో ఉన్నాయి. అంతే తలకు రంగురాసి నెల్లాళ్లయినదన్నమాట. కళ్లజోడుకు ఒక పక్క కాడవిరిగిపోతే తాడు కట్టినట్టున్నాడు. అయినా అది ముక్కు మీదికి జారిపోతూనే వుంది.

'ఏమే, పొద్దున్నే ఈ అడ్డగాడిదతో మాటాడడానికి డాబా మీదిక వచ్చేవా? నీకు పొగరెక్కువయ్యిందే. అక్కడ నీకోసం నేను చేసి పెట్టిన టిఫినూ కాఫీ చల్లారిపోతూ ఉంటే, యిక్కడ యీ తలమాసిన వెధవతో ఊసులాడుతూ, సరసాలాడుతూ కూచున్నావా. పద' అంటూ ఆమె చెయ్యి పట్టుకొని బలవంతంగా కిందకు లాక్కుపోయేడు.

ఎవరాయన. ఆమె తాతా. తండ్రా, కొంపదీసి ఆమె భర్త కాదుకదా. ఎవరయితే నాకేం. ఈరోజుపొద్దున్న లేవగానే అద్దంలో నా ముఖం నేను చూసుకునవాను. అంచేత ఏమీ చెయ్యకపోయినా యిలా అడ్డగాడిద, తలమాసిన వెధవ అని తిట్లు తిన్నాను. ఇంకెప్పుడు ఈ డాబామీదికి రాకూడదు. ఏదేనా అవసరం ఉంటే మా ఆవిడనే పంపించాలి అనుకుంటూ మెట్లు దిగి కిందికి యింట్లోకి పోయేను.

ఇలా ఒకవారం రోజులు గడిచేయి. ఈవారం రోజులూ ఆ అమ్మాయికాని ఆ ముసలాయన కానీ నాకంటపడలేదు. తరువాత ఒకరోజు సాయంకాలం ఆఫీసు నుంచి వచ్చేక పెరట్లో మొక్కలు ఎండిపోయినట్టున్నాయని బక్కెట్టుతో నీళ్లు పట్టి పోస్తున్నాను. నా వంటిమీద నీటి జల్లు కురిసింది.

తలెత్తి ఆకాశంవైపు చూసేను. వర్షంకాదు కదా మేఘాలు కూడా లేవు. సాయంకాలం నీరెండ యింకా వేడిగానే వుంది. మరి ఈ జల్లు ఎక్కడ నుంచి వచ్చిందీ అనుకుంటూ ఉండగా పక్క కాంపౌండులోంచి కిలకిల నవ్వు వినిపించింది. ఆ వైపు చూసేను. ఆ అమ్మాయే. పైపుతో మొక్కలకు నీళ్ళు పోస్తున్నది. నేనటు చూడగానే 'వ్వే వ్వే వ్వే' అంటూ నాలుక బయటకు పెట్టి వెక్కిరిస్తున్నది.

నిజం చెప్పాలంటే ఆ మొక్కల మధ్య ఆమె వనకన్యలాగ ఉంది. చూసైనా ఆనందిద్దామంటే ఆ ముసలాయన తిట్లు గుర్తుకొచ్చేయి. మళ్లీ యిక్కడకు వచ్చి ఎక్కడ తిట్ల దండకం ప్రారంభిస్తాడోనన్న భయంతో 'అమ్మా! నా మానాన్న నన్ను యిలా బతకనియ్యి' అని చెబుదామనుకుంటూ ఉండగానే.

'ఏమే, మళ్లీ ఈ బ్రాహ్మడికోసం యిక్కడ తగలబడ్డావా. ఇంట్లో ఉన్న ఈ మొగుడు నీకు చాలలేదా. రంకు మొగుడు కావలసి వచ్చేదా. నీకు తిమ్మిరి ఎక్కువయ్యిందే. అసలు నిసనది కాదు. ఆ దొంగ రాస్కెలుని అనాలి. వాడికాలు చెయ్యి విరిచేస్తే, నీకు బుద్ధివస్తుంది' అన్నాడు. అసలు విషయం ఆయనకు చెబుదామన్న ఉద్దేశంతో.

'అది కాదండీ...' అన్నాను.

'నువ్వు నోరు ముయ్యవయ్యా. నీకు నీ యింట్ల నీ పెళ్లాం ఉందికదా. అయినా నీకు నా పెళ్లాం కూడా కావలసి వచ్చిందా. ఈసారి నువ్వు దీన్ని చూసినట్టు కనిపిస్తే నీ గుడ్లు పీకించేస్తాను జాగ్రత్త!' అంటూ నాకు మరో మాట ఆడడానికి అవకాశం యివ్వకుండా ఆమెను యింట్లోకి లాక్కుపోయేడు.

ఈ ముసలాడు ఈమెకు భర్తన్నమాట. అతను అనుమానపడడంలో న్యాయం వుంది. అయినా ఇదెక్కడి గొడవ. ఏ పాపమూ ఎరుగని నన్నుమానించడమే కాకనోటికొచ్చినట్టూ తిడుతున్నాడు. ఇక ఈ అమ్మాయికంటూ, అతనికంటూ పడకూడదు. ఎలాగో తప్పించుకుతిరగాలి. ఈ సంగతి మా ఆవిడకు తెలియనీయకూడదు. అసలే ఆడవాళ్లు అనూయకు చెల్లెళ్లు కదా. అనుకుంటూ ఇంట్లోకి వెళ్లేను.

రోజులు గడుస్తున్నాయి. ఆరోజు ఆదివారం. మష్టుగా భోంచేసి పక్క మీద నడుంవాల్చేను. మా ఆవిడ ముందుగదిలో కూచుని ఏదో పత్రిక చదువుతున్నది. గేటుచప్పుడయింది. ఎవరో వచ్చినట్టుంది. ఎవరా అని అనుకుంటూ ఉండగా.

'బాగున్నారా, అక్కయ్యగారూ' ఆ అమ్మాయి గొంతుక వినిపించింది.

'ఎవరమ్మా మీరు' మా ఆవిడ అడుగుతోంది.

'నా పేరు మాలతి. ఈ పక్క యింట్లో ఉంటున్నాం. మా వారు మునిసిపలు ఆఫీసులో చేసి రిటయిరయ్యేరు.

'మీ నాన్నగారు రిటయిరయ్యేరా' తాను సరిగా వినలేదేమోననుకొని, అడిగింది మా ఆవిడ.

'మా నాన్నగారు కాదు. మా ఆయనే రిటయిరయ్యేరు. నేను ఆయనకు మూడో పెళ్ళాన్ని' సందేహం తీర్చిందా అమ్మాయి.

'పాపం. ఆయనకు మొదట యిద్దరు పెళ్ళాలు పోయేరన్నమాట.'

'పోలేదు. ఒకావిడ పాలబ్బాయితోనూ, మరొకావిడ ఈయన దగ్గరే పనిచేసే బంట్రోతుతోనూ లేచిపోయేరు. ఈ ఊళ్ళోనే ఉంటున్నారు, తరవాత ఈయన నన్ను పెళ్లిచేసుకున్నారు. ఎక్కువ కట్నాలిచ్చుకోలేని మా వాళ్లు, ఏమీ కట్నం అడగకుండా పెళ్లి చేసుకుంటానన్నాడని యీయనకు కట్టపెట్టేరు.'

'పోనీ మిమ్మల్నయినా సరిగా చూసుకుని, సుఖపెడుతున్నారా'

'చూసుకోవడం, సుఖపెట్టడం అంటే తిండికీ బట్టకూ లోటు లేదు. ఆపైన యింకేమీ లేదు. రోజూ రకరకాల వంటలు తనే వండిపెడతాడు. కానీ మరే సుఖమూ లేదు. వేరు వేరు పడకలు. ఆయన గదిలో ఆయనా, నా గదిలో నేనూ, పెళ్లయిన యీ అయిదేళ్ల నుంచీ యిలాగే జరుగుతోంది.'

'మీ పెళ్లయి అయిదేళ్లయ్యిందా.'

'ఏం, పెళ్లయి అయిదేళ్లయినా, నువ్వింకా లేచిపోలేదేం అని ఆశ్చర్యంగా అడుగుతున్నారా. లేచిపోదామనే చూస్తున్నాను. సరయిన వారు కనిపించడం లేదు. రోజూ కూరలు తెచ్చే బండబ్బాయి బాగానే వున్నాడు. కానీ వాడికి పెళ్లయి అయిదేళ్లయినా యింకా పిల్లలు లేరట. అంచేత కొంచెం అనుమానంగా ఉంది. సరే ఈరోజు ఆదివారం కదా. బావగారు యింట్లో లేరా?'

'ఏం ఉంటే ఆయనతో లేచిపోదామనుకుంటున్నావా'

'ఛ. ఛ, అలంటిదేం లేదు. అక్కయ్యగారూ. పక్క పక్క యిళ్లలోనే ఉంటున్నాం కదా అని అయినా లేచిపోవడం ఎందుకు?'

'అంటే లేచిపోకుండానే యిక్కడే ఉండి....'

'అవ్వే అలా చేస్తే అక్కడ మావారూ, ఇక్కడ మీరూ బాధపడరూ. మీరిక్కడ ఒక్కరూ కూర్చున్నారు కదా, ఆయన యింట్లో లేరా అని అడుగుతున్నాను.'

'ఆయన ఇంట్లో ఉంటే, నే నొక్కత్తినీ యిక్కడ కూచోకూడదా'

'కూడదా అంటే నేనేం చెబుతాను. నేనయితే ఆయన యింట్లో ఉన్నంతసేపూ, రాత్రయినా, పగలైనా, బెడ్‌రూమ్‌లో బంధించేసి, ఆయనతో పాటు ఉండి, ఆయనకు రెస్టులేకుండా చేసేదానిని. ఈ వయసులో కాకపోతే ఇంకెప్పుడు అనుభవిస్తాం చెప్పండక్కయ్యగారూ' అంటూ ఆమె యింకా ఏదో చెప్పబోతోంది. మళ్లీ గేటు చప్పుడయింది. ఈసారి ఎవరొచ్చేరు చెప్మా అని నేను అనుకుంటూ ఉండగానే వినపడింది ఆయనగొంతు.

'ఏమే ఈ ముదనష్టపు రంకుమొగుడి కోసం వీడింటికి కూడా వచ్చేశావా. అంతమదం ఎక్కువయ్యిందా నీకు. అయినా వాడికి మక్కలిరగదంతే కాని, నీకు బుద్ధిరాదే' అంటూ గర్జించాడు.

'అది కాదు తాతయ్యగారూ...' మా ఆవిడ ఏదో సర్ది చెప్పబోయింది.

'ఏమమ్మోయ్. నేను నీకు తాతలాగ కనిపిస్తున్నానా? ఏదో ఆఫీసులో ఎప్పుడూ ఏవో సమస్యల గురించి ఆలోచిస్తూ ఉండడం వల్ల సగం తలబట్టతల అయింది. మిగతా సగం పండిపోయింది. వేగంగా ఉద్యోగం రావాలని మా వాళ్ళు మ్యాల్లో

చేర్పించేటప్పుడు పది సంవత్సరాలు వయసు ఎక్కువ వెయ్యడం వల్ల తొందరగా రిటయిరు చేసేశారు. అంతమాత్రం చేత నన్ను తాతయ్యగారూ అని పిలుస్తావా?'

'పోనీ బాబయ్యగారూ అని పిలవనా' మా ఆవిడ రాజీపడబోయింది.

'ఆ పిలుపు మాత్రం ఏం బాగుందీ. ఇది నన్ను అక్కయ్యా అని పిలుస్తున్నది కదా. అంచేత మరిది గారూ అనో, పోనీ అది బాగుండకపోతే బావగారూ అనో పిలువు. అయినా ఇంట్లో విశ్వేపంగా గజ్జల గుర్రంలా పెళ్ళానివి నువ్వు వుండగా, నీ మొగుడికి నా పెళ్ళాం కూడా కావలసి వచ్చిందా. అంతగా మరొకర్తి కావలసివస్తే, చుట్టుపక్కల యిళ్ళల్లో యింతమందికి యిందరు పెళ్ళాలున్నారు కదా. అందులో ఒక్కర్తీ పనికిరాలేదా?'

'అబ్బే మా వారలాంటివారు కాదండీ' ధృడ విశ్వాసంతో చెప్పింది మా ఆవిడ. ఆఖరిసారిగా చెబుతున్నాను. ఇక మీదటి యిది నీ మొగుడివైపు చూసినా, వాడు దీనివైపు చూసినా నీ మొగుడిని నరికిపోగులు పెట్టించేస్తాము. ఈ వీధిల రౌడీలందరూ నా చేతిలోనే ఉన్నారు. జాగ్రత్త. వదలలే. అక్కడ నీ కోసం జిలేబీలూ, ఆవడలూ చేసి పెట్టేను. మెక్కుదువుగాని' అంటూ ఆ అమ్మాయిని లాక్కుపోయేడు.

మా ఆవిడ భళ్లున తలుపేసి, గుడ్లలనీరు కక్కుకుంటూ వచ్చి నా గుండెలమీద వాలిపోయింది. నన్నేమనుమానిస్తున్నదేమో అన్న భయంతో.

'చిట్టీ, నా సంగతి నీకు తెలుసుగా' అన్నాను జంకుతూ.

'ఛ, ఛ. మిమ్మల్ని నేననుమానించడం లేదండీ. ఇలాంటి మూర్ఖుల యింటిపక్కనుండడం కష్టమండీ. ఇదేమీ మన స్వంత యిల్లు కాదుకదా. మరో అద్దె యిల్లు చూడండీ.'

'అలాగే రేపు కృష్ణనగరులో ఒక అద్దె యిల్లు చూస్తామలే' భరోసా యిచ్చేను.

మర్నాడే కృష్ణనగరులోని మరో అద్దె యింటికి మారిపోయేం. ఆ మూర్ఖుల బారినుంచి మమ్మల్ని మేం రక్షించుకోగలిగాం. అదే స్వంత యిల్లు అయితే సాధ్యపడేదా. జీవితాంతం ఆ నరకాన్ని అనుభవించవలసిందే కదా.

* * * *

కృష్ణనగరులో యిల్లు కూడా చాలా బాగుంది. మేడమీద యింటిలో ఒక పోర్షను. రెండో వాటాలో వేరే కుటుంబం ఉన్నారు. ఆయన ఏదో బట్టల కొట్టులో పనిచేస్తాడట. ముగ్గురు పిల్లలు. వాళ్ళు మా ఆవిడని అక్కా, అక్కా అని పిలుస్తూ మా ఆవిడ వాళ్ళమ్మగారిని పిన్నిగారూ, పిన్నిగారూ అని పిలుస్తూ, చనువుగా ఉంటుంది. ఆవిడ మాత్రం నన్ను చూసినప్పుడల్లా 'అయ్యో! అల్లుడుగారున్నారు' అంటూ కొత్త పెళ్ళికూతురులా, సిగ్గుతో తప్పించుకు తిరుగుతుంది.

రోజులు గడిచిపోతున్నాయి. ఒకరోజు ఉదయం బద్ధకంగా ఉండి పక్కమీద నుండి లేవకుండా కళ్లు మూసుకుని పడుకున్నాను. కాలింగుబెల్లు మ్రోగింది. మా ఆవిడ వెళ్ళి తలుపుతీసింది.

'ఏమమ్మాయ్. మీ కాఫీలయిపోయినయా' అంటూ పక్కింటి పిన్నిగారు లోపలికొచ్చింది.

'ఇంకా కాలేదు పిన్నిగారూ. కాఫీ కలిపి అక్కడుంచేను. బ్రష్షుచేసుకునేందుకు వెళుతున్నాను. మీ అల్లుడుగారు యింకా లేవలేదు' మా ఆవిడ వివరాలన్నీ యిచ్చేసింది.

'అలాగా, సరే ఓ మూడు గ్లాసుల కాఫీ అప్పియ్యవమ్మా. మళ్ళీ ఎప్పుడయినా తీర్చేస్తాను. మీ గిన్నెలోనే యియ్యిలే. గిన్నె తర్వాత పంపించేస్తాను' అన్నదావిడ.

'మూడు చెంచాల కాఫీపొడి అప్పుకావాలా' మా ఆవిడ తాను సరిగ్గా వినలేదేమోనని సందేహం తీర్చుకోవడానికి అడిగింది.

'కాఫీ పొడి కాదమ్మా. కాఫీ, కాఫీ. ఇంట్ల పాలూ, పంచదార కూడా నిండుకున్నాయి. ఇంత పొద్దున్నే వాటికోసం మళ్ళీ వేరే ఎవరింటికెళతామా. మీ బాబాయిగారు అర్జంటుగా కాఫీ తాగి బయటకెళ్ళాలి' విశదీకరించింది పిన్నిగారు.

మా ఆవిడకు నోట మాటరాలేదు. ఏమీ అనలేక అక్కడ కలిపి ఉంచిన కాఫీ అలాగే ఆ గిన్నెతోనే యిచ్చేసి, మళ్ళీ మా కోసం పొయ్యిమీద నీళ్లు పడేసి నన్ను లేపి 'ఏమండీ, అర్జంటుగా బయటకెళ్ళి ఒక పాలపేకెట్టు తీసుకురండీ' అంటూ పురమాయించింది. సంగతంతా చూస్తున్నాను కనుక ఎందుకు అని ప్రశ్నించకుండా బయటికి బయలుదేరాను.

ఇలా, రోజుకు మూడు నాలుగుసార్లు వచ్చి ఏవైనా వస్తువులో, దినుసులో వంటకాలో అప్పు అని తీసుకుపోతూ ఉండేవారు. అంతేకాదు. కుర్చీలో, దిళ్ళూ, చీపుల్లూ, చేటలూ, చెంబులూ, గ్లాసులో, యిలా అన్నీ ఎరువు అని అడిగి తీసుకుపోతూ ఉండేవారు. కానీ ఎప్పుడూ ఏదీ తిరిగి తెచ్చి యివ్వడం అన్న మాటలేదు. దినుసులూ, వంటకాలూ వదిలేసుకొని, కుర్చీలు, గ్లాసులూ లాంటివి మాత్రం మేమే వెళ్ళి అడిగి తిరిగి తెచ్చుకొనేవాళ్లం. ఒక్కొక్కసారి అవి పూర్తిగా పాడయిపోయి వచ్చేవి. మా ఆవిడకి మొహమాటం వల్ల, లేదు, కాదు, కూడదు అనలేకపోయేది.

వారం రోజుల తర్వాత ఒకనాడు ఉదయం తొమ్మిది గంటలకు వాళ్ళబ్బాయి, ఒక అరకేజీ హార్లిక్సు సీసా తెచ్చి

'అక్కయ్యా! మా అమ్మ ఈ సీసా నిండా హార్లిక్సు పొడరుగానీ, బోర్నవీటా గుండ కానీ యిమ్మన్నది. ఈ సారెప్పుడయినా మేం కొనుక్కుంటే మీ అప్పుతీర్చేస్తాం' అన్నాడు.

'మా యింట్లో కూడా నిండుకుంది బాబూ. రెండూ లేవు. నేనింకా ఈరోజు సాయంకాలం తీసుకురమ్మని మీ బావగారికి చెబుదామనుకుంటున్నాను' అన్నది మా ఆవిడ.

'ఏంటీ, ఈరోజు యింకా యిరవయ్యో తారీకే. నెల్లాళ్ళకు సరిపడా తెచ్చుకున్న సామానులు యిరవయ్యో తేదీకే అయిపోతాయా' అంటూబుగ్గలు నొక్కుకుంటూ వచ్చేరు పిన్నిగారు.

'ఈసారి సామాన్లన్నీ నెలకు సరిపడా తెచ్చుకోలేదు పిన్నిగారూ. కొంచెం డబ్బుకిబ్బందిగా ఉంటే తరువాత చూసుకో వచ్చు అని కొంచెం కొంచెం తెచ్చుకున్నాం' మా ఆవిడ సంజాయిషీ యిచ్చింది.

'ఇది మరీ బాగుందమ్మా. ఇల్లన్న తర్వాత, నెల్లాళ్లకు సరిపడడమేకాక యిరుగు పొరుగువాళ్లల అవసరాలలకి అప్పు యివ్వడానికి కూడా సరిపోయినట్టు సామానులు తెచ్చుకోవాలిగాని, యిలా చాలీచాలనట్టు తెచ్చుకుంటే ఎలా, నెలకు అయిదువేలు జీతం అంటారు కదా. సామానులు తెచ్చుకోవడానికి ఎందుకంత బాధ' కోపంగా అడిగింది పిన్నిగారు.

'చెప్పానుగా పిన్నిగారూ. ఏదో అనుకోని ఖర్చు వచ్చింది. ఈ నెల ఎలాగైనా గడుపుకుందామని కొంచెం కొంచెం తెచ్చుకున్నాం.'

'మీరు గడుపుకుంటారు సరే, మరి యిరుగు పొరుగువారి సంగతి కొంచెం అయినా ఆలోచించేరా. మనం ఉంటున్నది మనుషుల మధ్య. అడవిలో జంతువుల మధ్యకాదు. ఒకరి అవసరాలు మరొకరు పట్టించుకోకపోతే ఏం బాగుంటుంది. మీరు అప్పు యిస్తారు కదా అన్న గట్టినమ్మకంతో మేం కొన్ని తెచ్చుకోవడం మానేశాం. ఇప్పుడెలాగా?' దబాయింపుగా అడిగింది పిన్నిగారు.

'మీకెప్పుడేం అవసరం వస్తుందో, ఏం అప్పు అడుగుతారో మాకెలా తెలుస్తుంది పిన్నిగారూ' తన తప్పులేదని సమర్ధించుకోబోయింది మా ఆవిడ.

'సరే యిక నుంచి మీరు నెలసరి సామానులు తెచ్చుకున్నప్పుడు మాకు చెప్పండి. ఆ నెలల ఓమేం ఏమేం అప్పు అడగదలచుకున్నామో లిస్టు రాసి యిస్తాను. మీ సామానులతో పాటు ఇవికూడా తెచ్చుకొని ఉంచుకుంటే మాకు అప్పు యివ్వడానికి మీరు యిబ్బంది పడనవసరం ఉండదు. తెలిసిందా. పదరా, బుజ్జీ. పక్కింటి పార్వతమ్మ అత్తయ్యగారిని అడిగి తీసుకురా' అంటూ అబ్బాయిని తీసుకుని కోపంగా బయటకు వెళ్ళిపోయింది పిన్నిగారు.

నోటమాట రాక యిద్దరమూ కొంతసేపు అలాగే ఉండిపోయిం.

మరికొన్ని రోజులు గడిచేయి. ఆరోజు శ్రావణ శుక్రవారం. సాయంకాలం ఆఫీసు నుంచి వచ్చి కాఫీ తాగుతూ, పేపరు చూస్తున్నాను. మా ఆవిడ గులాబీ రంగు చీరా జాకట్టూ వేసుకొని, తలలో గులాబీ పూలు పెట్టుకొని అచ్చం గులాబీ పువ్వులా తయారయి పేరంటానికి బయలుదేరింది. ఇంతలో కాలింగుబెల్లు మోగితే వెళ్ళి తలుపుతీసింది. ఎదు

రుగా పక్కింటివారమ్మాయి.

'అయ్యో! అక్కా! ఈ చీర నువ్వు కట్టేసుకున్నావా' దిగులుగా అడిగింది.

'ఏమమ్మా. నేను కట్టుకుంటే ఏమయ్యింది' ఆశ్చర్యంగా అడిగింది మా ఆవిడ.

'మా అమ్మకు ఈ రెంగు జెకెట్టు ఉంది కానీ, చీరా లంగా మేచింగుకు లేదట. మొన్న మీ బీరువాలో యీ చీర చూసిందట. అంచేత ఈ చీరా, దీనికి మేచింగు లంగా, అవ్వగా యిస్తే యీ అయిదు వారాలూ పేరంటం అయిపోయిన తర్వాత తిరిగి యిచ్చేస్తానంది. అవ్వడు నువ్వు, ఉతుక్కునో, లాండ్రీకి వేసుకునో, డ్రైవాషింగు చేయించుకొనే కట్టుకోవచ్చు. తొందరగా యియ్యక్కా.'

'అయిదువారాలూ, కట్టుకుంటారా, మీ అమ్మ' ఆశ్చర్యం మళ్లీ ఉదయించింది.

'లేకపోతే, ఈరోజే పేరంటం నుంచి రాగానే మెల్లమీదే నీ చీర యిప్పేసి యిచ్చెయ్యాలా? ఆమాత్రం నమ్మకం లేదా?'

'నమ్మకం లేక కాదమ్మా. చీరలూ, లంగాలూ, జాకట్లూ ఎవరూ ఎరువుగా అడగరు, యివ్వరు, పుచ్చుకోరు.'

'ఏం యిస్తే అరిగిపోతాయా, తరిగిపోతాయా, కొరుక్కుతినేస్తామా?'

'అలా అని కాదు. బట్టలు పాడయిపోతాయి. జాగ్రత్తగా వాడకపోతే, మరకలు పడడం, చిరగడం లలాంటివి జరుగుతాయి కదా. అంచేత ఎవరూ యివ్వరు.'

'మరకలు పడితే సబ్బుతో ఉతుక్కోవచ్చు. డ్రైవాషింగు చేయించుకోవచ్చు' ఇక చిరగడం అంటావా. చిరిగితే చిరుగుతాయి. ఈ జీవితాలే శాశ్వతం కాదు. ఈరోజున్న మనుషులు రేపుంటారో లేదో తెలియదు. పోనీ ఆ బట్టలు చిరగకుండా ఉంటే ఎవరయినా చచ్చేటప్పుడు తమతో తీసుకుపోతారా' వేదాంతం బోధించసాగిందా అమ్మాయి.

'తీసుకుపోతామని కాదు. ఉన్నన్నాళ్లూ సరదాగా అనుభవించుదాం అనుకుంటాం కదా'

'ఏం యివతలి వాళ్లకు అలాటి సరదాలుండవా, ఆ సరదాలు మీ సరదాల లాటివి కాదా. ఏదో భాగ్యవంతులు నాలుగు డబ్బులిచ్చేరు కదా అని పక్కవాళ్ల సరదాల గురించి పట్టించుకోవడం మానెయ్యడమేనా. ఓడలు బళ్లవుతాయి. బళ్లు ఓడలవుతాయి అంటారు కదా. ఎవరటికెవరు ఎలా ఉంటారో ఎవరికి తెలుసు' వేదాంతంతో పాటు అక్కసు కూడా కలిపిందా అమ్మాయి.

'పోనీయమ్మా! లలితా, ఇవ్వన్నా మాటలన్నీ ఎందుకు. ఇంతకీ యివడిడీ చీర నేను కట్టేసుకున్నాను కదా' ఎలాగయిన్నా యీ గొడవ ముగించాలని మా ఆవిడ తాపత్రయం.

'మరేం ఫరవాలేదు. ఈ చీర యిప్పేసి నాకిచ్చేసి మరో చీర కట్టుకో అక్కయ్యా! త్వరగా యియ్యి. అవతల పేరంటానికి టయిము అయిపోతున్నది. ఎన్నో ఇళ్లకు వెళ్లి రావాలి' తొందరపెట్టసాగిందా అమ్మాయి.

'ఈ చీరంటే నాకు చాలా యిష్టం. నేను కూడా ఎన్నో యిళ్లకు పేరంటానికి వెళ్ళాలమ్మా అందుకే సరదాపడి కట్టుకున్నాను.'

'ఈ చీర నీ దగ్గరే ఉంటుంది కదా. ఈరోజు కాకపోతే, రేపు, రేపు కాకపోతే ఎల్లుండి, ఎప్పడయినా నువ్వు కట్టుకోవచ్చు. ఈరోజుకి మాత్రం యిప్పేసి యిచ్చెయ్యి అక్కయ్యా! ప్లీజ్'

'నేను సరదాపడి కట్టుకున్నానని చెబుతున్నాను కదమ్మా'

'పోనీ అయిదు వారాలూ అక్కరలేదు. ఈ ఒక్క రోజుకే యియ్యి. రాత్రిరాగానే తిరిగి యిచ్చేస్తాం' రేపు నువ్వే జాగ్రత్తగా ఉతుక్కుని కట్టుకుందువు గాని' రాజీమార్గం చూపించింది.

'చూడమ్మా లతా. అవ్వగా గానీ, ఎరువుగా గానీ అడగవలసిన వస్తువులుంటాయి. అడగరాని వస్తువులుంటాయి. ఎవరయినా తమ అవసరాలకు సరిపోగా యింకా మిగిలితేనే అవ్వగా గానీ, ఎరువుగా గానీ యిస్తారు. తమ అవసరాలూ, సరదాలూ మానుకొని ఎవరూ యివ్వరు. అలా యివ్వవలసినదని ఎవరినీ అడగకూడదు' చిన్న హితబోధ చేయడానికి ప్రయత్నించింది మా ఆవిడ.

'ఆ మాత్రం మాకూ తెలుసులే. అసలు మా నాన్న అడగవద్దని చెపుతున్నా, వినిపించుకోకుండా వచ్చి అడగడం నాదే బుద్ధితక్కువ'

'చూశావా. మీ నాన్నగారికి మంచీ, చెడూ, సాధక బాధకాలూ తెలుసు, అందుచేతే అడగవద్దన్నారు' మా ఆవిడ వాళ్ల నాన్నగారిని మెచ్చుకుంది.

'మంచీ చెడ్డ గురించి కాదు. ఆ అమ్మాయికి ఏం జబ్బులున్నాయో, ఆవిడ చీరకట్టుకుంటే నీకూ అవి అంటుతుంటాయి. అంచేత అడగవద్దు అన్నారు. నేనే వినలేదు. బుద్ధి తక్కువదాన్ని' అంటూ విసురుగా బయటకు వెళ్లిపోయిందా అమ్మాయి.

'ఏమండీ. మీరు కోపగించుకోకుండా మరెక్కడయినా మరో అద్దెయిల్లు చూడండీ. వెళ్లాళకే యీ యింట్లలో ఉండలేకపోతునవాం. రోజురోజుకీ బాధ భరించలేకపోతున్నాం' అంటూ ఏడుపు గొంతుతో వళ్ళో వాలిపోయింది మా చిట్టి.

శాయీనగరులో మరో అద్దె యిల్లు కుదిరింది. మారిపోయేం. ఈ అవ్వల బాధ నుంచి తప్పించుకోగలిగేం. అదే స్వంత యిల్లు అయితే యిలా తప్పించుకోవడం సాధ్యం అయ్యేదా. ఎన్ని బాధలయినా భరిస్తూ పడి ఉండాల్సిందే కదా.

ఇప్పటికయినా ఒప్పుకుంటారా. నేను తెలివయిన వాడినని.

○

# మ థ న

అలనాడు
క్షీరార్ణవమథనం అంటూ
జరిగిందో లేదో కాని-
సిరితళుకూ, వెన్నెలవెలుగూ,
కరులూ, హరులూ, రత్నరాసులూ
కోరినవిచ్చే గోవూ, తరువూ
ఊహాతీత విశిష్టార్థములన్నీ
లభ్యమయినవో లేదో కాని-
విషధరుకరుణను, విష్ణుని మాయను
అమృతోత్పాదనమంటూ జరిగి
అమరత్వమే అబ్బినదో లేదో కాని-

అద్యతన
భవసాగరతరణరణంలో
బ్రతుకే తలమున్కల యాతన కాగా,
కనీసపు కోర్కెలు తీరుట లేదే!
గొంతెమ కోర్కెలు తీరుట దబ్బర!!
ఏ మూలో, ఎచటో సిరివెన్నెలలున్నా,
మామూలిట ఇక్కట్లే, ఇరులే!
ఈ హాలాహలనైరాశ్యతమస్సు లయించే,
జ్యోతిర్మయ అమృతోత్సాహము నిచ్చే
హరిహరులెవరూ కనరారే!

---

( తెలుగు కేలండర్ తిరగేస్తూ ఉంటే, నవంబర్‌నెల-కార్తికమాసంలో-27న క్షీరాబ్ధిద్వాదశి అని ఉంది. ఆనాడు క్షీరసాగర మథనం జరిగిందని ప్రతీతి ).

-జి. వి. ఆర్. కె. శర్మ
బోస్టన్, మాసచూసెట్స్

# సంతోష గానం

కదిలే నీ కనుపాపలో
నారూపు మెరిసింది
విరిసిన నా చిరు నవ్వులలో
నీ అనురాగం కురిసింది
తడబడు నీ మాటలలో
నీ కోరిక తెలిసింది
ఎడనెడ కలసిన మన
చూపులలో వెన్నెల
విరిసింది.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# తెలుగులో అక్షరాలు ఏవేమిటి?

('రచన' పత్రిక సౌజన్యంతో)

డా. వేమూరి వేంకటేశ్వరరావు, Pleasanton, CA

ఎప్పుడో అడగ వలసిన ఈ ప్రశ్నని ఇప్పుడా అడగడం?

'ఏ రాయి అయితేనేమిటి తల పగలగొట్టుకోడానికి?' అంటారే అలాగ ఎప్పుడో ఒకప్పుడు అడగ వలసిన ప్రశ్నే ఇది. ఎప్పుడైతేనేమిటి?

అసలు ఈ ప్రశ్న అడగాలని ఎందుకనిపించిందో చెబుతాను. నా పేరు వెంకటేశ్వరరావు అని రాయాలా, వేంకటేశ్వరరావు అని రాయాలా అని ఒక ధర్మ సందేహం వచ్చింది, ఒక సారి. ఎవరికి తోచినట్లు వాళ్లు రాయడం మన ఆచారం. ఒక వరస, ఒక వావి, ఒక ఒరవడి, ఒక నియమం, ఒక పద్ధతి పాటించడం మనవాళ్లకి అలవాటు లేదు. పైపెచ్చు రకరకాలుగా రాయడంలో ఉన్న రంజు ఒకే విధంగా రాస్తే ఎలాగొస్తుందని వాదించేవారు లేకపోలేదు. నాకేమో ఒక వరసో, ఒక వావో, ఒక ఒరవడో, ఒక నియమమో, ఒక పద్ధతో పాటిస్తే బాగుంటుందని ఒక తపన. అలా నియమితమైన పరిధిలో ఎన్ని ప్రయోగాలు చేసినా పరవా లేదు.

ఈ తపనతో ఇలా తపిస్తూ ఉంటే ఒకాయన, "సంస్కృతంలో 'వేంకటేశ్వరరావు' అని రాసి తీరాలి, తెలుగులో ఎలా రాసినా పరవా లేదు" అన్నాడు.

వెటకారానికి అంటున్నాడనుకున్నాను. "కాదు, నిజంగానే" అన్నాడు. "సంస్కృతంలో ఎ, ఒ లు లేవు, ఏ, ఓ లు మాత్రమే ఉన్నాయి," అని వివరణ ఇచ్చేడు.

ఉండబట్టక చిన్నయసూరి గారి బాలవ్యాకరణం తీసి చూసేను. మొట్టమొదటి సూత్రం "సంస్కృతమునకు వర్ణములేబది" అని ఉంది. దాని కింద మొదటి వరుసలో "అ అ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః" అని అచ్చులు ఉన్నాయి. ఈ జాబితాలో ఎ, ఒ లు లేవు, నిజమే!

రెండవ సూత్రం, "ప్రాకృతమునకు వర్ణములు నలువది" అని ఉంది. దాని కింద "అ అ ఇ ఈ ఉ ఊ ఏ ఓ అం అః" అని అచ్చులు పది ఉన్నాయి. ఇందులో ఋ ౠ ఌ ౡ లు లేవు. ఏ ఐ ఓ ఔ లు ఏమైపోయాయా అని ఆలోచిస్తూ తర్వాతి వాక్యం చదివేను. "కొందఱ మతంబున హ్రస్వవక్రంబులు ప్రాకృతంబునందుఁ గలవు. కొందఱ మతంబున వక్రతమంబులుం గలవు." అని ఉంది. ఎ ఒ లు హ్రస్వవక్రములు, ఐ ఔ లు వక్రతమములు.

మనకి ఆదిలోనే హంసపాదు వచ్చింది. ఈ రెండవ సూత్రాన్ని బట్టి ప్రాకృతంలో ఏమే అక్షరాలున్నాయో ఎవరికీ ఇదమిద్ధంగా తెలియదనే కదా సారాంశం? ఒక భాషలో ఉన్న అక్షరాలు ఏమిటో మనం తెగించి నిర్ణయించ లేక తుని తగువులా తీర్పు చెబితే ఎలా? ఏ మాటంటే ఎవరికి ఎక్కడ కోపం వస్తుందోనని మనం ఇలా ప్రవర్తించడం శతాబ్దాలుగా అలవాటు చేసేసుకున్నాం. మనం మన 'ఫారిన్ పోలసీ'ని కూడ ఇలాగే నడుపుతున్నాం.

"తెనుఁగునకు వర్ణములు ముప్పదియాఱు" అన్న మూడవ సూత్రం కింద "అ అ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అఁ" అన్న అచ్చుల జాబితా ఉంది. కనుక తెలుగులో 'ఎ' అనే అచ్చు ఉంది. కనుక వ+ఎ = వె అనే గుణింతాక్షరం కూడా ఉంది. 'వె' ఉంది కనుక వెంకటేశ్వరరావు అని రాసెయ్యవచ్చని భ్రమ పడిపోకండి. తిరుపతి వేంకటేశ్వరుడి పేరు కనుక, దేవ భాష సంస్కృతం కనుక, దేవుడి పేరు సంస్కృతంలోనే రాయాలి కనుక, నా పేరు వేంకటేశ్వరరావు అనే రాయాలి అని నాలో నేను తీర్మానించుకున్నాను. నేను అలాగే రాసుకుని పత్రికకి పంపితే వారేమో - నా రాత కాకపోతే ఏమిటి చెప్పండి - నా రాతని సవరించి వెంకటేశ్వరరావు అనే అచ్చుకొడుతున్నారు.

మనం ఈ రోజులలో రాసే భాష తెనుఁగు కాదు. ఎందుకంటే తెనుఁగులోని హల్లులకి ఒత్తులు లేవు. అంటే, నాగేశ్వరరావు కొడుకు నాగార్జున ఒత్తులు లేకుండా మాట్లాడే సంభాషణలలోని భాష తెనుఁగు అనుకోవచ్చు!

ఇంకా పెద్ద తమాషా ఉంది. పైన ఉదహరించిన మూడు సూత్రాల కిందనున్న వరుసలో ఉన్న ఉదాహరణలని మరో మూడు సార్లు చదివి చూసేను. ఎక్కడా - అంటే అచ్చుల జాబితాలో కాని, హల్లుల జాబితాలో కాని - కంచు కాగడా వేసి వెతికినా ఱ కనిపించ లేదు. కాని 'ముప్పదియాఱు' అన్న మాటలోనూ, 'కొందఱ' అన్న మాటలోనూ చిన్నయసూరి గారు 'ఱ' ని వాడేరు. ఈ శకటరేఫ మరి ఏ భాష లోనిదో! మూడొంతులు ముద్రాపకులు చేసిన ముద్రారాక్షసం అయి ఉండవచ్చు. మహా రచయిత, వయ్యాకరణి అయిన చిన్నయసూరి గారిలో తప్పులెన్నడం నా అభిమతం కాదు. భాషలో స్థాయీకరణ లోపించిందని మనవి చేసుకుంటున్నానంతే.

అయ్యా! చెప్పవచ్చేది ఏమిటంటే మన భాషలో ఎన్ని అక్షరాలు ఉన్నాయో, ఏమే అక్షరాలు ఉన్నాయో మనకే తెలియదు. ఉదాహరణకి నా దగ్గర ఉన్న పెద్ద బాలశిక్షలో 'య ర ల వ' లలో శబ్దం తెలుగు లిపిలో లేక పోతే సరి కొత్త అక్షరాలని సృష్టించి తెలుగులో కలిపేసేం. ఇలా వచ్చి కలిసినవే ఋ ౠ ఌ ౡ, విసర్గ, ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ శ ష అనే వర్ణములు. పోనీ వచ్చి కలిస్తే కలిసేయని ఊరుకున్నామనుకోండి. ముందొచ్చిన చెవులు కంటె వెనకొచ్చిన కొమ్ములు వాడి అంటారే అలాగ నాలాంటి వాడు 'వాంగ్మయం' అని తెలుగులో రాస్తే కొంపలు అంటుకుపోయినట్లు అది చెరిపేసి 'వాఙ్మయము' అని దిద్దెస్తారు. 'క్రిష్ణ' అని రాస్తే కసిరి కొట్టి 'కృష్ణ' అని వంద సార్లు 'ఇంపొజిషన్' రాయిస్తారు.

సంస్కృతం మాటలని తెలుగులో రాయడానికి వీలుగ్గా తెలుగులో కొత్త అక్షరాలని కలిపినట్టే ఇంగ్లీషు మాటలని రాసే సౌలభ్యతకి కొత్త అక్షరాలని సృష్టించ వలసిన అవుసరం ఉన్నప్పటికీ ఎవ్వరూ తెగించి ఆ పని చెయ్యలేక పోయారు. ఉదాహరణకి ఇంగ్లీషులో బతనక అనే మాట ఉంది. దీనిని పలకడం మనందరికీ తెలుసు. కాని ఈ మాటని తెలుగు లిపిలో బాంకు, బేంకు, బ్యాంకు, బేంకి, అనుకుంటూ రకరకాలుగా రాస్తారు. సంస్కృతపు ప్రభావం వల్ల తెనుఁగు హల్లులకి ఒత్తులు వచ్చినట్లే ఇంగ్లీషు ప్రభావాన్ని ఆసరాగా తీసుకుని బతనక అనే మాటని తెలుగు లిపిలో బేఁకు అని రాయవచ్చు. అలాగే పెఁన్ను ఇత్యాదులు. కాని ఇటువంటి తుంటరి సలహాలు ఇచ్చేనంటే 'ప్రయోగం పేరిట భాషని అపవిత్రం చేస్తావుటయ్యా, ఛావూ!' అని శంకరాభరణంగారు శివం ఎత్తిపోతారేమోనని భయపడుతున్నాను.

# గరిక పూలు

సుప్రభ, **Morristown, NJ**

"పలుకుల తల్లికి ప్రణామం
పడతి చేస్తున్నది పాదాభివందనం
స్వీకరించి ఆశీర్వదించు తల్లీ !"

మాటలు వెనుక నుండి వస్తున్నట్లుగా, సన్నగా వినిపించాయి. స్వరం పరిచితమైనదిగా ఉంది. చాలసార్లు విన్నట్లే ఉంది. కాని గుర్తుకు రావటంలేదు. ముఖం చూస్తే తెలుస్తుందేమోనని కనులు తెరిచాను. దూరంగా ఉందేమో ఆమె ముఖం మాత్రం సరిగా కన్పించలేదు. కాని చేతులో ఏదో పుస్తకమో, కాగితమో ఉన్నట్లున్నాయి. దానికి తోడుగా కొన్ని పూలు పండ్లూ..... ఎదురుగా ... నా కళ్ళను నేనే నమ్మలేక కలగంటున్నానేమోనని ఒక్కసారి కళ్ళు నులుముకుని చూశాను. కలగాదు. నిజమే... ఎక్కడో, ఎప్పుడో చదువుకొన్న సరస్వతీ స్తోత్రం మెదిలింది తలపులో... "శుక్లాంబరధారిణీం... శ్వేత పద్మాసనస్థితాం.... వీణాలంకృత పాణినీం....." పూర్తిగా గుర్తుకు రావటం లేదు కాని.... ఆమె చూస్తుంటే సాక్షాత్తు సరస్వతేనని అన్పించింది. ఒకచేతిలో వీణ. ఒక చేతిలో పుస్తకం అదనంగా రెండు చేతులు. తెల్లని చీర, చల్లని చూపులు, నల్లని అలకలు... హాయిగొలిపే చిరునవ్వు.... శిరసుపై రత్న ఖచిత కిరీటం. ఆసనంగా తెల్లని పద్మం భూమిని అంటకుండా ప్రక్కన వాహనం కాబోలు తెల్లని హంస... విరిసిన కలువలా తెల్లని కాంతులతో ధగధగ మెరుస్తూ ... పరిమళాలు వెదజల్లుతూ.. ఆమె ఎదురుగా ఉన్నది ఎవరో తెలియదు కాని... నా పుణ్యం పండిందని అన్పించింది. అదేవిని చూశాక మాయమవుతుందేమోనని మరల బాటునే ఉండి గమనించసాగాను. సంభాషణ వినటానికి చెవులు రిక్కించి.

ఆ వ్యక్తి స్వరంలో బాధ విన్పించింది. ఎందుకో జాలి వేసింది.... ఎందుకిలా చేశావు. తల్లీ ! వరంలాగా ఇచ్చావని మురిసిపోయాను. వ్రాసే చిన్న చిన్న గేయాలతోనే ... భావాలని పొంగించి వాటికి తోడుగ నీవు పలుకులిస్తే మహా ప్రసాదమని వచ్చినవి వచ్చినట్లు వ్రాసికొని దాచుకొన్నాను. అపురూపంగా, సంతోషం దాచుకోలేక అందరితో పంచుకొందామని నాలాటివాళ్ళు ఇంకా కొంతమంది ఉంటే వారివి కూడా విని అనుభవాలు పంచుకొందామని ఆశించాను. భాషాభిమానులు. సాహిత్యాభిలాషులు తెలుగువారు కొందరు సాహితీ సమూహం పేరిట సమావేశాలు జరుపుతున్నారని... తగుదనమ్మా అని చేరాను.... కవితలు వ్రాసి పాల్గొనేవారికి ప్రవేశం సులభం అని పరోక్షంగావిని నా దగ్గర ఉన్న గేయాలు ప్రవేశపత్రంగా వినియోగపడతాయోమోనని ఆశిస్తూ... పండిత ప్రకాండులు. పరతత్వవేత్తలు పోస్టు డాక్టరేట్లు, పెద్ద పెద్ద వైద్య శిఖామణులు. ఇంజనీర్లు - కంప్యూటర్‌ల గురించి తెలిసిన వాళ్ళు ఇంకా ఎందరో ఉన్న ఆ సభలో నోరు తెరిచి మాట్లాడడానికి ధైర్యం లేకపోయినా నీవిచ్చినవి కథ అని చదివి విన్పిస్తున్నాను. క్రితం సారి కృష్ణగారి పుణ్యమా అని టైము ఎంతయినా తీసుకోండి ఫరవాలేదు. చదవదలచినవి పూర్తి చేయండి అంటే సరేనని... నీవిచ్చన వాటిలో వైవిధ్యం చూపించాలని (అయిదు) కొన్ని ఎన్నిక చేసి చదివాను. ప్రాక్పశ్చిమ ఖండాలలో 'పూవుల' అందం చూపించాను. 'కవితావాహిని' మీద నదీ విహారం చేయించాను. 'మానస గీతం' వినిపించాను. 'భూతల స్వర్గం'కు బాటగా నీ విచ్చిన పాటను విన్పించాను. ఒక్కరికీ నచ్చినట్లు అన్పించలేదు. ఎందుకలాటివి ఇచ్చావో అడుగుదామని వచ్చాను. తల్లివి కదా, కన్నీళ్ళు తుడిచి కొంచెం సలహా ఇస్తావేమోనని ఆశిస్తూ... చెప్పమన్నా ! బాధగా ఉంది లోపల. ఈ 'గరికపూలు' ఎందుకిస్తున్నావు. యింకా మంచి భావాలతో భాషతో పరిమళాలు వెదజల్లే సాహితీ పుష్పాలను ఎందుకని ఇవ్వలేకపోయావు. నేనేదో ఊహించుకొని అపోహలతో బాధ పడేకంటే నీ నోట నుండే నిజం వినాలని, ఆలోకం నుండి కష్టపడి వచ్చానీ సత్యలోకానికి చెప్పుతల్లీ ! కారణం వినాలని ఉంది."

నాకూ బాధగా అనిపించింది. ఆమె అడిగిన తీరు చూస్తే..... కానీ నేను చేయగలిగిందేమీ లేదు కదా ! అయినా అడిగినది దేవిని..... ఆమె ఏం చెపుతుందోనని కుతూహలంగా .... చూపులన్నీ ఆమె మీదే కేంద్రీకరించి చెవులు కూడా అటువైపే ఉంచి వినటం మొదలు పెట్టాను.

పిచ్చిదానా ! ఎందుకు అంత బాధ ! ఎవరికో నచ్చలేదని నీ కవితలు పరిమళాలు చిమ్మేవికాదని ఎందుకు అలా బాధపడతావు ? సృష్టిలో ప్రతిదీ విలువైందే... దేని స్థానం దానికి ఉంది. దేని విలువ దానికి ఉంది. విలువ అనేది చూసేవారి దృష్టిని పట్టి ఉంటుంది. వారి వారి అభిరుచులనుపట్టి దృక్పథం పట్టి ఉంటుంది. అందరికీ అన్ని నచ్చవని నీకూ తెలుసు కదా ! గరిక పోచ నుండి గగన సీమల వరకూ సృష్టిలో ప్రతిదానికీ గరిమ ఉంది. గగన సీమలలో విహరించే పక్షులకు, గరికపోచపై పాకే జీవులకు... అవి కావలసినవే కదా ! గరిక పోచలు, గరిక పూలు యిస్తున్నావు. పరిమళాలు జిమ్మే ప్రసూనాలు యివ్వటం లేదని అడిగావు. విను. కర్మ సిద్ధాంతం గురించి చదువుకో లేదా గీతలో పూర్వ జన్మ సుకృతం అనేది కొంత ఉంది. దానిని బట్టి ఈ జన్మలో యీ పూవులని ప్రసాదించాను నీకు... నీ పూర్వ పుణ్యాన్నిబట్టి నీకు నేను ఎంత యివ్వవలసినదీ ముందుగానే నిర్ణయించారు మావారు. తెలుసుగదా ... నాలుగు ముఖాలు 'నలువ'. ఈ జన్మంతా తపస్సు చేసి. యీ చిన్ని చిన్ని కవితలతో కృషిచేసి, నిత్యం నన్ను తలచుకుంటూ పూజించు... మరుజన్మలో నీ కోరిక నెరవేర్చుటానికి తప్పకుండా ప్రయత్నిస్తాను... సంగీత. సాహిత్యాలలో ప్రవేశము.. పెంపుదల నిచ్చి కొన్నయినా పారిజాత ప్రసూనాలు ఇవ్వటానికి చూస్తాను. దానితోపాటు నీవుకోరుకుంటున్న విధంగానే.... సంగీత సాహిత్యాలలో అభిరుచి ఉండి నిన్ను, నీ కవితలను... అభినందించి. ఆనందించి ప్రోత్సహించగలిగిన వ్యక్తినే జతకూరుస్తాను.... సరేనా.....

నవ్వు .... కొంచెం కోపం... రెండూ కలసిపొంగాయి నాలో... దేవి రహస్యంగా ఆమెతో చెప్పిన మరుజన్మ కబురు వినగలిగానని సంతోషంలో నవ్వు.... అంతదూరం నుండి వచ్చి అడిగినందుకైనా ఇస్తానని అనలేదే అడిగినది అని చిరుకోపం...... అయినా కిమ్మనకుండా కూడా నెమ్మదిగా ఉండిపోయాను. ఆచోటులోనే అతుక్కొన్నట్లు.

ఎదుట ఉన్న వ్యక్తికి యింకా తృప్తినిచ్చినట్లు లేదు. ఆ తల్లి మాటలు. అక్కడే నిల్చుండిపోయింది. ఆలోచిస్తూ ఒక్క నిముషం. మలర మాటలు వినిపించాయి ఆమె వైపునుండి.

'మరుజన్మ గురించి చెప్పిన వార్త సంతోషకరమైనదే తల్లీ... ప్రస్తుతం యీ జన్మ గురించి యింకా కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. అడగాలని ఉంది. అడగనా ? "తప్పకుండా... "చల్లకు వచ్చి ముంత దాచడం దేనిక ?" ఇంకేముంది నీ మనసులో... అడుగు ఫరవాలేదు" అంది దేవి.

నీ విచ్చిన వాటితో తృప్తి పడతాను. కాని పైకి పోవాలనుకోవటం - రోజు రోజుకూ ఇంకా కొంచెం ఎదిగి ... ఇంకా మంచివి వ్రాయలనే కోరిక చంపుకోలేకపోతున్నాను. కనీసం మంచి భాషా జ్ఞానం అయినా, ఇవ్వలేవా? భాషామ తల్లివి అని పేరు కదా నీకు! ఆ సాయం చేయగలవా ? అదీ కాక యీ కవితలకు భావాలన్నీ లోపల హృదయంలో నుండి నీవు పుట్టించి కదా ! - "కవితల ఆకాశంలో ధ్రువతారగా నిలవాలనీ శారదవీణా తంత్రులలో ఒక తీగనై మ్రోగాలనీ... వ్రాయించావు ఒక చోట... హాస్యాస్పదమైన మాటలు కావా అవి ? కనీసం చక్కని భాషా జ్ఞానం కూడ లేకుండా మంచి కవితలు ఎలా వ్రాయగలను ? ధ్రువతారగా ఎలా నిలువగలను ? నీవు వ్రాయించిన పలుకులే కాబట్టి - నీవే దారి చూపించాలి. అవి నిజమయే మార్గమేమిటో... ఎంతకాలం పట్టుందో కూడ చెపితే ... చిన్నగా నసిగింది ఎదురుగానున్న ఆ వ్యక్తి....

నవ్వటం మొదలు పెట్టింది దేవి ! ఏమో గదా ఆ కొంచెం పలుకులిస్తే ... పలుకుల(ంజెలినే బుట్టలో వేయాలని చూస్తున్నావా .... మాటలు వ్రాయించింది నేనే సందేహంలేదు. లేకపోతే నీ మనసులో అటువంటి కోరికలు రావని కూడ తెలుసు... కనీసం మాటల రూపంనయినా కాగితం మీద పెట్టిస్తే.... ఎదురుగా కన్పించి రోజూ నీకు నీవు ఆ స్థాయికి వెళ్ళాలని కృషి చేసి యింకా కొంచెం కొంచెం ఎదగటానికి ప్రయిత్నిస్తావని. వ్రాయించాను. పాతిక సంవత్సరాలు భాష గురించి పట్టించుకోకుండ ఒక్కసారి నేను నాలుగు గేయాలు వ్రాయించానని భాషా జ్ఞానం రమ్మంటే ఎలా వస్తుంది ? ఇదివరకు భాష మీద ఆసక్తి చూపించనని... నీ తండ్రి భాషాభిమానం. ఆయనకు ఉన్న ప్రేమ చూపి కనీసం మీలో ఏ ఒక్కరికైనా ఆ భాషతో మరల పరిచయం చేద్దామని - నీకు గేయాలివ్వటం మొదలుపెట్టాను. మిగిలిన జీవితం అంతా భాషతెలిసిన వారితో మంచివారితో సాంగత్యం చేసి... ప్రది దినమూ కొంత చదువుతూ క్రొత్త క్రొత్త పదాలు నేర్చుకో... క్రమ క్రమంగా భాషా జ్ఞానం వస్తుంది. నీవు కోరుకున్నంత రాకపోయినా మెరుగవుతుంది. అంతా నేను యిస్తే .... అరటి పండు వలిచి చేతిలో పెట్టే నీకై నీవు చేసేదేమిటి ? నీ కృషి నీవు చేయటం మొదలుపెట్టు నన్ను మనసులో నిల్పుకొని. పైనుండి, లో నుండి అప్పుడప్పుడు కొంత సాయం చేస్తాను. ఇంతకంటే ప్రస్తుతానికి ఏమీ ఇవ్వలేను.... మృదువుగానే చెప్పిందామె.. మాటలు గట్టిగానే ఉన్నా .....

అయినా ఎదుటి వ్యక్తి కదలలేదు... ఎన్ని ప్రశ్నలతో వచ్చిందో యేమో... ఆశ్చర్యమనిపించింది.... కొంచెం....

సలహాకు కృతజ్ఞురాలిని తల్లీ.... నీవు చెప్పినట్లుగానే కృషి చేయటానికి ప్రయత్నిస్తాను. ప్రయత్నించటమే కాదు. చేస్తానని మాట ఇస్తున్నాను. భాషా జ్ఞానుల సాంగత్యం అంటావా ? అవతలి వ్యక్తి నీకు నాతో స్నేహం చేయగల పరిణతి... అర్హతలు లేవు అనకుండా ఉంటే ఎవరి దగ్గర నేర్చుకొనటానికికయినా సిద్ధమే... అయితే... యింకెన్నాళ్ళుందో సమయం యీ భాషవృద్ధిచేసుకొనటానికి నీవు చెప్పగలిగితే... చిన్నగా అడిగింది ఎదుటి వ్యక్తి.

ఆదేవి ఒక్క నిముషం మౌనం వహించింది. ప్రతివ్యక్తికీ ఎంత ఆయుష్షు ఉండాలో ముందే నిర్ణయించి సృజిస్తాడు విధాత. కానీ, అది నాకు కూడా తెలియనీయడు... స్టేట్ సీక్రెట్స్, క్లాసిఫైడ్ డాక్యుమెంట్స్‌లాగా తనలోనే ఉంచుకొంటాడు. ఆ రహస్యం - అవసరమొచ్చినప్పుడు ఆకాల యముడికి మాత్రం చెప్తుంటాడు. ఆయన తన విధి నిర్వర్తించటానికి వీలుగా.... ఈ రోజు రక్షణ మాత్రమే నీది.. అనే విషయం గుర్తుంచుకొని క్షణక్షణమూ ప్రతిదినమూ చేయదలచుకొన్నవి చేసుకో... ఈ జన్మలో కోరుకొన్న భాషాజ్ఞానం రాకపోతే... యీ జన్మలోని భాషాభిమానం మరుజన్మకు కూడ ఉండేలా చూస్తాను. మరిచిపోకుండా విడిచినచోటునుండి మొదలుపెట్టేలా... సరేనా.... ఇంకా ప్రశ్నలు ఏమైనా మిగిలి ఉన్నాయా... నవ్వుతూనే అడిగిందామె...

ధైర్యం పుంజుకొంటున్నట్లు... రెండు క్షణాలు తటపటాయించి అడిగింది ఎదురుగా నున్న పడతి - ఆశయాలు మితిమీరి పోతున్నవని కోపగించకుండా ఉంటే.. యింకా కొన్ని ఉండిపోయినవి.... ఒకటి ... ఎప్పుడూ గేయాలే కాకుండా అప్పుడప్పుడు ఛందోబద్ధమైన పద్యాలు. కొన్ని గద్యరచనలు చేయగల శక్తిని కూడా ప్రసాదించగలవా, వైవిధ్యం కూడా ఉంటుంది. నాగేయాలతో బోరుకొట్టున్నవాళ్ళు కూడ సంతోషిస్తారేమో కొంచెం అయినా... ఛందస్సు గురించి జ్ఞానమే లేదు కదా ప్రస్తుతం నీకు - ఛందోబద్ధమైన కవితలంటే ఎలా?" అని అడిగిందామె. "ఏ భాషాజ్ఞానములేని కిరాతుడికి జిహ్వపైన కూర్చుని రామాయణం రాయించిన తల్లివి... నీకు తలచుకొంటే అసాధ్యమైనదుంటుందా? ఎందుకిలా పరీక్షిస్తున్నావు? నీవు నా హృదయంలో ఉండి, తలపులలో నిలిచి... కలలలో నాట్యం చేయటానికి పలుకులిస్తే.. నేను వ్రాయలేనిది. చేయలేనిది ఉంటుందా ? ఏమైనాసరే కొన్ని పద్యాలయినా ఇస్తేగాని నేనిక్కడ నుండికదలను అని భీష్మించుకొని కూర్చుందామె.... కళ్ళు మూసుకొని.... చేతులు జోడించి.. మరల ప్రార్థనకుపక్రమించింది.

"సరస్వతీ మహాభాగే విద్యే కమలలోచనే విద్యారూపే విశాలాక్షీ విద్యాందేహి నమోస్తుతే! భక్తితో ప్రార్థనచేస్తున్న వనితను చూచి ఆ తల్లి కొంచెం సందిగ్ధావస్థలో పడినట్లుంది. ఆమె అన్నదాంట్లో అతిశయోక్తి లేదుకదా .... నిజంగా నేను జిహ్వమీదకూర్చొని ఆ శ్లోకం పలికించకపోతే అతడు రామాయణం వ్రాయగలిగేవాడుకాదుగదా... ఇంత భక్తితో కొలుచుకుంటున్న వ్యక్తిని నిరాశతో పంపించటం ఎలా అందులో... వీణాధరే విపుల మంగళ దానశీలే... భక్తార్తి నాశిని.... విరించిహరీశవంద్యే.... కీర్తిప్రదే... అఖిలమనోరధదే..... మహార్హే... విద్యా ప్రదాయిని సర్వస్వతి నేమి నిత్యం అంటూ స్తోత్రం చేస్తూన్నప్పుడు తన ఆర్తి తీర్చకుండా మనోరథం నెరవేర్చకుండా పంపటం ఎలా వట్టి చేతులతో ఏ వరదానమూ చేయకుండా ... అని అనుకొన్నట్లుంది... అభయమిస్తున్నట్లు... చేయెత్తింది దేవి.

నీవు కోరుకొంటున్న వైవిధ్యమిస్తాను... ఛందోబద్ధంకాకపోయినా... అనుకరించయినా పద్యాలు వ్రాయగలిగే శక్తిని ఇస్తున్నాను.. మిగిలినవి నేను సరియైన దనుకొన్న సమయంలో తప్పకుండా ఇస్తాను.... నీకు నచ్చిన వ్యక్తి మీదనే నా మీదనే నీ పద్యాలు ప్రారంభమవుతాయి. 'గరికపూలు' అని నిరసించకుండా సంతోషిస్తూ... పారిజాత ప్రసూనాల కొరకు ప్రార్థిస్తూ ఉండు... నీ పుణ్యం నిండిననాడు... అవి కూడా నీ ఒడిలో ఆయాచితంగానే రాలుస్తాను. అంతవరకూ... గరిక పోచకూడా గరిమతోనుండే సృష్టిలో ఒక భాగమేనని మరిచి పోకుండా...

సాహిత్యాభిమానివై... భాషను పెంపొందించుకుంటూ నీ గేయ కవితలే నేను నీకిస్తున్న వరాలుగా భావించుకొని.. ఆనందిస్తూ సుఖంగా ఉండు. నీ ఆనందాన్ని అందరకూ పంచు.

ఈసారి 'సాహితీ సమూహం' సమావేశంలో ఏదైనా నిరాశ కలిగితే ఈ ....... మననం చేసుకో. ఎవరైనా అడిగితే.. చదివిన 'గరికపోచ'యైనా 'గరికపూలై'నా అన్నీ గీర్వాణి ప్రసాదాలే... చదువుల తల్లి చెప్పమందని నామాటగా చెప్పు.

అందరికీ నా ఆశీస్సులందించు.. భాషాభిమానంతో విదేశాలలో ఉంటూ... సాహిత్యసేవ చేస్తూ... సంగీత సాహిత్య రూపిణినైన (నన్ను) నాకు సేవచేస్తున్న సాటి తెలుగు వారందరికీ కూడ చెప్పు. సరస్వతి సాదరంగా వారి కుశల సమాచారాలు అడిగిందని.... వారి భాషానురక్తినీ, సారస్వత సేవను యీ భాషామతల్లి... సరస్వతి మరిచిపోదని... ఎదురుగా ఉన్న వ్యక్తి చేతిలో దోసిట పట్టి ఆమె ఆశీస్సుల నంగీకరించిన ఆచేతులో టపీమని చుక్కలుగా రాలిపడ్డాయి (కన్నీటి బిందువులు).

సరస్వతి కంటినుండి బిందువులా.. పోతనకు (కలలో) ప్రత్యక్షమైనప్పుడు రాల్చిందని విన్న గుర్తు.. మరల ఈ దేవికి కొంచెం కలవరం రేగింది. లోపల సరస్వతి కూడా దిగులువేసింది కాబోలు అందరూ... ధనార్జన వ్యామోహంలో పడి తనను మరచిపోతారేమోనని....

ఏమిటో అని ఆమె అడిగేలోపలే... అంతర్ధానమైంది దేవి. ఆరు చేతులతో నిల్చిన కన్నీటిబిందువులు అకస్మాత్తుగా పరిమళాలు జిమ్మే పారిజాతాలుగా మారి ఆమె... ఆమె చుట్టూ సౌరభాలు చిమ్మటం ప్రారంభించాయి. (కోరికలు ఎప్పుడు ఏ రూపంలో నెరవేరుతాయో తెలియదు) ఆమె వెనుదిరిగే ముందు... పద్యం చదవటం మొదలు పెట్టింది నెమ్మదిగా... "వినతుల చేసెదన్ నలువ రాణికి భక్తిని పాదమంటంచున్. ఆమె కోరిక నెరవేరుతున్నట్లు, ఆమె ముఖంలో కనిపించిన సంతోషం చెప్పక చెప్పటం మొదలు పెట్టింది. క్రిందికి దిగివస్తున్న ఆమెను చూచి ఆనందించకుండా ఉండలేకపోయాను. మనసులోనే అభినందించాను. వచ్చినపని కొంతయినా నెరవేర్చుకొన్నందుకు. ఆమె పుణ్యమా అని చదువుల తల్లిని చూచే భాగ్యం

( మిగతా 19 వ పుటలో )

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA



**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**

**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**



GOLF VACATIONS

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

**Email: info@worldclasstravel.net**

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే

మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఆధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ హెగ్డే గారిని సంప్రదించండి.

# ఇంతేనా ?

రాధిక నోరి, **Tallahassee, FL**

విమానం దిగి ఎయిర్‌పోర్ట్ లోనికి అడుపెట్టగానే ఒక్కసారి ఒళ్ళంతా పులకరించినట్లయింది హరికి. "అబ్బ ! మళ్ళీ ఎన్నాళ్ళకు ఇండియా వచ్చాను" అనుకున్నాడు సంతోషంగా. ఎయిర్‌పోర్ట్ బయటకు రాగానే తమ్ముళ్ళిద్దరూ కనిపించారు. ఆప్యాయంగా వాళ్ళను కౌగలించుకున్నాడు. ఇంటికి వెళ్తుంటే దారిలో తమ్ముళ్ళను లక్ష ప్రశ్నలు వేస్తున్నాడు. ఎప్పుడెప్పుడు అమ్మ, నాన్నను చూద్దామా అని వుంది. ఇంట్లో అడుగుపెట్టగానే అమ్మ, నాన్నలతోపాటు అత్తగారు, మామగారు కూడా ఎదురు వచ్చారు. కుశల ప్రశ్నలయిన తర్వాత "మా అమ్మాయిని కూడా తీసుకొస్తే బాగుండేది. చూసి చాలా రోజులయింది" అన్నారు మామగారు. "సుమతి వచ్చే ఏడాది వస్తుందండీ. అప్పటికి మా బాబు కూడా కొంచెం పెద్దవాడవుతాడు. మరీ ఇంత చిన్న వయసులో తీసుకొస్తే ఇక్కడ జబ్బు పడతాడేమోనని భయపడ్డాము" అన్నాడు హరి. "ఈ సంవత్సరం ఇల్లుకొని చాలా ఖర్చులో ఉన్నాము. వచ్చే ఏడాది దాకా నేను రావటం వీలుకాదు. మా ఆడపడుచు పెళ్ళికి కూడా మావారు అక్కడ లేరు కాబట్టి ముందుగా ఈ ఏడాది ఆయన ఒక్కరే వస్తారు అంటూ అమ్మాయి ఉత్తరం రాసింది" అన్నది అత్తగారు. అసలు సంగతి నాకు తెలుసులే అన్నట్లు. హరికి ఏం అనాలో తెలీలేదు. 'రెండు లక్షలు అప్పుచేసి ఇల్లు కొన్నారటగా! పోనీ ఆ అప్పేదో వచ్చే ఏడాది చేయలేకపోయారా ? అలా చేస్తే ఇప్పుడు అమ్మాయికి నీతో రావటానికి అవకాశం వుండేది" అన్నది అత్తగారు మళ్ళీ. ఎటూ అప్పుచేసి కొన్న ఇల్లే కాబట్టి ఇంకో ఏడాది ఆగినా నష్టం ఏమీ లేదులే అన్న ఆమె ఉద్దేశం స్పష్టంగా తెలిసింది హరికి. "ఇంటి కోసం మీ అమ్మాయే ఎక్కువ తొందర పడిందండీ. నేను కొంచెం ఆగుదామనే అన్నాను. కానీ ఇల్లు కొంటే టాక్స్ బెనిఫిట్స్ వస్తాయని సుమతి చాలా ఆత్రపడింది. ఇంక అప్పు సంగతి అంటారా, ఆ దేశంలో ఇల్లుకొనే పద్ధతి అదే! డబ్బున్న వాళ్ళు కూడా ఎవరూ రెడీ క్యాష్ పెట్టి ఇల్లు కొనరు. ఇంటి మీద, కార్ల మీద ప్రతీ వారికీ అప్పు వుంటుంది" అంటూ విడమరిచి చెప్పాడు. "సుమతీ! ఇల్లు వచ్చే ఏడాది కొందాము. ఈ ఏడాది ఇద్దరం కలిసి ఇండియా వెళదామంటే నా మాట వినలేదు. పోనీ ఖర్చయితే అయింది. ఇల్లు కొన్నా కూడా ఇద్దరమూ కలిసే ఇండియా వెళ్దామంటే దానికీ నువ్వు ఒప్పుకోలేదు. మీ చెల్లెలి పెళ్ళికి కూడా మీరు వెళ్ళలేదు. ముందు మీరొక్కరూ వెళ్ళి రండి, నేను తర్వాత బాబుని తీసుకుని వెళ్తాను అంటూ పట్టుబట్టావు. ఇప్పుడు చూడు, డబ్బు ఖర్చవుతుందన్న భయంతో నిన్ను వదలి నేనొక్కడినే వచ్చిన స్వార్థపరుడిలాగా చూస్తున్నారు మీ వాళ్ళంతా నన్ను" కోపంగా సుమతిని మనసులోనే తిట్టుకున్నాడు హరి. హరి అత్తగారు మనసులో ఏమనుకుందో, పైకి మాత్రం ఏమీ అనలేదు. "అయితే అమెరికాలో స్వంత ఇళ్ళు ఉన్నవారందరికీ అప్పులే అన్నమాట. మీ డాంబికమంతా ఇంతేనా?" అని ఆవిడ ఎగతాళి చేస్తున్నట్లుగా ఆవిడని చూస్తే అనిపించింది హరికి.

భోజనాల దగ్గర హరి చిన్న తమ్ముడు గిరి హుషారుగా అన్నాడు హరితో, "అన్నయ్యా! ఆ మధ్య మా కాలేజీ క్యాంపస్‌కి కొన్ని అమెరికన్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ కంపెనీల వాళ్ళు వచ్చి ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్‌ని కొంతమందిని ఇంటర్వ్యూ చేశారు. నన్ను కూడా సెలక్ట్ చేసుకున్నారు. త్వరలోనే పేపర్ వర్క్ అదీ పంపిస్తామన్నారు. అందుకని ఇంకో 3, 4 నెలల్లో నేను కూడా అమెరికా వచ్చేస్తాను. వాళ్ళే జాబ్ ఇప్పించి గ్రీన్ కార్డ్ కి స్పాన్సర్ చేస్తారు కాబట్టి నాకు ఇంక ఇమ్మిగ్రేషన్ ప్రాబ్లమ్ కూడా వుండదు" భవిష్యత్తు గురించిన బంగారు కలలు కళ్ళలో మెరుస్తూ వుంటే ఎంతో సంతోషంగా అన్నాడు గిరి. హరి మెచ్చుకోలుగా చూసాడు తమ్ముడివైపు. "మా రోజుల్లో జాబ్ వీసా మీద డైరెక్ట్‌గా అమెరికా వెళ్ళగలగటం అసలు మేము వినలేదు. కానీ ఇప్పుడు రోజులు మారాయి. అమెరికా వెళ్ళిన తర్వాత ఇమ్మిగ్రేషన్ వివరాలన్నీ లాయరు ద్వారా తెలుసుకున్నాడు తను. అది కూడా స్టూడెంట్ వీసాలోంచి గ్రీన్‌కార్డ్ స్టేటస్‌కి మారటానికి ఎన్నో ఏళ్ళు వేచి వుండాల్సి వచ్చింది తనకి. కానీ ఇప్పటి వారికి ఆ ప్రాబ్లమ్ లేదు. అమెరికా రాక ముందే రోజు రోజూ మారే అక్కడి ఇమ్మిగ్రేషన్ వాల్యూతో సహా అన్ని వివరాలూ ముందుగానే వారికి తెలుసు" అనుకున్నాడు మనసులో. ఇంతలో హరి పెద్ద తమ్ముడు శౌరి అన్నాడు. "నేను కూడా అమెరికా రావటానికి ట్రై చేద్దామనుకుంటున్నాను" అని. వింటున్న హరి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. గిరి విషయం వేరు. అతను బిఎస్సీ కంప్యూటర్స్‌లో చేసి ఇప్పుడు ఎమ్.సి.ఎ. చేస్తున్నాడు. అతని జీవితం ఇప్పుడిప్పుడే మొదలవబోతోంది. కాని శౌరి అలా కాదు. అతను జీవితంలో బాగా సెటిల్ అయ్యాడు. అతను చిన్నప్పటి నుండి లెక్కల్లో వీక్ అనీ బి.కాం. చేశాడు. ఫైనల్ ఎగ్జామ్స్ ముందు ఏవో బ్యాంక్ ఎగ్జామ్స్ రాస్తే అనుకోకుండా సెలక్షన్ వచ్చింది. పరీక్షలయిన వెంటనే జాబ్ లో జాయిన్ అయిపోయాడు. ఆ తర్వాత ప్రమోషన్ కొరకు మళ్ళీ బ్యాంక్ ఎగ్జామ్స్ రాసి ఆఫీసరు కూడా అయ్యాడు. ఈ లోపల ప్రైవేటుగా చదివి ఎం.కామ్ కూడా పాస్ అయ్యాడు. పెళ్ళి కూడా అయింది. ఒక చిన్న కూతురు కూడా. "ఇంత బాగా ఇక్కడ సెటిల్ అయిన తర్వాత ఇవన్నీ వదులుకుని సంసారాన్ని వెంటబెట్టుకుని అక్కడి వచ్చి మళ్ళీ జీవితం మొదలు పెట్టాలనుకోవడం అంత తెలివైన పనా ? అదీగాక వున్న ముగ్గురు కొడుకులూ అక్కడికి వచ్చేస్తే మరి ఇక్కడ అమ్మ, నాన్నలను వారి ముసలి వయసులో చూసేదెవరు?" ఈ ఆలోచనలన్నీ మనసులో మెదిలినా పైకి ధైర్యంగా అడగలేకపోయాడు హరి. ఒకవేళ అడిగినా మరి నువ్వు అమెరికా వెళ్ళాలనుకున్నప్పుడు ఈ సంకోచం ఏమైంది ? అని శౌరి ఎదురు ప్రశ్న వేస్తే ఏం జవాబు చెప్పాలో తెలీలేదు హరికి. అయినా వూరుకోలేక "ఎలా వద్దామనుకుంటున్నావు? స్టూడెంట్‌గానా ? అని అడిగాడు కుతూహలంగా. శౌరి గట్టిగా నవ్వాడు. "నువ్వు ఇంకా ఏ కాలంలో ఉన్నావురా మరీ అంత అమాయకపు ఆలోచనలు చేస్తున్నావు. ఇప్పుడు మళ్ళీ కష్టపడి ఏళ్ళ తరబడి చదివే ఓపిక నాకు లేదు. ఆ మధ్య ఒరేకిల్‌లో ఒక క్రాష్ కోర్సు చేశాను. నాకు తెలిసిన స్నేహితుడొకడు ఒక fake experience certificate ఇప్పిస్తానన్నాడు. అందుకని నేను కూడా గిరిలాగా job visa మీదే వస్తాను" ధీమాగా అన్నాడు శౌరి. "ఎవరైనా నీ knowledge చూసి certificate ఇచ్చేసినంతమాత్రాన సరిపోయిందా? నాలుగైదు నెలలు ఏదో చిన్న కోర్సు చేసి సంపాదించిన ఆ కొద్దిపాటి knowledge రేపు ఆ job నిలబెట్టుకునేందుకు ఎంతవరకు ఉపయోగపడగలదు అన్న సంగతి ఆలోచించావా ?" ముందు చూపుతో అన్నాడు హరి. శౌరి విసుగ్గా చూసాడు హరి వైపు. ఆ చూపులో "ఇంతేనా నీకు తెలిసింది" అన్న చికాకు కనిపించింది హరికి. "నువ్వు మరీ బెదురు మాటలు మాట్లాడుతున్నావు. ఇప్పుడందరూ అలాగే వెళ్తున్నారు. మరి life లో ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ risk తీసుకోక తప్పదు" అన్నాడు శౌరి మొండిగా. హరికి ఇంకేమీ అనాలనిపించలేదు. అనినా ప్రయోజనం ఏమీ ఉండదనిపించింది.

భోజనాలయిన తర్వాత అందరూ కబుర్లలో పడ్డారు. హరి వచ్చాడని అతని పెద్ద చెల్లెలు శివాని అత్తవారింటి నుండి వచ్చింది. అతన్ని చూడటానికి. ఆమె పెళ్ళికి హరి రాలేకపోయాడు. immigration మధ్యలో ఉండటం వలన. హరి చెల్లెలికోసం తను తీసుకొచ్చిన బహుమతులు తీసాడు బయటికి. అన్నీ చూసిన శివాని మెల్లిగా అంది, "అన్నయ్యా ! ఇవన్నీ సరేలే. నువ్వు నాకోసం ఒక gold coin తీసుకొస్తావనుకున్నాను" అని. హరి ఒక్కసారి తెల్లబోయాడు. "బంగారం తీసుకురావాలంటే నాకు భయమే ! సుమతి కోసం కూడా నేనేమీ బంగారం తీసుకురాలేదు. కావాలంటే ఇక్కడే కొనుక్కోవచ్చు" అన్నాడు మెల్లిగా తను తీసుకొచ్చినవి చెల్లెలికి నచ్చలేదని చిన్నబుచ్చుకున్న స్వరంతో. శివాని గట్టిగా నవ్వింది. "ఇంత భయమేమిటిరా నీకు ? అందరూ తీసుకురావటం

లేదూ? అందరిలాగానే మనమూనూ" అంది ధైర్యంగా, ధీమాగా. ఆమె గొంతులో "ఇంతేనా నీకు తెలిసింది" అన్న భావం మళ్ళీ వినిపించింది హరికి. "అందరి సంగతి నాకు తెలీదు. నాకు మాత్రం భయం" అన్నాడు హరి పిరికిగా.

"అన్నయ్యా ! మన జిమ్మీ కోసం నేను తెమ్మన్న bark belt తెచ్చావా ? గిరి అడిగాడు. హరి ఒక్కసారి బిత్తరబోయాడు. "…. బెల్టా? అదేమిటి ? నేనెప్పుడూ వినలేదే ! ఎప్పుడడిగావు నువ్వు ?" అయోమయంగా అడిగాడు.

"అదేమిటిరా, నీకింత మతిమరుపు ఎప్పటి నుండి వచ్చింది ? కుక్కలు అతిగా అరవకుండా shock ఇచ్చే bark belt తీసుకురమ్మని చెప్పాను కదా" విసుగ్గా అన్నాడు గిరి. అప్పుడప్పుడు జిమ్మీ అరుపులకి విసుక్కుంటూ "దీన్ని ఎక్కడన్నా వదిలేసి రా" అని అమ్మ, నాన్న అన్నప్పుడల్లా "అన్నయ్యచేత ఒక belt తెప్పిస్తున్నాను, అది పెడితే ఇంక దీని అరుపుల బాధ మనకుండదు" అని వాళ్ళకి నచ్చచెపుతూ వస్తున్నాడు. ఇప్పుడింక ఆ ఆశ కూడా పోయింది.

"ఏమో ! నాకు గుర్తులేదు. అయినా మా ఇంట్లో ఏ కుక్కలూ లేవు. ఆ beltల సంగతి ఏమిటో నాకు తెలీదు. నేను, సుమతి ఉద్యోగాలు చేసుకుంటూ మా బాబు సంగతీ చూసుకోవటానికే 24 గంటలు రోజుకి చాలటం లేదు. ఇంక pets సంగతి ఆలోచించటానికి టైమెక్కడ ఉంది ?" అన్నాడు హరి.

"ఒక్కడ ఉన్న నాకే ఈ సంగతులన్నీ తెలుసు. అమెరికాలో ఉండి కూడా నీకు తెలీదా ? ఇంతేనా ?" అని అడుగుతున్నట్లుగా గిరి తన వైపు చూసినప్పుడు అనిపించింది హరికి.

"హరీ ! మన కూరలు, పళ్ళు అన్నీ దొరుకుతాయా మీ ఊళ్ళో" తండ్రి కుతూహలంగా అడిగితే ఆ వివరాలన్నీ చెప్పటం మొదలెట్టాడు హరి. ప్రతిదాని ధర అడిగి తెలుసుకుని దాన్ని డాలర్లలోంచి రూపాయల్లోకి మార్చుకుని "అమ్మో ! ఇంత ఖరీదా" అని అందరూ ఆశ్చర్యపోతూంటే" అలా లెక్కలు వేయకండి. డాలర్లని రూపాయల్లోకి మారిస్తే value లో తేడా కానీ లేకపోతే ఒక డాలరుని ఒక రూపాయిలాగానే చూడాలి" అంటూ వాళ్ళకి విడమరిచి చెప్పాడు. "మరి అలా అయితే, food అంత cheap అయితే ఇంక మిగిలిన ఖర్చులు పెద్దగా ఏముంటాయి ? ఏమి మిగలదంటారు మీరు" అని అడిగింది అత్తగారు. అల్లుడు దుబారాపరుడేమో, తమ దగ్గర మాత్రమే పొదుపు నటిస్తున్నాడేమోనని ఆవిడ అనుమానం.

"food ఒక్కటే cheap అండీ, కార్లు, ఇళ్ళు ఇలా మిగిలినవన్నీ ఖరీదే ! వీటికి తోడు రకరకాల insuranceలు. వీటికి ఎక్కడ లేని ఖర్చు అవుతుంది". అన్నాడు హరి. కానీ అతని మాటలేవీ వాళ్ళ బుర్రల్లోకి ఎక్కినట్లు అతనికి అనిపించలేదు. వాళ్ళ చూపులు ఇంకా అనుమానంగా, ప్రశ్నార్థకంగానే వున్నాయి.

ఇంతలో హరి దృష్టి చిన్న చెల్లెలు భవాని మీద పడింది. "భవానికి ఆమధ్య ఏదో సంబంధం కుదిరేట్లుగా వుందని వుత్తరం రాసారు. ఏమైంది అ విషయం ?" అని అడిగాడు. కొద్దిసేపు అందరూ మౌనం వహించారు. తర్వాత మెల్లిగా తల్లి అంది. "దాన్నే అడగరా, వాళ్ళు చాలా మోజు పడుతున్నారు మన సంబంధం అంటే. ఆ అబ్బాయి కూడా దీన్ని చాలా ఇష్ట పడ్డాడు. మనమ్మాయే వెనక్కు లాగుతోంది" ఆవిడ గొంతులో అసంతృప్తి స్పష్టంగా తెలుస్తోంది.

"అదేమిటి ? మంచి కుటుంబం, అబ్బాయి బుద్ధిమంతుడు, చదువుకున్నవాడు, బ్యాంక్‌లో పెద్ద ఆఫీసరు, బాగా సంపాదిస్తున్నాడు. ఇంకా ఇంతకన్నా ఏం కావాలి ? కట్నం ఎంత కావాలన్నా డబ్బు నేనిస్తాను" అన్నాడు హరి. భవాని ఎందుకు వద్దంటున్నదో అర్థం కాలేదు అతనికి. "అమెరికా సంబంధం అయితే తప్ప చేసుకోదుట" అందరూ మళ్ళీ మౌనం వహిస్తే చివరికి తల్లి మెల్లిగా అంది. భవాని కోపంగా చూసింది తల్లి వంక 'నా రహస్యం చెప్పేశావా' అన్నట్లుగా.

"మధ్య వాళ్ళ ఫ్రెండ్‌ని న్యూయార్క్‌లో ఉన్న వాళ్ళ బావ పెళ్ళి చేసుకుని తీసికెళ్ళినప్పటినుండి దీనికి కూడా బాగా ఎక్కింది అమెరికా పిచ్చి" నవ్వుతూ ఏడిపించాడు భవానిని గిరి.

"నువ్వు నోరు మూసుకోరా. నువ్వేమన్నా తక్కువ తిన్నావా? రోజూ కాలేజీ నుండి రాగానే ఆ అమెరికా కంపెనీలు, ఈ అమెరికా ఉద్యోగాలు, ఆ వీసాలు ఈ జీతాలు అంటూ నీక్కూడా ఎప్పుడూ అదేగా గోల ! దీనికి తోడు ఈ మధ్య శౌరి కూడా మొదలెట్టాడు అమెరికా వెళ్తానంటూ. ఇలా ఇంకో విషయం అంటూ లేకుండా ఇంట్లో అస్తమానమూ అమెరికా జపమే చేస్తూ ఉంటే దాని బుర్రలోనికి కూడా ఆ పిచ్చి ఎక్కక ఇంకేమవుతుంది?" తల్లి గిరిని గదమాయిస్తూ అంది. అక్కడున్న అందరూ పకపకా నవ్వారు. తనని సమర్థిస్తున్నారో లేక నెపం ఎంచుతున్నారో తెలీని భవాని బుంగమూతి పెట్టింది.

"భవానీ ! అమెరికా, అమెరికా అంటూ అంత ఉబలాటపడుతున్నావు. అక్కడ ఎంత కష్టపడాలో తెలుసా? పనిమనుషులెవరూ ఉండరు. అన్ని పనులూ మనమే చేసుకోవాలి. ఇక్కడ అమ్మచేత, వదిన చేత సేవలు చేయించుకున్నట్లుగా అక్కడ ఎవరూ ఉండరు నిన్ను కనిపెట్టి నీ అవసరాలు తీర్చటానికి, డబ్బుకనక ఉంటే ఇండియాలో ఉన్న సుఖం ఇంకెక్కడా లేదు. నా మాట నమ్ము" అన్నాడు హరి.

అతను వచ్చినప్పటినుండీ గమనిస్తున్నాడు. భవాని ఇంట్లో పని కొంచెం కూడా చేయటం లేదు. మాటిమాటికీ అమ్మా, వదినా అంటూ వాళ్ళని పిలుస్తోంది. "పాపం సుమతి, ఒక్క నిముషం కూడా ఖాళీగా ఉండదు. ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది. బాబు పుట్టిన తర్వాత ఈ పని ఒత్తిడి ఇంకా ఎక్కువైంది" అనుకున్నాడు భార్య గుర్తు వచ్చి. సుమతి పట్ల ప్రేమ, జాలితో హరి మనసు నిండిపోయింది. "ఆ విషయాలన్నీ నాకు తెలుసు. నా ఫ్రెండ్ చెప్పింది. అక్కడ పని చేయటానికి ఎవరి సహాయమూ ఉండకపోయినా పని చేయటం ఏమీ కష్టంగా అనిపించదుట. మెషీన్ల సాయంతో చిటికెలో పనంతా చేసెయ్యొచ్చుట" అన్నీ తెలిసిన ఆరిందాలా వెంటనే అంది భవాని. "అక్కడి వివరాలు నీకన్నా నాకు ఎక్కువే తెలుసులే ' అన్న ధీమా, "అంత ఏమీ తెలియకుండా మాట్లాడతానా ? నా గురించి నీకింతేనా తెలిసింది" అన్న ఎగతాళి ఆమె గొంతులో వినిపించాయి హరికి. "ఇలా అందరి ముందూ కాదు. ఒంటరిగా, personalగా మాట్లాడాలి భవానితో ' అనుకున్నాడు హరి మనసులో.

ఒకరోజు హరి సినిమాకి వెళదామని తయారవుతున్నాడు హడావిడిగా. అప్పటికే ఆలస్యం అవుతోంది. ఇంతలో వాళ్ళ మామగారు వచ్చారు. "హరీ ! మా ఊళ్ళో భజన మందిర నిర్మాణానికి నీ తరపునుండి వంద డాలర్లు డొనేషన్ ఇస్తానని మాటిచ్చాను వాళ్ళకి" అన్నారు. హరికి ఏమనాలో తెలీలేదు. సుమతి, తను డబ్బు ఖర్చు పెట్టే విషయంలో ఎంత జాగ్రత్తగా వుంటారో, ఏ ఛారిటీకన్నా డబ్బు డొనేట్ చేసేముందు ఎంత ఆలోచిస్తారో గుర్తొచ్చింది అతనికి. అంతడబ్బు ఇవ్వాలని లేదు. అయినా ఆ విషయం మామగారికి ఎలా చెప్పాలో తెలియక మౌనంగా వంద డాలర్లకు చెక్కు రాసిచ్చాడు. చెక్కు అందుకుంటూ ఆయన "అయినా వంద డాలర్లంటే మీకెంతలే! వంద రూపాయల్లాగానేగా!" అన్నాడు యథాలాపంగా, వెంటనే హరి ఇంక ఉండలేక "కానీ ఆ భజనం మందిరం వాళ్ళకి అది మూడువేల ఆరువందలు. It is a lot of money for them" అన్నాడు అక్కసుగా. వెంటనే హరి మామగారు అతనివైపు చురుక్కున చూశారు. "ఇంతేనా నీ దానగుణం?" అని ఆయన తన చూపులతో గేలి చేస్తున్నట్లుగా అనిపించి హరి చటుక్కున తన చూపులు మరల్చుకున్నాడు. ఇంక సినిమాహాలు దగ్గర జనాన్ని చూసి హరి ఆశ్చర్యానికి అంతులేదు. "ఎక్కడి నుండి వస్తున్నారు ఈ జనం అంతా ? ఇదివరకటికంటే ఇప్పుడు ఇండియా జనాభా బాగా పెరిగినట్లుంది. అయినా ఇప్పుడు చాలామంది ఇళ్ళల్లో VCR లు ఉన్నాయి. అయినా ఈ సినిమాహాళ్ళ దగ్గర ఇంత రద్దీ ఎందుకో ? అనుకుంటూ ఆశ్చర్యపోయాడు. అదేమాట శౌరితో అంటే "భలేవాడివిరా ! ఇంట్లో …VCR. లో చూసినదానికీ, థియేటర్‌లో చూసినదానికీ తేడా లేదూ? థియేటర్‌లో సినిమా చూసి చాలా ఏళ్ళవటం వలన ఆ థ్రిల్ నువ్వు మర్చిపోయి ఉంటావు

అన్నాడు శౌరి. "సినిమా గురించి ఇంతేనా నీకు గుర్తున్నది" అని శౌరి నవ్వినట్లుగా అనిపించింది హరికి. "మా ఊళ్ళో కూడా మన సినిమాలు థియేటర్‌లో చూపిస్తారు. చూడటానికి టైము దొరకక నేను, సుమతి వెళ్ళం. అంతే" అన్నాడు హరి నన్ను మరీ అంత తెలియనివాడిలా అంచనా వేయకు అన్న అర్థం వచ్చేలాగా.

ఒకరోజు శివాని వాళ్ళాయనకు ఏదో పెద్ద ప్రమోషను వచ్చిందని అందరినీ పార్టీకి పిలిచారు. ఏదో పెద్ద హోటల్‌లో పెద్ద పార్టీ ఇచ్చారు అందరికీ ఆ ఏర్పాట్లు, పెళ్ళిలాగా ఆ హడివిడి చూసి హరి ఆశ్చర్యపోయాడు. "ఇంత ఆర్భాటంగా చేస్తున్నారు. చాలా ఖర్చు అయివుంటుంది" అనుకున్నాడు. తమ బాబు మొదటి పుట్టినరోజు పార్టీకి తను క్యాటరింగ్‌కి ఇద్దామని ఎంత చెప్పినా అనవసరంగా అంత ఖర్చు ఎందుకని సుమతి అందరికీ ఎంత కష్టపడి వంటలు చేసిందో గుర్తువచ్చింది. "ఇక్కడి వాళ్ళేనయం. ఖర్చుని లెక్క చేయకుండా లైఫ్‌ని చక్కగా ఎంజాయ్ చేస్తున్నారు" అనుకున్నాడు. ఇంటికి వచ్చిన తర్వాత అదే మాట తల్లితో అంటే "ఇప్పుడందరూ అలాగే చేస్తున్నార్రా! పెళ్ళిళ్ళు, birthday లు, anniversary లు ఎవరూ ఇళ్ళల్లో చెయ్యటంలేదు. Hotels లోనే చేస్తున్నారు. ఖర్చు అయినా సుఖం ఉంటోంది" అంది తల్లి.

"ఖర్చు సంగతి ఒక్కటే కాదమ్మా ! ఎంత waste అవుతోందో ఎవరూ గుర్తించటంలేదు. నా పక్కన కూర్చున్న వాళ్ళందరూ plate లో సగం పైగా తినకుండా వదిలేశారు. food కి విలువ లేకుండా పోయింది" బాధగా అన్నాడు హరి. తాము leftover లు దాచుకుని ఎలా తింటామో గుర్తొచ్చింది. "ఇలాంటి functions లో ఆ మాత్రం అన్నా waste కాకుండా ఎలా ఉంటుంది" అన్నది శౌరి భార్య. "ఇంత మామూలు విషయం కూడా నీకు తెలీదా ? అయినా ఇంత పొదుపు ఎప్పటి నుండి నేర్చుకున్నావు" అన్నట్లుగా అనిపించింది హరికి.

ఇంకోరోజు భవాని ఏదో స్వెట్టరు కొనుక్కుని హరికి చూపించింది. "అన్నయ్యా! నువ్వు తెచ్చిన దానికంటే ఇది ఎంత heavy గా వుందో చూడు" అంది. "నిజమే కానీ ఇంత heavy స్వెట్టరు అవసరం ఇక్కడి ఎండల్లో ఏముంది ? లేక ఇది కూడా నీ భవిష్యత్తులో రానున్న అమెరికా కాపురం కోసమా ?" అన్నాడు హరి హాస్యంగా. దాని ఖరీదు తెలుసుకుని "season మారేదాకా ఆగలేకపోయావా ? ఇప్పుడు ఆ స్వెటరుకి తొందరేమొచ్చింది ? వేరే స్వెట్టర్లు ఇంకా చాలా వున్నాయిగా నీకు ? off season అయితే ధరలు తగ్గుతాయి కదూ !" అని హరి అంటే, "నిజమేననుకో, కానీ అంత దాకా ఎవరాగుతారు ? ఈ స్టైల్ మళ్ళీ వుంటుందో లేదో" అంది చాలా తేలికగా భవాని. తను, సుమతి sales కోసం ఎలా ఎదురుచూస్తారో, ఏ వస్తువైనా sale ఉన్నప్పుడే కొనాలని ఎలా ఆరాటపడతారో గుర్తు వచ్చింది హరికి.

ఒకరోజు సుమతి కోసం ఏదో షాపింగు చేద్దామని భవానిని తీసుకుని బజారు వెళ్ళాడు హరి. ఇంటికి వచ్చిన తర్వాత భవాని హరిని ఎంతో వేళాకోళం చేసింది. "అమ్మా ! అన్నయ్య అమెరికా వెళ్ళిన తర్వాత ఎంత పిసినారిగా మారాడో చెప్పలేను. వదినకి ఒక పట్టుచీర కొనిపించటానికి నా తాతలు దిగి వచ్చారు" అని తల్లితో ఫిర్యాదు చేసింది. "పదిహేను వేలు పెట్టి ఒక్క పట్టుచీర కొనమంటుంది. అమ్మా ! అప్పుడప్పుడు కాస్సేపటికోసం కట్టుకునే చీరకు అంత ధరేమిటి ? దాన్ని సుమతి పదిహేను సార్లన్నా కట్టుకుంటుందో లేదో ? అయినా ఈ చీరలు, నగల ధరలు ఇంత పెరిగిపోయాయేమిట ? పదిహేను వేలంటే అంత తేలికగా ఉందా ? డబ్బుకి విలువ ఇంతగా పడిపోయిందా ? ఒక మధ్యతరగతి కుటుంబీకుడు ఈ ధరలకి ఎలా తట్టుకోగలడు ?"ఆవేశంగా అన్నాడు హరి.

"అబ్బో, అక్కడ ఉన్న వాళ్ళందరూ మధ్య తరగతి వాళ్ళు కాక మిలియనీర్లు అనుకుంటున్నావా ? అసలు నువ్వు అమెరికా వెళ్ళి చాలా మారిపోయావు. డాలర్ల సంపాదన మొదలైన కొద్దీ పిసినారితనం ఎక్కువైంది నీకు" అంది ఎక్కిరింపుగా భవాని.

"అదుగో, మాట్లాడితే అమెరికా అంటావేమిటి ? అమెరికాలో వున్నవాళ్ళందరూ Bill gates లాగానో Donald Trump లాగానో ధనవంతులనా నీ ఉద్దేశం ? అసలు అక్కడ మేమందరం ఎంత కష్టపడి డబ్బు దాచుకుంటామో నీకు తెలుసా ? ఏదో డాలర్లని రూపాయల్లోకి మార్చుకుని ఈ మాత్రం ఖర్చు పెట్టగలుగుతున్నాము కానీ ఇంత విచ్చలవిడిగా మేము అస్సలు ఖర్చు పెట్టం. అక్కడ మాకున్న సుఖాలన్నీ మేము కష్టపడి సంపాదించుకున్నవి. ఇక్కడలాగా ఇతరులు సంపాదించి చేతికందించినవి కాదు. అందుకే మాకు డబ్బు విలువ బాగా తెలుసు. కానీ అక్కడి వారి గురించి, అక్కడి life గురించి మాత్రం మీకందరికీ చాలా wrong perception ఉంది" అన్నాడు హరి ఆవేశంగా, కోపంగా. అతను India లో అడుగు పెట్టినది మొదలు ఇప్పటిదాకా ప్రతీవాళ్ళూ ఏం మాట్లాడినా "ఇంతేనా నీకు తెలిసింది" అన్నట్లుగా treat చేయటం, అతన్ని చిన్న చూపు చూడటం గుర్తు వచ్చి అతని ఆవేశం ఎక్కువైంది. భవాని మళ్ళీ ఏదన్నా అనేదేమో ! కానీ ఇంతలో "ఇంక వూరుకోండ్రా ! మీరు, మీ పోట్లాటలూను. మరీ చిన్న పిల్లలవుతున్నారు" అంటూ తల్లి ఇద్దరికీ చెప్పేసింది.

"సుమతీ ! India మనం ఇదివరకు చూసినప్పటిలాగా లేదు. ఇక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయి. మనుష్యులు అంతకంటే మారిపోయారు. India నుండి అమెరికా వెళ్ళిన వారికి ఏదో culture shock వస్తుందంటారు. అలాంటి shock ఏదీ నాకు అప్పుడు రాలేదు. కానీ అంతకు మించిన shock ఏదో నా స్వంత దేశంలో, నా స్వంత కుటుంబంలో నాకిప్పుడు కలుగుతోంది. మరి దీనికి నేనే overreact అవుతున్నానో, లేక ఇది సహజమైన రియాక్షనేమో నాకు తెలీటంలేదు. It is totally unbelievable" అయోమయంగా తన మనసులోని బాధను, తికమకను దూరాన వున్న భార్యతో మౌనంగా చెప్పుకున్నాడు హరి.

## గరికపూలు (ముగింపు)

నాకు కూడ దక్కిందని సంతోషిస్తూ... దాగిన చోటునుండి కదిలాను నేనూ నెమ్మదిగా... ఒకటే దారి ముందు వేరే ఏదీ కన్పించటంలేదు. చిత్రంగా ఉంది... ఆమె నేను వెళ్ళవలసిన దారిలోనే వెళ్ళింది. వెళ్ళి వెళ్ళి ఒక ఇంటి ముందు ఆగిపోయింది భూలోకంలో. నేను నిశ్చేష్టురాలినైపోయాను. అది మా ఇల్లే ఆమె ఇక్కడికి ఎందుకు వచ్చింది ? నేను తనను దేవితో చూశానని పసిగట్టి అడగటానికి వచ్చిందా? ఆలోచిస్తూనే అడుగు ముందుకు వేశాను. ఆమె వెనుకకు తిరిగి చిన్నగా నవ్వింది..... నిజంగా నాకళ్ళకేదో అయినట్లుంది ఎదురుగా ఉన్నది నా ప్రతిబింబంలా, కవలలో ఒకరిగా కన్పించిందామె. ఎవరివి నీవు అని ప్రశ్నించే లోపలే... అడుగులు ముందుకు వేసింది. నోరు తెరిచే లోపలే నాతో పలికి వెళ్ళిపోయినట్లనిపించింది. నవ్వుతూ... నాలోపలికి వెళ్ళిపోయినట్లనిపించింది. నవ్వుతూ... మాటలు రాక అలా చూస్తూ నిలిచిపోయాను. ఎదురుగా చేతిలో ఉన్న పూలను చూస్తూ పరిమళాలు చిందే ప్రసూనాలను... వింత భావంతో దేహం గగుర్పొడిచింది. ఇంతకూ ఏమిటిది ? కలా నిజమా ? ఆమే నేను ! నేనే ఆమె ! నాలో ఒక భాగం నన్ను వదిలి చదువుల తల్లి దగ్గరకు వెళ్ళి అడగవలసినవి అడిగి ఆ తల్లి ఆశీస్సులు పొంది.. మరల నాలో కలిసిపోయిందా? అయితే అదృష్టవంతురాలే... అంతసేపూ ఆ తల్లి ఎదుట ఉన్నది నాలోని భాగమే... నేనే.

కనులు మూసుకొని దేవిని తలచుకొన్నాను తృప్తిగా .. సరస్వతితో సంభాషణ గుర్తు తెచ్చుకుంటూ..

# మెఱపులు : కాలం పరుగు

-వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

నేను క్రిందటివారం ఒక "గ్రోసరీ" స్టోర్‌కు వెళ్ళి, అందులోని "అయిల్స్" లో నెమ్మదిగా పచార్లు చేస్తున్నాను. ప్రత్యేకంగా నేను కొనుక్కొనవలసినది యేమీలేదు. నాకు కావలసినవన్నీ నా కొడుకులు, కోడలు, కుమార్తె, ఎప్పటికప్పుడు తెస్తూనే ఉంటారు. నేను ఊరకే వివిధమైన అరలలో ఉన్న వస్తువులను చూస్తూ నడుస్తున్నాను. ఏ ప్రత్యేక-అవసరం లేదు కాని, ఏయే వస్తువులు ఎంత తక్కువ శాతం "ఫాట్," "కొలెస్టరాల్" మొదలయినవి కలిగియున్నాయో అని సరదాగా చూస్తున్నాను. ఎప్పటికప్పుడు క్రొత్త వస్తువులు "మార్కెట్" లోకి వస్తూవుంటాయి గదా; అయితే ప్రతి దుకాణంలోను ఉండకపోవచ్చు.

ఒక "ఆయిల్" లో షాపింగ్ కార్టు" మెల్లగా తోస్తూ ఒక పెద్దమనిషి కనబడ్డాడు. మెల్లగా అంటే, బలంగా లేక మెల్లగా; అదిచూస్తూ ఉంటేనే తెలుస్తోంది. అతని ముఖం చూశాను, ముడతలు పడి ఉంది. గొంతు ఎంత వదులుగా ఉన్నదో చూస్తే తెలుస్తుంది అతడు చాల వృద్ధుడని. గొంతు చర్మం తనంత అదే కదులుతున్నట్లు అనిపిస్తున్నది.

ఆయన దగ్గఱజేరి అన్నాను, "అయ్యా, మీ బండీ నేను తోస్తాను, కొంతసేపు." అతడు నెమ్మదిగా "వద్దు, వద్దు. నా భార్య అక్కడ ఉంది. ఆమె నాకు సాయంచేస్తుంది." అన్నాడు.

సరే నాలుగయిదడుగులు ముందుకు వేశాను. ఒక ముదుసలి స్త్రీ కనపడ్డది. ఆమె యితని భార్య అయిఉంటుంది అనుకున్నాను. ఆమె పైఅరలో ఉన్న వస్తువునేదో తీసికోటానికి ఒక చేయి క్రింది అరమీద దన్నుగా వేసి, రెండవ చేయి పై అరవైపు జాపింది, కాలివ్రేళ్ళమీద నిల్చుంటూ, శరీరం కొంచెంగా వణుకుతూ. ఆమె కోరిన వస్తువు దొరికిందో లేదో కాని, ప్రక్కనున్న వస్తువులు కొన్ని క్రిందపడినాయి. ఆప్రక్కన వెడుతున్న "స్టోర్" సిబ్బందిలోని వాడొకడు గట్టిగా చూపుల్చుతిప్పి, వెంటనే ఆమె ముఖంచూసి తగ్గి, క్రిందపడ్డ వస్తువులు సరిగా తిరిగి అరలలో ఏర్పరచాడు. నేను ముందుకు వెళ్ళాను, ఆమెను సరిగాచూస్తూ. ఆమె తన భర్తకన్న కొంత ఎక్కువ వయస్సు దానిలాగా కనపడింది. వయస్సు ఎలాఉన్నా, శరీర పటుత్వంబట్టి నా ఊహ సరియైనదనుకున్నాను.

కొంతసేపటికి నేను "స్టోర్" బైటకు వెళ్ళాను. ఆ పెద్దమనిషి నాలుగు అడుగుల దూరంలో "బండీ" లాగుతూ కనపడ్డాడు, తన కారు వైపు. స్థలం కొంచెం ఎత్తుకోణంలో ఉండటం వల్ల తన బాధ మఱింత ఎక్కువగా కనపడుతోంది. నేను తిరిగి అతని దగ్గఱకు వెళ్ళి, "అయ్యా, యిప్పుడయినా నన్ను సాయం చేయనీయండి," అన్నాను. అతడు వెనుకటిలాగానే, "నాభార్య వస్తున్నది...." అంటూ ఉండగానే నేను బండీమీద చేయివేసి, "రండి, మీ కారువైపు" అన్నాను. దురదృష్టవశాత్తూ వెనుకటి "సెక్యూరిటీ" వాడు అటు రావటం తటస్థించి మావైపు వచ్చాడు. "చూశారా, నేను అప్పుడే అనుకున్నాను. ఇతడు మీ వెనుకనే తారాడుతున్నాడు స్టోర్‌లో. అయ్యా, ఇతడు మీవాడా" అని అతడు అనగానే, "కాదు" అన్నట్లు ఆయన తల్తతిప్పాడు. "అలాగా" అంటూ స్టోర్ మనిషి నాదగ్గఱకు విసురుగా వచ్చాడు, "ముసలివాళ్ళుగదా అని వాళ్ళ బండీ లాక్కుపోవాలనుకున్నావా?" అన్నాడు. "అయ్యో, పుణ్యానికి పోతే పాపం ఎదురయిందని మా సామెత ఒకటి ఉంది" అని నేను గొణుగుకుంటూ ఉండగా, అతని భార్య నెమ్మదిగా వస్తోంది. సెక్యూరిటీ వాడు ఆమెను కూడా అడిగాడు, "ఏమండీ, ఇతడు మీకు తెలుసా, ఎప్పుడయినా చూశారా?" ఆమె నావైపు చూసి వెంటనే అంది, "ఆ, మా యిళ్ళవైపు వాడే. మొన్న "సీనియర్సు" సమావేశంలో చూశాను." నా అదృష్టం బాగుంది; సెక్యూరిటీ వాడు "సారీసార్" అంటూ తనదారిని తాను వెళ్ళాడు.

నేను మెల్లగా ఆమె దగ్గఱకు వెళ్ళి నిల్చున్నాను, కృతజ్ఞత చూపిస్తూ. ఆమె భర్త కూడ అక్కడకు వచ్చి, "మొన్న సమావేశంలో ఈయన ఉన్నాడా, నేను కనపెట్టలేదే" అన్నాడు. ఆమె "అవును" అంటూ నావంక ఆదరభావంతో చూస్తూ, మఱీ మఱీ నా మొగంకేసి చూస్తూ తటాలున అరచింది, "ఊహూ ఈయన కాదు. నేను మఱొకరినెవరినో చూశాను, ఈయన అలా ఉన్నట్లున్నాడు, కాని, దగ్గఱకు వచ్చి సరిగా చూస్తే, యీయన కాదండీ" అన్నది. ఆమె భర్త అన్నాడు, "తనకు దృష్టి అంతగా కనపడదండీ, ఎవరినో చూసి మీరనుకుంది."

అంతవఱకు నా అదృష్టం బాగుంది అనుకుని నేను అవతలకు వెడుతూ విన్నాను, అతడు అడుగుతున్నాడు "డియర్, నీవు కారు నడుపుతావా, నేను నడపనా" అని. "మీ యిష్టం డార్లింగ్. నేను తెచ్చిన వాటిలో ఒక క్రొత్తవస్తువు ఉన్నది చూశావా, 'ఆల్ట్రా గోర్మే డిన్నర్సు అన్న చిన్న డబ్బా. టూ ఫార్ 89 సెంట్స్" అందుకని రెండుకొన్నాను." అతడు తీక్ష్ణంగా ఆ వస్తువులను చూస్తూ "కాని, ఇది డాగ్‌ఫుడ్ నీవు తొందరలో ఇది తీసుకునివుంటావు" అని నిట్టూర్చాడు, బిగ్గఱగా.

నేనూ నిట్టూరుస్తూ నాత్రోవను వెళ్ళాను. ఆ దంపతులకు పిల్లలు, మనుమలు, మునిమనుమలు ఉన్నారో లేరో నాకు తెలియదు. కనీసం వారానికొకమారు తమ కొనుబడుల సందర్భంలోనైనా సాయంచేయగల వారెవరూలేరో యీ "అమెరికన్‌డ్రీమ్" లో, అని విచారించాను.

ఇటీవల నా ఇంగ్లండు యాత్రలో ఒక చిరకాలమిత్రుని యింటికి వెళ్లాను. "ఇక్కడ కొద్దిరోజులు మీరుండవచ్చు, మాయింట్లో తగినంత స్థలం వసతి ఉంది, ఏమీ అనుకోకండి" అని గృహస్థుడు అనగానే అతని భార్య నన్ను ప్రతి గదిలోనికి తీసుకువెళ్ళి అక్కడ ఉన్న ఫోటోలు, చిన్నపిల్లల ఎలుగుబంట్లు మొదలయినవెన్నో కుతూహలకరములైన వస్తువులు చూపించింది. గదులు చక్కగా ఆ ఉదయం తీర్చిదిద్దినట్లున్నాయి. ఏ ఒక్క గదియో అనుకున్నాను మొదటలో; కాని ఏ గదిలోకి వెళ్ళినా అలాగేవుంది.

సరే రెండు రోజులపాటు ఉంటాను అని, ఉత్తరంలో నేను సూచించినట్లే, నిశ్చయించాను, కబుర్లు సరదాగా జరుగుతున్నాయి. భోజనసదుపాయం చాలగొప్పగా ఉంది. మధ్యమధ్య వారి మిత్రులు రావటం, ఉత్సాహంగా అందఱు మాటలాడుతూ ఉండటం జరుగుతూనే ఉంది.

కాని నాకు, ఎందుకో, వారి యిద్దరి మొగాలలోను ఒక విధమైన వెలితి-కాదు వేదన-తాండవిస్తున్నట్లుంది. వారు ఒకరినొకరు చూసుకుంటూ కూర్చున్నప్పుడు అది ఇంకా స్ఫుటంగా గోచరించింది. సరే, ఎన్నో వ్యక్తిగత కారణాలు ఉండవచ్చును అనుకుంటూ, నేనది గమనించనట్లే ప్రవర్తించాను.

రెండవరోజు నా స్నేహితుడు తన క్రిస్ట్మస్ సరంజాము బైటకుతీసి, తనకు వచ్చిన కార్డులు చూపుతూ, తాను వ్రాస్తున్న ప్రత్యేకమైన

కార్డు నాముందు ఉంచాడు. "చాలాబాగున్నదండీ. మీరు, మీభార్య ఇంత చక్కని వాక్యాలు కూర్చారు. ప్రతియేడు మీ యిరువురి "జంట" శుభాకాంక్షలు నాకు వస్తూనే ఉన్నాయి" అన్నాను.

ఒక్క త్రుటిలో ఆయన ముఖం మబ్బు క్రమ్మినట్లుంది. మెల్లగా నాకు దగ్గఱగా చేరి గుసగుసల స్థాయిలో అన్నాడు, "చూడండి, ఈ వైభోగం ఎన్నాళ్ళో."

నాకు వెంటనే అర్థంకాలేదు. రెండు నిముసాల పిదప ఆయన వంక చూస్తూ, "ఎవరు చెప్పగలరు, ఎవరు ఎన్నాళ్ళో...." అన్నాను. ఆయన ఇంకా దగ్గఱగా చేరి, "అలాంటి బాధ యేమీ కాదండీ. కాని, మా యిరువురిలో ఎవరుముందో...... అన్న ఊహ మనస్సుకు తగలటం ప్రారంభమయింది. ఎవరో ఒకరు ముందుపోవటం తటస్థిస్తుందిగదా, ఏ ప్రమాదంలోనో ఒకసారే యిద్దఱు పోతేతప్ప! ఈ అనుల్లంఘనీయమైన విషయం నాలో ప్రతినిముసం తొలకరిస్తోంది. నేను బ్రదకాలని కాదు, నేను ముందు..... అయితే... ఆమె.... ఎంతగా మనోవ్యధకు చిక్కుతుందో అన్న బాధతో....అని" కళ్లవెంట నీరు పెట్టుకున్నాడు.

నేనూ విచారంగా తలవంచి, "అయ్యో, యిలాంటి సహజసిద్ధమైన సంఘటనలను గుఱించి మనం ఆలోచించి ప్రయోజనంలేదండీ" అన్నాను. ఆయన అన్నాడు, "అయితే నేను ఆమెతో ఇలాగని ఎప్పుడూ అనలేదు లెండి."

ఆయన వెంటనే ఎగిరినంత పరువంతో లేచి టేబిల్‌మీద ఉన్న కప్పులు దులుపుతున్నాడు. ఆయన భార్య ప్రక్కగదిలోనుండి కాఫీగిన్నెతో వచ్చింది, నవ్వుతూ.

పదినిముసాలు ముగ్గురం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కాఫీత్రాగాము, సాసర్‌లో పోసుకుత్రాగటం గుఱించి, "ఏక్ గజ్‌కా టీ" వగైరా నవ్వులాటలు, ఏకరువుపెడుతూ. ఆయన పూర్తికాని కాఫీకప్పు చేతపట్టుకొని, "క్షమించండి. నా మెయిల్ చూసివస్తాను" అని ప్రక్కగదిలోకి వెళ్ళాడు.

నేను సోఫోలో బాగా వెనుకకు ఆనుకుంటూ, ఆమెవంకచూస్తూ ఉండగానే, ఆమె ముఖంలో నేను అంతకుముందు పసిగట్టిన మబ్బుచాటిక యేదో క్రమ్ముకున్నట్లు కనపడింది. నేను ఊరకే "కాఫీ చాల బాగుందండీ" అన్నాను. ఆమె చిరునవ్వు నావైపు చిలుకుతునూ, దానివెనుక ఉన్న మబ్బును కప్పుకోలేకపోయింది.

"మీవారు, ఇంతవయసులో కూడ, ఎలా ఎగిరి గంతువేశారో చూడండి" అని నేను సంభాషణార్థం అన్నాను. ఆమె తిరిగి ఒక చిరునవ్వు తున్క విసిరి, మఱల ఏదో దిగులు ఆలోచనలో పడినట్లు ముఖం త్రిప్పుతూ, నావంక తీక్ష్ణంగా చూస్తూ అన్నది, "చూడండి. మాకు అన్నీ ఉన్నాయి. ఏదో కొఱత అనే ఆలోచన లేదు. కాని క్రమంగా నన్ను ఒక మనోవేదన క్రమ్ముకున్నదండీ. మా యిద్దఱిలో ముందు ఎవరు..... అని" అంది. వెంటనే అంది, "నేనే బ్రదికి ఉండాలని కాదండోయి. నేనే ముందు అయితే......ఆయన ఎంతమనోవ్యథతో అన్న వేదన నాలో......." అంటూ కన్నీరు తుడుచుకుంది. "నేనాయనతో ఎన్నడు అనలేదులెండి."

అదివఱకులాగానే బొటబొట కన్నీరు కార్చాను. ఏలోటులేని దంపతుల మనస్సులలో నాట్యంచేసే అనివార్యసంఘటనను గూర్చిన ఆలోచన యింతగా, ఇంత మనశ్శుద్ధితో గమనించడం నా హృదయాన్ని కదల్చింది........ ❊❊❊


NIRMALA AKKAPEDDI, MD

Board Certified Internist

**855 ROUTE 10 EAST, Suite#102**
**Randolph, NJ 07869**
**(973) 927-7800**

Evening & Weekend
Appointments Available

*Most HMOs are Accepted*

On Staff at
**Morristown Memorial Hospital**





**For all your beauty needs:**

Facials, Waxing, Threading, Haircuts
Treatment include Galvanic
(for dry skin, spots)
High frequency (for dandruff, pimples),
Brushing
(for deep cleansing, spots, oily skin)

**Call Shamla at (732) 238-1914**

**Very reasonable prices**

*Located in East Brunswick*

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**







***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult*
*Well Visits*
*Immunizations*
*Sick Visits*
*School Physicals*
*Sports Physicals*
*Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

# భారతమాతా నిన్ను రక్షించేదెవ్వరు?

సెప్టెంబర్ 11, 2001 తేదిన అమెరికాలో టెర్రరిస్టుల విధ్వంసకాండలో ఆరువేల మంది మరణం. టెర్రరిజంపై దృష్టి సారించని అమెరికా ఒక్కసారిగా మేలుకొని టెర్రరిస్టులపై యుద్ధం ప్రకటించింది. ప్రపంచ దేశాలకు హెచ్చరిక చేసింది. ''టెర్రరిస్టులకు వ్యతిరేకంగా మాతో పోరాడండి'' అని. 'టెర్రరిస్టులను, వారికి ఆశ్రయమిచ్చిన వారిని తుదముట్టిస్తాం' అని బాహాటంగా ప్రకటించింది.

భారతదేశంలో, పాకిస్తాన్ ప్రోత్సాహంతో టెర్రరిస్టులు ఇంతవరకు 53,000 మందిని హతమార్చారు. కార్గిల్ ప్రాంతాన్ని కైవసం చేసుకోవాలని యుద్ధం చేశారు. భారతీయ విమానాన్ని హైజాక్ చేశారు. కాశ్మీర్ అసెంబ్లీ భవనంపై బాంబులు వేసి నలభై మందిని పొట్టనపెట్టుకున్నారు. ఇంతవరకు జరిగిన హింసాకాండకు భారతదేశం నాయకులు యుద్ధ చర్యకు బదులుగా ఏమి చేశారు? దొరికిన టెర్రరిస్టును జైలు నుండి విడిపించి, వాడికి కావలాదారుగా వెళ్ళాడు భారతీయ విదేశాంగ మంత్రి. ఇంతకన్నా సిగ్గుచేటైన చర్య ఎక్కడైనా ఉందా? టెర్రరిస్టులకు వ్యతిరేకంగా పోరాడే యుద్ధంలో మేమూ సహకరిస్తాము అని అమెరికాతో చేతులు కలపటానికి భారత్ ప్రయత్నిస్తే, అమెరికా టెర్రరిస్టులకు పాలు పోసి పెంచుతున్న పాకిస్తాన్‌తో ఎందుకు చేతులు కలిపింది? కాశ్మీర్ అసెంబ్లీపై బాంబులతో టెర్రరిస్టులు దాడి జరిపితే భారత ప్రభుత్వం ఏమి చేసింది? అమెరికాను రక్షించమని కోరింది. అయితే షేక్ అబ్దుల్లా మాత్రం పాకిస్తాన్‌లో ఉన్న టెర్రరిస్టు స్థావరాలపై దాడి జరపాలని కోరాడు. ఇట్టి పరిస్థితులలో ఇజ్రాయిల్ దేశం ఏమి చేసి ఉండేది?

కాశ్మీర్ భారతదేశంలో ఒక భాగమని భారత ప్రభుత్వం అంటున్నది. ప్రజలను నమ్మమంటున్నది. ప్రపంచాన్ని నమ్మమంటున్నది. కాశ్మీర్ ప్రాంతం భారత్‌లో ఒక రాష్ట్రం అయితే మిగిలిన రాష్ట్రాల నుండి ప్రజలు కాశ్మీర్‌లో నివాసం ఏర్పరచుకోవటానికి ప్రభుత్వం అనుమతిని ఎందుకు ఇవ్వదు? కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఎందుకు? కాశ్మీర్‌ను విముక్తిని చేయటానికి ప్రజలు ఉద్యమించి కన్యాకుమారి నుండి కాశ్మీర్‌కు బయలుదేరిన యాత్రికులను కాశ్మీర్ సరిహద్దులలో ప్రభుత్వం ఎందుకు అడ్డగించింది? కాశ్మీర్ నుండి హిందువులను తరిమికొట్టిన ముస్లిం టెర్రరిస్టులపై భారత్ ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది?

అమెరికా పౌరులను చంపినందుకే అమెరికా దేశం టెర్రరిస్టులపై యుద్ధం ప్రకటించింది. అంతేకాని పాకిస్తాన్‌లో తయారవుతున్న టెర్రరిస్టులపై చర్య తీసుకోదు. పాక్ టెర్రరిస్టులపై చర్య తీసుకోవలసింది భారత ప్రభుత్వం. భారతీయులు శాంతి కాముకులు. ప్రాణులపై దయ చూపగలరు. ఇదే వీరి లోపం. అందువల్లనే టెర్రరిస్టులను చేతులారా చంపలేరు. చరిత్ర పుటలను తిరగవేయండి. ఆఫ్ఘను దేశీయుడు మహమ్మదు ఘజనీ అనేవాడు మొదటి ముస్లిమ్ టెర్రరిస్టు. భారతదేశంపై దండెత్తి దేవాలయాలను ధ్వంసం చేశాడు. పూజా విగ్రహాలను పగులగొట్టాడు. ఈనాడు 21వ శతాబ్దంలో తాలిబన్ ఆఫ్ఘన్ దేశంలో బుద్ధ విగ్రహాలను పగులకొట్టారు. వీరు మహమ్మద్ ఘజనీ వారసులు. టర్కిష్ సైనికుడు ఘోరీ భారత్‌పై దండెత్తి పృథ్వీరాజ్ చౌహాన్ చేతిలో ఓడిపోయాడు. వాడిని చంపకుండా విడుదల చేశాడు చౌహాన్. మరో సంవత్సరం ఆగి 1192 సంవత్సరంలో ఘోరీ రెండోసారి దండెత్తాడు. తీహార్ జైలు నుంచి విడిపించబడ్డ టెర్రరిస్టు ఈనాడు జెయిష్ టెర్రరిస్టు సంస్థను నడుపుతున్నాడు.

టెర్రరిస్టులనుండి అమెరికా దేశాన్ని కాపాడుటకు ప్రెసిడెంట్ బుష్ కొత్తగా ''హోమ్ లేండ్ సెక్యూరిటీ'' అనే విభాగాన్ని ఏర్పరచి ఒక మంత్రిని నియమించాడు. ''ఏంటీ టెర్రరిజమ్'' బిల్లును చట్టంగా రూపొందించింది అమెరికా. అయితే భారతదేశం ఏమి చేస్తోంది. టెర్రరిస్టులను అదుపు చేసే సమగ్రమైన చట్టం లేదు. న్యూఢిల్లీలో ముస్లిం మతాధికారి సయ్యద్ అహమద్ బుఖారి భారత వ్యతిరేక చర్యలను ప్రభుత్వం ఉదాసీనంగా పరిశీలిస్తోంది. ఒసామా బిన్ లాడెన్ భక్తులు హైదరాబాద్‌లో, పాట్నాలో, ఢిల్లీలో, ఆగ్రాలో, అలహాబాద్‌లో ప్రదర్శనలు జరుపుతూ ఉంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఊరుకుంటోంది. తక్కువ జీతంతో, దేశభక్తితో భారతీయ సైనికులు కాశ్మీర్ సరిహద్దుల్లో చలికి తట్టుకుంటూ, ప్రాణాలకు ఒడ్డి దేశానికి సేవ చేస్తున్న సమయంలో, అవినీతివలలో చిక్కుకున్న నాయకుడు రక్షణ శాఖ మంత్రిగా వస్తే ప్రజలు హర్షిస్తారా? ప్రపంచ ప్రజలకు లోకువ కాదా?

టెర్రరిస్టుల నుండి దేశాన్ని కాపాడాలంటే దేశభక్తి కలిగిన యువతీ యువకులు 'భారతసేన'గా ఏర్పడాలి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆనాడు ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసినట్లే ఈ రోజున 'భారతసేన' ఏర్పాటు కావాలి. తర్ఫీదును ఇచ్చే 'నేషనల్ కేడెట్ కోర్'ను 'భారతసేన'గా మార్చి యువతీ యువకులకు మిలటరీ శిక్షణను ఇచ్చి సరిహద్దు ప్రాంతాలకు ఒక సంవత్సరం పాటు పంపాలి. ''లంచం పుచ్చుకోము'' అని ప్రమాణం చేయించాలి.

సయ్యద్ అహమద్ బుఖారి, ఆయన అనుచరులను ఆఫ్ఘనిస్తాన్‌కు పంపి ఒసామాతో కలిసిపొమ్మని చెప్పాలి. ఒసామాపై భక్తిగీతాలు 'భారత్'లో పలకనివ్వరాదు. చరిత్ర తెలియని, చరిత్ర నేర్పే పాఠాలను అవగాహన చేసుకోలేని నాయకులనుండి భారత మాతకు విముక్తి ఎప్పుడు లభిస్తుంది? ముస్లిం ఓట్ల బేంకులపై ఆధారపడి ముస్లిం టెర్రరిస్టులపై కఠిన చర్య తీసుకోలేని రాజకీయ పార్టీలనుండి నీకు రక్షణ లభిస్తుందా? బిలియన్ ప్రజలున్న భారతదేశంలో మచ్చలేని మనిషి రక్షణ మంత్రిగా దొరకడా? ఓ భారతమాతా? నిన్ను రక్షించేదెవ్వరు?

-డాక్టర్ గవరసాన సత్యనారాయణ

(e-mail: gavarasana@pol.net)

---

## నయాగరా

పాయలు పాయలుగా దూకినది నయాగరా
జడవేయబోతే దొరకనన్నది నయాగరా
ఆకాశంలో అలముకొన్నవి తుంపరలు
దీవెనలై వెదజల్లుతున్నవి అక్షతలు.... ||పాయలు ||

ఇంద్రధనుస్సులు విచ్చుకుంటున్న తోట యిది
నింగిని నేలను కలిపికుట్టిన పాట యిది
వధువులాగ ముసుగేసుకున్నది ఆ కొండ
అందుకోలేక తహతహలాడెను కైదండ... ||పాయలు ||

రెండు కనులు సరిపోవు చూడగా ఈ వింత
మాటలాపండి నీటిని వినండి రవ్వంత
పుట్టిగిట్టేవి గిసీగీయని చిత్రాలు
మనసు సీమలో విరబూసేవే అందాలు.... ||పాయలు ||

ఎంతదూరమో ఎంతభారమో ఈ పయనం
ఏ గమ్యానికి దారితీయునో ఈ గమనం
ఆశలుతడిసెను ఊసులురేగెను అలజడిలో
సాఫల్యానికి ఉరకలు వేసెను పెనువడిలో.... ||పాయలు ||

(అమెరికాలోని సంగీతగాయనీమణి శ్రీమతి ప్రభ రఘునాథ్‌గారికి అక్షర కానుకగా...... ) - డా|| ఎన్. గోపి, ఉపకులపతి

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు

సెప్టెంబరు 13, 2001

# DEVAALAYA (Temple) and DIVYA DRISHTI Drishti (Spiritual Insight)

**Dr. M.G. Prasad, Chairperson, Education Committee, HTCS, Bridgewater, NJ**

Devaalaya or Temple is the house (Aalaya) of God (Deva). The question is how God, who is everywhere at all times can be held in a Temple? This question needs to be answered for the sake of humans. Sanaathana Dharma or Hinduism says that the inherent nature of humans is seeking, as similar to flowing for water, burning for fire and flying fro birds. Given that 'seeking' is as an essential nature of humans who are also endowed with free will, now the question becomes 'What to seek?' The natural answer for this question is, all humans want happiness (Ananda). However, happiness is usually obtained as a result of seeking and achieving the same thing. Thus, if one wants to know the nature of happiness, then one needs to seek and obtain the source of happiness. The Sanaathana Dharma says that God is the source of happiness. So, if one wants to be happy and joyful at all times, then has to seek and experience God.

Now the question becomes What is God? and How to seek God? God can be described as One Source responsible for Generation, Operation and Dissolution of everything at all times everywhere. This means that one Independent Source God is in everything and also has manifested Itself as everything. Garbhopanishat says that during eighth month in womb all beings have the vision of God as Divine Light and hear the Divine Sound of OM. Then after the birth, the baby slowly forgets its Divine Nature as it grows into an adult due to instincts and tendencies acquired in previous and present lives which is known as Law of Karma. This law of karma, which manifests as ignorance and desires in individuals is the cause of one's forgetfulness of one's own instinctive divine nature. It is in this sense that shastras say God is in everyone. Thus the question of How to seek God can be asked as How to remember God and be in Divine Nature all the time? The path to follow for remembering God all the time is referred to as Dharma. Thus Dharma can be described as the view and way of life which provides constant remembrance of God, and ability to act according to Divine Nature and hence result sin both spiritualistic and materialistic happiness and joy (Ananda).

Memory is probably the most important characteristic of human life. Remembering good things and forgetting bad things is always a challenge. If conscious effort is not made to forget them, then usually bad things trigger the memory easily. this is because memory is by association with things. This means that events, objects, speech, action, environment, timing etc., carry the impressions of experiences in an individual. As physical objects come in the way and obstructs the physical sight, the forgetfulness and undesirable memories obstruct the inner sight or spiritual insight and thus results in lack of clarity in thoughts and lack of spiritual joy. As God is in everyone, God is the closest company for every being. Thus, seeking God means seeing God in oneself. This seeing of God is surely possible through the development of inner eyes which provides spiritual insight. Once the inner light is seen and experienced in oneself through spiritual insight then it can be recognized easily outside everywhere. However, this development of spiritual insight needs tremendous effort in terms of aspiration, devotion, service, inquiring mind, purity of heart, clarity of thought, ritualistic worship and seeking grace of Guru or God.

So, the question now results into How to develop Spiritual Insight? The interesting fact is there is no competition in the pursuit of spiritual insight because its path is inward and the destination is inside oneself. Thus, the vehicle of the individual soul is one's body and mind. Although the soul is residing next to God inside the body, it is the mind which blocks the sight of God to the soul in an individual. so, the effort is to achieve the total ability to regulate and make the mind as one's own slave. Then, now the question is How to make the mind as one's own slave? For this we need to understand the nature of mind. the intrinsic nature of mind is outward and it cannot be hungry even for a moment. A hungry mind not fed consciously will automatically choose its own food which is usually not good for spiritual health of the individual. Thus, the mind will result as either one's own friend or one's own enemy. Thus what needs to be done is to make one's own mind as friendly slave to one's won self, using the body as an instrument. Once this is achieved, the blocking mind becomes totally transparent, so that God is seen and experienced by the individual soul not only inside oneself, but also in the outside world.

The body of an individual is a temple where in God is the dweller as Pure Divinity. The great rishis of ancient India who were the seers of Divinity inside themselves developed the physical temple so that devotees through these temples can remind themselves the inward process of developing spiritual insight. Thus, Temple is not only serves the purpose of spiritual remainder for seekers but also an expression of joy for devotees at all levels of spiritual development. In the words of my Sri Ranga Sadguru, " the worship of deities and rituals in a temple should be carried out with child-like loving mind by the devotees as little children play with joy using their toys as medium."

Temple is a repository of sacred and spiritual vibrations. The time spent by devotees in a temple becomes sacred as the space in temple is filled with sounds of prayers, chants of mantras, sights of beautiful deities in yoga postures. In that sacred time in the sacred space of temple, devotees can easily make the mind introvert. Also, when the mind consciously reaches out and concentrates on the sacred sounds and sights in the temple, then it is much easier for the devotee to divert the mind from outside to inside. As a spiritual Guru guides and enhance the inward journey of the seeker in life, similarly the priest in a temple has a role of guiding the devotees by reminding the inward journey of mind towards God who is

the destination of the devotees. The design and architecture of temple itself corresponds to the architecture of the human body. The gopuram or spires at the entrance corresponds to the feet, the large worship, mandapa, refers to the heart and the sanctum (Grabha Griha) where God is installed and consecrated correspond tot he top of the head in human body. On the sanctum, there is a special spire referred to as Vimana (flight vehicle) which reminds and inspires the devotees that mind need to fly towards God, the highest destination. Thus the temple is a catalyst for reminding oneself the inward journey and its destination, indweller God, in addition to being a place of object of worship.

The procedures of ritualistic worship carried out by priest in a temple are intended to remind the devotee the inward yogic process of approaching the indweller God. Various steps such as the sacred bath, decoration, offering of food and lighting of incense and lap for the consecrated deity are intended to spiritually awaken the devotee to worship the indweller within him or her. The priest opens the screen at the door of the sanctum after decoration of the deity signifies the removal of illusions in mind of the devotee so that the sight of the deity is not blocked. Then the priest shows the light (with a lamp or camphor) to the face and whole body of the deity at which time the devotee, with fully open eyes sees the fully decorated face and the body of the deity and then absorb inside to strengthen his or her ability to focus and remember the God inside. Then the sacred water and sacred is taken into the body for achieving purity of body and mind. This sacred water and sacred food got the ability to purify because they were offered with devotion and love to God, who entered into them through His Divine Vibrations.

Thus, in summary, in an individual, the heart is the abode of God where worship should be done through mental faculties. In the home, a prayer room should be specifically maintained as abode of God so that family members can worship together. In the community a temple is built and consecrated, so that any devotee can offer prayers and have worship rituals done through the priest. Thus, these three dimensional efforts with the grace of a Guru and God will enable the devotee to develop spiritual insight. Thus, a temple becomes an important means for any devoted seeker to experience the God established in him or her as well as experience the God through His Manifestation. I offer this humble effort at the lotus feet of my Sri Ranga Sadguru (a Seer-Yogi and founder of Ashtanga Yoga Vijnana Mandiram, Mysore, India) who is ever providing me the spiritual insight. Also, I offer these words to the one God, who has manifested with compassion in different forms of deities in Temples and as manifestations in Universe to enable all of us to seek and experience the light within ourselves through spiritual insight.

---

# కారములు

కారమందున మమకారంబు ఎక్కువై
ఆవకాయ దినిచు ఆంధ్రుడయ్యే
తెలుగు జనత తినును తృప్తిగా కారమ్ము

అని చాలా మంది అనుకుంటారు, అంటూ ఉంటారు. కాని, 'కారము' అనేది సార్వజనీకము. సర్వకాలీనము. సర్వప్రపంచ వ్యవహారములలో విధిగా కనిపించే విషయము; విశేషము. అదెలాగంటే

(ఏదైనా) మొదలు పెడితే    శ్రీ కారము
గౌరవిస్తే    పురస్కారము, సత్కారము
తీసుకుంటే    స్వీకారము
వద్దంటే    తిరస్కారము
ఒప్పుకుంటే    అంగీకారము
ఒప్పకుంటే    అనంగీకారము
అభివాదము చేస్తే    నమస్కారము
మేలుచేస్తే    ఉపకారము
కీడుచేస్తే    అపకారము
వెక్కిరిస్తే    వెటకారము
'ఛీ' కొడితే    ఛీత్కారము, ధిక్కారము
హక్కు ఉంటే    అధికారము
హక్కు లేకపోతే    అనధికారము
కష్టమొస్తే    హా! హా! కారము
కష్టపెడితే    బలాత్కారము
అరిస్తే    ఘీంకారము
రొదపెడితే    ఝుంకారము
సింగారిస్తే    అలంకారము
ఉద్ధరిస్తే    సంస్కారము
కలిసి పనిజేస్తే    సహకారము
ప్రేమపుడితే    మమకారము
పగ పెరిగితే    ప్రతీకారము
రూపునిచ్చేది    ఆకారము
చుట్టూఉండేది    ప్రాకారము
భాషకు ముఖ్యం    నుడికారము
మాటలో ఉండాలి    చమత్కారము
భక్తుని దృష్టిలో    భగవంతునిది సాకారము
జ్ఞాని దృష్టిలో    భగవంతునిది నిరాకారము
మదము హెచ్చితే    అహంకారము
మదము లేకుంటే    నిరహంకారము
పైత్యం పెరిగితే    వికారము
శబ్దానికి మొదలు 'ఓం'కారము(హిందువులకు)
ఏ కారమూలేని యోగికైనా ఉండేది నిర్వికారము

కాబట్టి, 'అమ్మో! కారం వద్దండి. మాకు అస్సలు పడదు', అనే వాళ్ళందరూ తెలుసుకో వలసినది ఏమంటే,

కారము దుర్భరంబనుచు గారము
పోవగనేల? సర్వసం
భారములున్నవందుగన! భౌతిక,
భావుక జీవనంబు కా
ధారములై జనంబుల నుదారముగా
గొనియుంచి గుప్పిటన్
'కారము' లేని జీవనము కానగ
రాదుగ! ఇజ్జగంబునన్

-ప్రభాకర్ విస్సావజ్ఝల

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

Williamsburg Commons
2C Auer Court
East Brunswick, NJ 08816
**(732) 390-0211**

&

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

By Appointment Only
Weekends & Evenings Available

Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F01041313:** Parents invite alliance for their daughter 24, 5'2", pretty, slim, US citizen, 4th yr MD student, from Telugu Brahmin Vegetarian, Non-smoking, US-raised medical or other profr
essionals, 24 - 29. Reply with biodata and photo the above address.

**F01041323:** Telugu brahmin parents invite correspondence from either Canadian or US-raised professional men ( 28 - 31 yrs, at least 5'10" tall) for their beautiful daugher, 26 yrs, 5'4", 110 lbs, working as a Montessori Directress. Canadian Citizen. Innocent divorcee due to 6 weeks of fraudulent marriage; no issues. E-Mail: araj@yesic.com or please call Dr. Raj (416) 497-2797.

**F01081331:** Telugu brahmin parents invite correspondence from MDs, Residents, MBA, Ph.Ds aged 34-38 yrs for their pretty, fair daughter doing internal medicine residency in Chicago area.

**F01081341**: Telugu brahmin parents invite correspondence from US raised professional men ( 28-32 yrs, at least 5'9" tall )f or their pretty augher, 27 years, 5' 4" tall, doing Ph.D. in Clinical Psychology, US Citizen, email: mchimata @aol.com

**F01081351**: Parents seek alliance for their daughter, 27 yrs, 5'5", US Citizen, working as a manager for a major consulting firm, from 28 - 33 yrs well educated professional south indian brahmins, preferabley US Citizen or permanent residents.

**F01081361**: Brother invites alliance for his sister - divorcee, 36, 5' 1", fair &b good looking, has a 7yr old son. Green Card holder, HR Manager for a computer firm - from well settled Telugu brahmin, 40-45 yrs. Call Venkat at (770) 448-6900 or email: krishnakella@usa.net

**M01081061:** Enquiries invited from American Raised Working Brides for american raised MBA groom, 33 yrs, 5'3" tall. Brides living or close to Atlanta, GA, Phoenix, AZ or Dallas, TX need to reply. Parents speak Kannada/Telugu. The bride need not speak any Indian languages. Call evenings at (972) 458-7275.

**M01081071:** Seeking alliance by doctor parents for our son, doing fellowship, innocent issueless divorcee (no obligations, no children), good looking 5' 9 1/2" tall, 150 lbs, from US educated Telugu girls with professional degree, Aged 24-28 yrs. Please contact (440) 258-7741.

తెలుగు జ్యోతి లో ప్రచురించబడే రచనల గురించి, పత్రిక గురించి మీ అభిప్రాయాల్ని, సలహాల్ని దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయండి.

**Editor, Telugu Jyoti**
**1 Woodlake Drive,**
**Pisacataway, NJ 08854**

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:__________ DATE:__________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:__________

Name:__________

New Adress: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

Old Address: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# పుంభావ సరస్వతి – నోరి నరసింహశాస్త్రి

ఆచార్య ముదిగొండ శివప్రసాద్, Hyderabad, AP

నోరి నరసింహశాస్త్రి గారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ఇందరి మహానుభావులతో కలిసి ఆయనను ఈ సందర్భంగా స్మరించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

కవి సామ్రాట్టు నోరి నరసింహశాస్త్రిగారు 6-2-1900 నాడు హనుమచ్ఛాస్త్రి, మహాలక్ష్మమ్మగార్లకు గుంటూరులో జన్మించారు. నోరివారు వృత్తిరీత్యా న్యాయవాది. పుట్టింది గుంటూరైనా ఎక్కువకాలం రేపల్లెలో ఆయన జీవితం గడిచింది. సంస్కృతం, ఆంధ్ర, కన్నడం, ఇంగ్లీషు భాషా సాహిత్యాలలో పండితులు. కవి, నాటకకర్త, వ్యాసకర్త, విమర్శకులుగా సాహితీ జగత్తులో సుస్థిరమైనారు. సాహితీ సమితి సభ్యులుగా, కార్యదర్శిగా, నవ్యసాహిత్య పరిషత్తు కార్యవర్గ సభ్యులుగా, ఉపాధ్యక్షులుగా, నవ్యసాహిత్యోద్యమ వ్యాప్తికి ఎంతగానో కృషి చేశారు. రేపల్లెలోని విజ్ఞాన సమితికి సంచాలకులుగా వ్యవహరించారు. 'ప్రతిభ' పత్రిక సంపాదక వర్గంలో సభ్యులు, సాహిత్య శాస్త్రాధ్యయనంలో ప్రాచీనాంధ్ర కవితా పరిశీలనలో, అధునాతన సాహిత్య నిర్మాణంలో, సాహిత్య సమీక్షణంలో వీరి కృషి చెప్పుకోదగింది. కళ, జయంతి, భారతి, సాహితి వంటి పత్రికలలో, ప్రత్యేక సంచికలలో వ్యాసాలు, సమీక్షలు, పీఠికలు రాశారు. దాగుడు మూతలు, కన్యాకుమారి వంటి రూపకాలు, కర్పూర ద్వీపయాత్ర, పిల్లల నవల, రత్నోపహారము, గురుత్రయము, పేదరాశి పెద్దమ్మ వంటి శ్రవ్యనాటికలు, వధూనర, మరువిషయం, పరీక్షా ఫలితములు, గానభంగము మొదలయిన కథానికలు, వందకు పైగా వ్యాసాలు, సుమారు వేయి విడి పద్యగేయాలు రాశారు. ఇవే కాకుండా గీతమాలిక, సోమనాథ విజయము, భాగవతావతరణము, తేనెతెట్టె, వాఘీరా, సర్పసత్రము, ఖేమాభిక్షుని, శబ్దవేధి, శ్రీదేవీ భాగవతము, చారిత్రక నవలలు కూడా నోరివారి కలం నుంచి జాలువారాయి. వారి మరణము 3-1-1978.

భారతదేశ స్వాతంత్ర్యానంతరం చారిత్రక నవలలు రాసినవారిలో కళాప్రపూర్ణ శ్రీ అడవి బాపిరాజు, కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కవి సామ్రాట్ శ్రీ నోరి నరసింహశాస్త్రిగార్లు ప్రసిద్ధులు.

నవ్యాంధ్ర సాహిత్య జగత్తులో నవచైతన్యం కలిగించిన సాహిత్య ప్రక్రియలలో నవల ప్రధానమైంది. నవలకున్నంత ప్రచారం మరి ఏ ఇతర నవీన సాహిత్య ప్రక్రియకు లేదని చెప్పవచ్చు.

చరిత్ర, సాహిత్యాల సమ్మేళనమే చారిత్రక నవల. ఒక యుగంలో ఉజ్జ్వలంగా వర్ధిల్లిన ఒక మహారాజునుగానీ లేదా రాణినిగానీ ఆధారం చేసుకొని దాని చుట్టూ కథను మలిచి రాయడం లేదా జైత్రయాత్రలలో రాజులకు తోడ్పడిన మంత్రులు, సేనానులు, మహావీరులను నాయకులను చేసి వారిచుట్టూ కథను అల్లడం సంప్రదాయకంగా రచయితలు అనుసరిస్తూ వస్తున్న ఒక ఆచారం.

నోరి నరసింహశాస్త్రిగారి చారిత్రక నవలా రచనా విధానం చాలా విలక్షణంగా ఉంటుంది. ఆయన మామూలుగా చారిత్రక నవలలకు ఉండే సంప్రదాయాన్ని తోసిపుచ్చి తమ చారిత్రక నవలలో ఆయా కాలాలలో వర్ధిల్లిన మహాకవులకు ప్రాధాన్యమిచ్చి వారి రచనలకు తోడ్పడిన సాహితీ బంధువులను, రచనా వ్యాసంగానికి ప్రోత్సాహం అందించిన మహారాజులను ఇతర ప్రముఖులను ఆకాలపు పరిస్థితులను ఆధారంగా చేసుకొని చారిత్రకాంశాలను, రాజకీయ, మత, సాంఘిక, సాహిత్య, సాంస్కృతిక సంబంధమైన విషయాలలో తమకు సత్యమని తోచినవాటిని మాత్రమే ఆయా పాత్రలకు అనుగుణంగా ఉండేటట్లు చరిత్రను సునిశితంగా పరిశీలించి, కావ్యాలను పరిశోధించి రమ్యంగా చిత్రించారు.

ఆంధ్రదేశ చరిత్రలోని ప్రముఖ ఘట్టాలైన చాళుక్య. కాకతీయ. రెడ్డి సామ్రాజ్యాలను ఇతివృత్త కేంద్రాలుగా తీసుకొని నన్నయ. తిక్కన. ఎఱ్ఱన. శ్రీనాథుడు, పోతన, శ్రీకృష్ణదేవరాయలు – వీరి జీవిత కాలాలలో ఆంధ్రుల చరిత్రలో ప్రధాన ఘట్టాలు ఉండటంవల్ల వీరి కాలాలను చిత్రించే ఆశయంతో నారాయణభట్టు, రుద్రమదేవి, మల్లారెడ్డి కవిసార్వభౌముడు. కవిద్వయము. ధూర్జటి అనే నవలలు నోరివారు రచించడం అనితర సాధ్యమైన విషయం. వీటిలో నారాయణ భట్టుకు తెలుగు భాషాసమితివారి బహుమతి లభించింది. న్యూఢిల్లీ సాహిత్య అకాడమీవారు ఆంధ్రనవలా లోకమున ఉత్తమ నవలగా 'కవిసార్వభౌముని'కి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి ప్రకటించారు. రుద్రమదేవి నవలను భారతీయ భాషలన్నింటిలోకి అనువాదం చేయడానికి నిశ్చయించడం ఆయన ప్రతిభా విశేషాలకు ప్రత్యక్ష తార్కాణం.

నారాయణభట్టు నవల కవిత్రయంలో ప్రథముడైన నన్నయ భట్టారకుని మహాభారత రచనకు ప్రోత్సహించిన విషయం నిబంధింపబడింది. బాల్య మిత్రుడైన నారాయణభట్టు వాగనుశాసనుడైన నన్నయభట్టుకు మహాభారత రచనలో తోడ్పడ్డారు. రుద్రమదేవి నవల తిక్కన సోమయాజి పాత్రకు ప్రాముఖ్యమిచ్చేదిగాను, మల్లారెడ్డి నవలలో ప్రబంధ పరమేశ్వరుడైన ఎఱ్ఱాప్రగడను ప్రముఖ పాత్రగాను శాస్త్రిగారు చిత్రించారు.

దీనిలో రెడ్డిరాజుల భాషాపోషణ, ఆకాలపు మత సాంఘిక పరిస్థితులు, ఎర్రన మల్లనల స్నేహబంధాన్ని విశ్లేషించి చూపారు. ఆ తరువాత ప్రఖ్యాత కవి శ్రీనాథకవి కథను ఇతివృత్తంగా కవిసార్వభౌముడుగా మలిచారు. ధూర్జటి. కవిద్వయము నవలలు కూడా ఆయా కాలాలకు అనుగుణంగా రచించిన నోరివారి ప్రసిద్ధ నవలలు.

రుద్రమదేవి నవలలో ఎన్నో పద్యాలు, ఎన్నెన్నో శ్లోకాలు కథకు అనుగుణంగా, ఆణిముత్యాల్లా పొదిగి అద్వితీయంగా తీర్చి దిద్దారు నోరి నరసింహశాస్త్రిగారు. ఉదా. నరనారాయణులను, సరస్వతిని వ్యాసునితో ధ్యానించిన ఈ శ్లోకం చూడవచ్చు.

'నారాయణం నమస్కృత్యనరం చైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్.

అట్లాగే పంచనమస్కారాలకు ఈ కింది శ్లోకాన్ని ఎంచుకుని పేర్కొన్నారు.

'నమో అరిహంతాణం నమో సిద్ధాణం నమో ఆయరియాణం
నమో ఉవజాయాణం నమో లోక సవ్వసాహూణం'

పంచనమస్కారము

ఈ విధంగా ఎన్నో ఆణిముత్యాలు - వాటిని పేర్కొంటూపోతే రాయడానికి పేజీలూ చాలవు, చెప్పాలంటే సమయమూ సరిపోదు. అంతటి ప్రతిభా సంపన్నత గల మహనీయుని చారిత్రక కథాశిల్పమైన రుద్రమదేవి గురించి చెప్పడానికి ఎంతో సాహసం కావాలి.

నోరివారి రుద్రమదేవి నవల వైశిష్ట్యాన్ని కొంత తెలుసుకుందాం.

ఆంధ్రేతిహాసంలోని కాకతీయ సామ్రాజ్యానికి సంబంధించిన రుద్రమదేవి నవలను అలంకార యుక్తమైన సరళగ్రాంధికంలో వచన ప్రబంధంవలె తీర్చిదిద్ది ఈ నవలకు కావ్యగౌరవం సిద్ధింపజేశారు నోరి నరసింహశాస్త్రిగారు. చారిత్రక వాతావరణంలోనూ, పాత్ర చిత్రణలోనూ, సునిశిత వర్ణనలలోనూ అద్వైదిక మతధర్మ విశిష్టతను, సంప్రదాయాలను వర్ణించడమేగాక సునాయాసంగా రసస్ఫూర్తి కలిగించారు. 'రుద్రమదేవి'లోని శైలి నోరివారి ఇతర నవలల్లో వలె ఉదాత్తంగాను గంభీరంగాను ఉంటుంది. వచనం ప్రసన్న మధురమై పద్యాధిక మనోజ్ఞంగా ఉండటం వీరి విశిష్టత. నోరివారు కథా ప్రధానమైన శైలి, నాటకీయ శైలి, వర్ణనాత్మక శైలి ఈ మూడు సమపాళ్ళలో పోషించి కథను మనోరంజకంగా పరుగులెత్తించారు.

కాకతీయ గణపతిదేవ మహారాజు శరన్నవరాత్రోత్సవాలలో విశ్వేశ్వర శంభుదేశికుల ఆదేశాన్ని అనుసరించి తమ కుమార్తె శ్రీ రుద్రమదేవి మహారాజ్ఞిగా

వ్యవహరించడానికి సభాముఖంగా నిర్ణయించి శ్రీ రుద్రదేవ మహారాజుగా ప్రకటించారు. ఆ నిర్ణయాన్ని రుద్రమ భర్త, కొందరు బౌద్ధ జైన మతాభిమానులైన సామంతులు స్వార్థబుద్ధితో వ్యతిరేకించారు. రుద్రమ మహాధైర్యంతో శత్రువుల నెదిరించి దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పి వసంత నవరాత్రోత్సవాల నాటికి ధర్మపరిపాలనను ప్రబోధించి ప్రజలను ఆనంద పరవశులను చేసే ఘట్టంతో నవల పూర్తవుతుంది. సంక్షిప్తంగా ఇది నవలలోని ఇతివృత్తం.

రుద్రమ పట్టాభిషేకానంతరం వీరభద్రునికి లేఖ పంపుకోవడం, వీరభద్రేశ్వరుడు జరిగిన కథను తలచుకోవడం, శత్రువులతో చేతులు కలపడం, రుద్రమ అన్న మంత్రితో రాజధాని పరిస్థితులు చెప్పడం, శిలాప్రాకార నిర్మాణం చేపట్టడం, అన్నమంత్రిని కారాగారంలో పెట్టడం, రుద్రమ రాజ్యభారం రుయ్యమపై పెట్టి తీర్థయాత్రకు వెళ్ళడం, అన్న మంత్రి రాజధానీనగర రక్షణ చేయడం, చివరికి రుద్రమ శాంతి భద్రతలు నెలకొల్పి శాంతియుతంగా రాజ్యపాలన చేయడం. ఇది కథలో ప్రధాన ఘట్టం.

రుద్రదేవుని మహారాజుగా నియామకం చేసే సమయంలో అక్కడివారి వాగ్వివాదం, అన్నమంత్రి దివాణంలో మంత్రిసామంతుల ఆలోచన, కరణాల సమ్మె విషయంలో వారు తీసుకొన్న నిర్ణయాలు, వేశ్య వాటికలలో జరిగిన గోష్ఠులు నాటకీయ శైలికి ఉదాహరణలు.

ప్రధాన ఇతివృత్తానికి భంగం కలుగకుండా సందర్భోచితంగా కన్నులకు కట్టినట్లు అనేక విషయాలను నోరివారు వర్ణించారు. నవల ప్రారంభంలోనే రాజసభ, శరన్నవరాత్రి పూజలు, అభిషేకోత్సవం, వేశ్య వాటికలు, అన్నమయ్య శివభక్తి, కొప్పెరుంజింగడు-జన్నిగయుద్ధవర్ణన ఎంతో నైపుణ్యంగా చేశారు.

నోరివారి శైలి అలంకారాలతో మనోహరంగా ఉంటుంది. 'రుద్రమ దేవి' నవల ఉపమాలంకారంతో ప్రారంభమైంది. నవల మొత్తంలో అనేక ఉపమాలంకారాలు ప్రయోగించారు. ఉదాహరణకు.

'ప్రవర్తింపని రాగస్వరము వలెను'

'విస్తరింపని వర్ణన వలెను'

'సవరింపని కావ్యము వలెను'

వివరింపని కథా వస్తువువలెను'

ఉపమాలంకారాలతోపాటు నవలలో ఉత్ప్రేక్ష రూపకాలంకారాలు కూడా కనబడతాయి.

నోరివారు ఆర్ష వైదిక మత ధర్మ విశిష్టతను, సంప్రదాయాలను వర్ణించి తమ నవలలకొక ప్రత్యేకతను సంతరించారు.

వారి ప్రతిభను రెండు విధాలుగా పరిశీలించవచ్చు. 1. భారతీయ వైదిక సంస్కృతీపరమైంది. 2. సాహిత్యపరమైంది.

భారతీయ వైదిక సంస్కృతి రుద్రమదేవి నవలలో శరన్నవరాత్రుల సందర్భంలో వెల్లడి అవుతుంది. వారు దేవీపూజ సంప్రదాయాలను బాగా ఎరిగినవారు. అంతేగాక దేవీ భాగవతాన్ని రచించారు. ఈ శరన్నవరాత్రి ప్రాశస్త్యాన్ని వారే ఇట్లా నిరూపించారు.

'శరన్నవరాత్రములు ప్రారంభమైనవి. భరతభూమిని భరత రాజులే పాలించు దినములలో శరన్నవరాత్రములకంటె జగన్మోహనమగు నుత్సవము మరొక్కటి లేదు. ఆ తొమ్మిది దినములును ప్రకృతియే దివ్యరూపముల నవతరించి పూజలు స్వీకరించును. శారదా రూపములో శృంగారమూర్తి ప్రధానమో, వీరరేఖ ప్రధానమో, అద్భుతము ప్రధానమో, శాంతమే ప్రధానమో ఎవరు నిర్వచింపగలరు ? నవరసములకు నధిష్ఠానమగు నా మహామాయ నేమని వర్ణింతుము.

బాల పుట్టిన రోజు సందర్భంలో కుమారీపూజ విధానం, బాలా చక్రార్చన విధానం వివరంగా వర్ణించారు.

సాయంకాల పూజ ప్రారంభించెను. అదియు నాతడు లఘువుగా చేసి సూక్ష్మముగా కానిచ్చెను. 'కొప్పెరుంజింగడు శుచియై సంధ్యావందనౌపాసనాదికములు నిర్వర్తించి సాయంకాల పూజాంగముగా వేదవేదాంగాది శ్రవణమును, శ్రీ మద్రామాయణ మహాభారత భాగవత శ్రవణము ను చేశాడు. ఇంతటితో ఆపక నోరివారు తమ కిష్టమైన 'శ్రీదేవీ భాగవత శ్రవణానంతరం ఊరుభంగరూపక భరత ప్రయోగమవధారయ' అని ప్రత్యేకంగా చేర్చారు.

వైకుంఠ ఏకాదశి ధనుర్మాసమున పుష్యశుద్ధైకాదశినాడు వస్తుందని తెలిసి అది నిర్ణయించటంలో స్మార్తులకు, శ్రీ వైష్ణవులకు గల భేదాభిప్రాయాలను. ఆ సమయంలో స్వయంభూ దేవాలయంలో జరిగే అభిషేకార్చనలను కూడా వివరించారు. 'త్వరలోనుత్తరాయణ పుణ్యకాలము రానున్నది. దానికై ముందుగనే యీనాడు విశ్వమూర్తియగు శ్రీ మహావిష్ణువు ఉత్తరద్వారము తెరిపించి భక్తులకు దర్శనమిచ్చును. అంతేకాక ఊరేగింపులను కూడా వర్ణించారు.

వసంతోత్సవాలను వర్ణిస్తూ ఇక్కడ దేవీ భాగవతంలోని ఒక శ్లోకాన్ని ఉదాహరించారు. 'కాలుని దంష్ట్ర యుగ్మమనగా విలసిల్లు వసంతమున్ అని వసంతోత్సవ మిషతో మళ్ళీ దేవీ భాగవతాన్ని గుర్తుకు తెచ్చారు రచయిత.

రుద్రమదేవి దాక్షారామ ప్రయాణాన్ని పురస్కరించుకొని కిన్నెరసాని వాగును వర్ణించారురచయిత. రుద్రమదేవి కిన్నెరసాని కథ విని ఆ వాగును చూసి 'ఈ కిన్నెరసాని భర్తపై అలిగి ద్రవించి ఏరుగా ప్రవహించి రాళ్ళురప్పలపై నుండి పారుచు అడవులగుండ దిక్కులేక కాని మార్గముల సంచరించుచున్నది. 'తాను తెలుగురాణి, కాని అక్కడ నేనిదాని యొయ్యారము నది వీడలేదు. తన భర్త తనకు కాకుండ పోయినాడు. తానిట్లు ఒంటరిగా దేశమంతట సంచరించుచున్నది అనుకొంది.

'ఆ మహారణ్యములో హోరుపెట్టి వీచుచున్న ప్రభంజనపు వేగమునుగూడ కిన్నెరసాని ప్రవాహవేగము మించి పోయినది. కిన్నెరసాని పొంగు గాంచిన కవీశ్వరులకే దాని వర్ణింప సాధ్యము అంటూ నోరివారు విశ్వనాథవారి కిన్నెరసాని కృతిని, సమకాలీన రచయితను ప్రశంసించారు.

ఈయన తన జాతి, తన ప్రాంతం అన్న దురభిమానం లేకుండా కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలను వెల్లడించారు.

'ఆంధ్రులు శుష్కమీమాంసకులు, పెన్నాతీరవాసులకు తొందర ఎక్కువ. కృష్ణాతీరపండితులకు తలలో కృష్ణమృత్తిక హత్తుకొని పోయినది. ఈ సప్తగోదావరీ పవిత్ర తీరమునందలి పండితులట్లు కారు. ఈ వారి కావేరి వారి వలెనే శుద్ధమైనది. ఈ నీరు త్రావువారు రసజ్ఞులు. 'కృష్ణాతీరమువారు నల్లని ఒండుమట్టివారు-' ఈ మాటలు ఆయా పాత్రల చేత అనిపించినా అందులో కవి అభిప్రాయం వ్యక్తమవుతుంది.

ప్రధాన కథకు అవసరంలేని తన సొంత గ్రామాలను పేర్కొని ఇతివృత్తంలో ఎక్కువ భాగం అక్కడే నడిపాడు. రేపల్లె, గుంటూరు, మచిలీపట్టణం, నరసాపురం, ద్రాక్షారామం మొదలైనచోట్ల కథ నడిచింది.

రుద్రమదేవి కాలంలో జైనులే కరణాలు. వారందరూ ఒకేసారి సమ్మెచేసి రాజధానిలో అలజడి రేపారు. ఒకే వృత్తి ఒక్కరి చేతిలో ఉండకూడదని పాఠశాలలను నెలకొల్పి కరణాలకు శిక్షణ ఇప్పించారు. ఆ పాఠశాలలో శిక్షణ పొందిన బ్రాహ్మణులందరూ కరణీకం వృత్తిని స్వీకరించారు. ఇది నోరివార కల్పన.

తిక్కన వలె నోరివారు హరిహరాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

నోరివారు వృత్తిరీత్యా న్యాయవాది కాబట్టి ఆ ప్రతిభను కూడా ఇక్కడ ఉపయోగించినట్లు కనబడుతుంది. రాతికోట నిర్మాణ కార్యక్రమ విషయంలో జైనవసదిలోని స్థలాన్ని రాజభటులు అన్యాయంగా ఆక్రమించారని పలువురు కరణాలు రుద్రదేవ మహారాజుకు పత్రం సమర్పించారు. ఆ సమస్యా పరిష్కారంలో రుద్రమదేవి వారికి అనుమతి ఇవ్వడం, అనుమతి ఇచ్చినా వారికి దాని ఫలితం అందకపోవడం, చూసేవారికి ఫలితం దక్కినట్లే కనబడటం, ఇరువైపులా న్యాయం సరిగా జరిగినట్లే ఉండటం మొదలైన వర్ణనలలో నోరివారి న్యాయవాద ప్రతిభ వెల్లడి అవుతున్నది. (మిగతా 37 వ పుటలో )

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA**
**&**
**DR. SUJATHA SHANKAR**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# Empowerment of Women in A.P. India

మల్లాది సుబ్బమ్మ, **Hyderabad, AP**

సభాధ్యక్షులు Dr. Sujatha Worrier గారికి ముందుగా నా ధన్యవాదాలు. అనే ఈ శీర్షిక క్రింద ఈనాడు ఇక్కడి తెలుగు "ఫైన్ ఆర్ట్స్ సమితి" ఒక చర్చావేదికను జరపటం ముదావహం. ఈ సమితి అధ్యక్షులు డా॥ జనని కృష్ణగారు తదితర కార్యకర్తలు ఈ ఎడ్యుకేషనల్ సెమినార్‌కు నన్ను ఆహ్వానించి నాకీ అవకాశాన్ని ఇచ్చినందులకు కార్యకర్తలకు, సభకు విచ్చేసిన ఆహ్వానితులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరంతా నాకంటే ఎంతో విద్యావంతులని, సంఘసేవకులు, సంస్కర్తలని, మేధావులని మీకన్న నేను గొప్పదాన్ని కానని నాకు తెలుసు. అయినా నేను గత 40 ఏళ్ళుగా మహిళాభ్యుదయానికై పాటుపడుతున్న హోల్‌టైమ్ కార్యకర్తను కనుక మీతో కొన్ని విషయాలు ముచ్చటించగల స్తోమత ఉన్నదని భావిస్తున్నాను.

స్త్రీలకు అధికారం కావాలి అన్నప్పుడు ఇప్పుడు లేదనే విషయం వేరే చెప్పాల్సిన పనిలేదు. అధికారం అంటే అదేదో పురుషునిపై ధ్వజమెత్తడం అనే అనుమానం మీకొద్దు. స్త్రీలు, పురుషులు కలిసి సహజీవనం చెయ్యాలని, ఎవరిపై ఎవరూ అధికారం చలాయించరాదని, సాంఘిక, ఆర్థిక, రాజకీయాలలో, కుటుంబంతో సమాన స్థాయి, హోదాలతో జీవిత రంగాన్ని సాధించాలనేదే ఆ పదం యొక్క భావం. అదే ఈ 20వ శతాబ్దపు కోరిక.

స్త్రీలకు అధికారం ఎప్పుడు, ఎక్కడ, ఏఏ రంగాలలో కావాలి అనేదొక మౌలిక ప్రశ్న. ఆ దృష్టితో ఆలోచిస్తే భారత స్త్రీలు ముఖ్యంగా ఆంధ్ర స్త్రీల ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కౌటుంబిక పరిస్థితిని గురించి, వారి స్థాయి హోదాలను చర్చించక తప్పదు. అప్పుడే భవిష్యత్ మహిళ స్వేచ్ఛ, సమానత్వం, అధికారం, హక్కులు మనకు దృగ్గోచరమవుతాయి. పట్టుదలతో ముందడుగు వెయ్యగలం.

భారతదేశ జనాభా దరిదాపు 100 కోట్లయింది. అలాగే ఆంధ్రప్రదేశ్ జనాభా 7 కోట్లు. అందులో సగం మంది స్త్రీలున్నారు. 50 ఏళ్ళ దేశ స్వాతంత్ర్యానంతరం ఆంధ్రస్త్రీల విద్య కేవలం 40 శాతం కూడా లేదు.

దేశంలో ఇంకా అందరికీ సరిపడ తిండి, గుడ్డ, వసతి, విద్యా, వైద్యం, ఉద్యోగాలు లభించడంలేదు. అదికాక మూఢవిశ్వాసాలు చాలా హెచ్చుస్థాయిలో ఉంటాయి. శాస్త్రీయ దృక్పథం 2 శాతకన్న లేరు. అందువల్లనే స్త్రీలలో అవిద్య, అజ్ఞానం పెరిగి పిల్లలు, భర్త, కుటుంబం, ఇంటిచాకిరికి పరిమితమైన స్త్రీలు స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల గురించి ఆలోచించరు. చట్టాల్లో రాజ్యాంగంలో ఉన్న హక్కులు 99 శాతం అనుభవించటంలేదు. అందువల్లే పరిపాలనాది కీలకస్థానాలన్నీ పురుషుల కైవసమయ్యాయి. ఇంకా తరతరాల భావదాస్యం వారిలో జీర్ణమై పురుషుడికన్నా తాము తక్కువ, రెండవ శ్రేణి వ్యక్తులమనే భావనతో రాజకీయాలంటేనే స్త్రీలకు ఎలర్జీ. కనుక ప్రస్తుతం వారి స్టేటస్సు, పొజిషన్ పరిశీలించి, కారణాలన్వేషించి ఆయారంగాల్లో కుటుంబ, రాజకీయ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అధికారాలు ఎలా సాధించాలో అన్వేషిద్దాం.

ఫ్యామిలీ : అమ్మాయి పుట్టుకే అరిష్టదాయకమని అథర్వణ వేదంలో రాశారు. (బి.సి.4000) అబ్బాయి అయితే కుటుంబ పేరు ప్రతిష్ఠలు, వంశాభివృద్ధి చేస్తాడనే భావం ఇంకా పోలేదు. అందువల్లే పూర్వం ఆడపిల్ల పుట్టగానే చంపేవారు. అలా పోగా మిగిలిన అమ్మాయిల్ని హీనంగా పెంచటం, విద్యా వివేకాలకు, ఉద్యోగాలకు దూరం చేసి ఇంత కట్నం ఇచ్చి కన్యాదానం చేస్తారు. ఆపైన భర్త ఆజ్ఞను ఆమె శిరసావహించాలి. "నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి" అన్నట్లు మొదట తండ్రి, తరువాత భర్త, ఆపైన మగ బిడ్డల అదుపులో ఆమె జీవితాంతం ఏదో మగదిక్కు తోడు ఉండాలి. ఇక బాధించే భర్తలు. హింసలు పెట్టే భర్తలు. కట్నాలకోసం చంపేవారు, మళ్ళీ పెళ్ళాడేవారు లెక్కకు మిక్కుటంగా ఉంటున్నారు. నేను 20 ఏళ్ళుగా ఒక "ఫ్యామిలీ కౌన్సిలింగ్" నడుపుతున్నాను కనుక నాకు ఆ వివరాలు బాగా తెలుసు.

కుటుంబ హింస : పెళ్ళి కాగానే ఆమె అత్తింటివారికందరికీ సేవ చెయ్యాలి. మగబిడ్డను కనకపోతే భర్త మళ్ళీ పెళ్ళాడిన కేసులెన్నో నేను చూశా. అత్తమామల ఆరళ్ళు, భర్తల బాధలు భరించలేక ఎందరో అమ్మాయిలు ఆత్మాహుతి చేసుకుంటారు. లేదా భర్తలే చంపి వాటిని ఆత్మహత్యలుగా మలుస్తారు. ఇవి చాలక కొట్టేవాళ్ళు, తిట్టేవాళ్ళు సిగరెట్లతో కాల్చేవారు. కొరికేవారు. కోకొల్లలుగా ఉన్నారు. భార్యలు కుటుంబ గౌరవం కోసం బైటికి చెప్పకోరు.

ఆర్థికంగా : స్త్రీ సంపాదిస్తే ఆమె హోదా పెరుగుతుందనేవారు కొందరైతే. తమకన్నా చిన్న ఉద్యోగం చెయ్యాలనేవారు. అసలు ఇంటిపని. పిల్లల పెంపకం, భర్త అత్తమామల సేవ చాలు ఇంట్లో ఉండు అని పెద్ద పెద్ద చదువులు చదివిన వారిని కూడా ఉద్యోగాలు చెయ్యనివ్వని ప్రబుద్ధులున్న దేశం అది. కొందరైతే ఆమె సంపాదనంతా పుచ్చుకొని బస్సుపైసలిచ్చేవారే కాదు. రోజు కూలిమీద బ్రతికే కుటుంబాల్లో భర్తకూలి అంతా త్రాగి. భార్య కూలి పట్టుకెళ్ళి కొట్టేవాళ్ళ సంఖ్య మిక్కుటంగా ఉంది. ఆమెను కేవలం ఇంటి పనులకోసం, పిల్లల చాకిరీ కోసమే గృహిణిగా స్వీకరిస్తారేకాని ఒక స్నేహితురాలిగా. సహచరిగా, సహకార్యకర్తగా భావించే భర్తలున్నారా అనిపిస్తుంది. చావలేక. బ్రతకలేక జీవచ్ఛవాల్లా బ్రతికే స్త్రీలెందరో ఉన్నారు.

రాజకీయంగా : దేశ స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు దాటినా చట్ట సభల్లో స్త్రీల ప్రాతినిధ్యం అత్యల్పం. ప్రస్తుత పార్లమెంటు 543 సభ్యుల్లో స్త్రీలు 40 మంది మాత్రమే ఉన్నారు. ఆంధ్ర అసెంబ్లీ 294 మంది ఎమ్మెల్యేలలో 11మంది స్త్రీలున్నారు. రాజకీయాధికారం స్త్రీలకిస్తే తమ హోదా తగ్గుతుందని పురుషుల బాధ. అందువల్ల మీరు ఇంటిని చక్కబెట్టండి. నేను బైటపని చూస్తానని ఆమెకు ఆర్థిక, రాజకీయ, స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాడు. అది చాలక ఆడవాళ్ళు "పేరసైట్సు" అని అధిక్షేపిస్తారు. ఆర్థిక స్వేచ్ఛలేని మహిళ అణిగిమణిగి ఉండక తప్పట్లేదు. భూములు, ఇళ్ళు, వ్యాపారాలు. స్థలాలు అన్నీ పురుష పరంగానే ఉంటున్నాయి. తెలుగు దేశ ప్రభుత్వం ఆడపిల్లలకు 1984 నుండి పుట్టుకతో ఆస్తిహక్కు (పిత్రార్జితంతో) ఇచ్చినా అది ఆచారం కాదని కట్నం ఇచ్చామనే సాకుతో వాటా ఇవ్వటం లేదు. అలా ఆ చట్టం నీరు కారిపోయింది. సంపాదించే స్త్రీలు ఇంటి చాకిరి, షాపింగు, బ్యాంకుపని, పిల్లలూ. వంటా అన్నీ ఆమె చెయ్యక తప్పటంలేదు. భర్తలు ఇండియాలో అయితే అసలే సాయం చెయ్యరు. ఆ ఆంధ్రులే ఈ దేశంలో అయితే సాయం చేసినా ఇండియా రాగానే మానేస్తారు.

సొసైటీ : సాంఘికంగా చెప్పాలంటే స్త్రీ పురుషుడికంటే చాలా తక్కువ స్థాయి కలదనే ఆచారం అన్ని మతాలలో, కులాలలో, జాతులలో ఆచారంగా ఉంది. ... ఆమె కేవలం పురుషుడి సుఖంకోసం సృష్టింపబడ్డదని నమ్మేవారు 99 శాతం ఉన్నారు. ఎక్కడైనా వ్యభిచారం జరిగితే ఆమెనే నిందిస్తారు. భర్తకన్నా హెచ్చు చదువు ఉండరాదని, పెద్ద ఉద్యోగం చేస్తే భర్తను గౌరవించదని. భర్తే పొడవుగా ఉండాలనే విధి నిషేధాలు చాలా ఉన్నాయి. ఆమెకు పిల్లలు పుట్టకపోతే భర్త మళ్ళీ పెళ్ళాడతాడు, కాని భర్తకు లోపంవుంటే ఆమె పెళ్ళాడే హక్కులేదు. అందరూ ఆడపిల్లలే పుడితే మళ్ళీ పెళ్ళాడే వరులున్న దేశం ఇది. భర్తను వదిలేసిన స్త్రీని సమాజం. బంధువులు ఈసడింపుగా చూస్తారు. ఆఖరికి

( మిగతా 37 వ పుటలో )

# అన్నమయ్య భావలహరి

- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

తెలుగు భాషలోని తియ్యందనాన్ని మూటకట్టి తన సంకీర్తనల్లో పొందుపరచి మనకు అందించిన వాడు అన్నమయ్య. ఆయన కవిత్వంలో భక్తి, భాష, ఆర్ద్రత పెనవేసుకుపోయి ముప్పేటపడి మనలను ముగ్ధులను చేస్తాయి. కడప జిల్లా రాజం పేట మండలంలోని తాళ్ళపాక గ్రామం అన్నమయ్య జన్మం చేత చరితార్థమైంది. ఆ మహోత్తమ వాగ్గేయకారుని భక్తి గీతతరంగ మాధుర్యములచే తెలుగునేల మునిగి మునకలౌతూ సార్థక జన్మమైంది. ఆ దివ్యకవిత్వాన్ని ఆస్వాదించ నేర్చుకున్న మనమూ ధన్యజీవులమైనాము - అవుతున్నాము, అవబోతున్నాము, ఔతుంటాము.

అన్నమయ్య రచించిన ముప్పై రెండువేల సంకీర్తనలలోనించీ కేవలం ముప్పై రెండు సంకీర్తనాంశములను ఇందులో సమర్పిస్తున్నాను.

శ్రీ మహావిష్ణువు లక్ష్మీ సంయుతుడై నారద సన్నుతుడై, నిగమాంతనుతుడై, మునీంద్ర సంసేవితుడై, అన్ని విభవములు గలవిభుడై, అనంతశయనుడై వైకుంఠములో నెలకొనిఉన్నాడు.

నారాయణతే నమోనమో
భవనారదసన్నుత నమోనమో

మురహరనగధరముకుంద మాధవ
గరుడగమన పంకజనాభా
పరమపురుష భవభంజనతే నమో
నరమృగశరీర నమో నమో

నారాయణతే నమోనమో

ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవకుల మోహన రూపా
వేదోద్ధర తిరువేంకటనాయక
నాదప్రియతే నమో నమో

నారాయణతే నమో నమో

వేదాంతం, శృంగారం, జానపదం, భక్తి ..... ఇట్లా ఎన్నెన్ని రకాల పాటలు రాశాడాయన ! ప్రౌఢ కవిత్వానికి తప్ప ఆయన కాలంలో పదకవితకు చోటు లేదు. కాని అన్నమయ్య అమోఘపాండిత్యానికి, కవితావైభవానికి ముగ్ధులై - ముందు ఈసడించుకున్న పండితులే - తర్వాత జేజేలు పలికారు. ఇట్టి కవీంద్రుడు తర్వాత చాలా కాలం కనుమరుగై పోవడం మన ఆంధ్రుల దౌర్భాగ్యం. మనం మహా సాహిత్య సంపదని, అద్భుత చారిత్రక వైభవాన్ని అవలీలగా పోగొట్టుకోగలం. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి పరిశోధన పుణ్యమా అని అన్నమయ్య రాగిరేకుల మీద చెక్కిన పాటలు వెలుగు చూశాయి. కాని "దినమున కొక్క సంకీర్తన" తక్కువ కాకుండా ముప్పై రెండు వేల పాటలు రచిస్తే అందులో దాదాపు ముప్పైరెండు వందల పాటలు కూడా దొరకలేదు. మిగిలిన రాగిరేకుల్ని ఏ మూర్ఖ శిఖామణులు కరిగించి గిన్నెలూ చెంబులూ చేయించుకున్నారో, తర్వాత ఎక్కడన్నా అనూహ్యంగా దొరికితే అదృష్టమే - తెలుగువారి ప్రతిభకి మురిసిపోదామా లేక మన అజ్ఞానానికి కుంగిపోదామా? శ్రీహరి వైకుంఠంలో పలుకు తేనెల తల్లి అయిన లక్ష్మీదేవి సరసన సుఖసంకథావినోదమ్ముల నుండగా -

భూలోకంలో రాక్షసుల పీడ ఎక్కువై భూదేవి అనంత క్షోభకి గురౌతున్నప్పుడల్లా కరుణాళువైన మహా విష్ణువు మత్స్య కూర్మ వరాహ నారసింహాది అవతారాలలో జన్మించాడు. ఆర్యుల పాలిటి అభయ హస్తం ధరించాడు.

ఇందరికీ అభయమ్మునిచ్చు చేయి
కందువగుమించి బంగారుచేయి' అని స్తుతించాడు అన్నమయ్య.

జయజయనృసింహ ! సర్వేశా !
భయహరవీరా ! ప్రహ్లాద వరద !
అనీ,

కదిరి నృసింహుడు కంబమున వెడలె, అనీ. నరసింహ స్వామిని రకరకాలుగా నుతించాడు. పదకవితా పితామహుడైన అన్నమయ్య

ప్రాణప్రదంగా వాగ్గేయ మధురంగా శ్రీరాముడిని చిత్రించాడు ఆయన. ఆ పదాల తూకం అనితరసాధ్యం.

రామచంద్రుడితడూ రఘువీరుడూ
కామిత ఫలములీయగలిగేనిందరికీ .....
సీతాదేవీ పాలిటి చింతామణి యితడు.
ఈతడు దాసులపాలిటి యిహపరదైవమూ.... అనీ
రాముడు రాఘవుడు రవికులుడితడూ
భూమిజకుపతియైన పురుష నిధానము
అనీ పాడుకున్నాడు.
హనుమంతుడన్నా అన్నమయ్యకి అపురూపమే
ఓ పవనాత్మజ ! ఓ ఘనుడా !
బాపు బాపనగా పరిగితివౌర
శ్రీ వేంకటపతి పాదసరోరుహపాలకుడా!" అంటాడు.
'మంగాంబుధి హనుమంతా !' అని సేవిస్తాడు అన్నమయ్య
అనురాగంతో

శ్రీకృష్ణ తత్వాన్ని తనివారా తానుభజించి మనల్ని కూడా ఆనందవార్ధి మగ్నాంతరంగుల్ని చేశాడాయన. నీలశైలము వంటి స్వామిని పసివాడిని చేసి. ఉగ్గుపెట్టాడు అన్నమయ్య - ఉయ్యాలలూపాడు. 'చందమామరావో' అని పిలిచాడు. తల్లిలా లాలించాడు.

చిన్ని శిశువూ చిన్ని శిశువూ ఎన్నడూ చూడమమ్మ ఇటువంటి శిశువూ.....
జోవచ్యుతానంద జోజో ముకుందా !
లాలిపరమానంద ! రామగోవిందా !.....
లాలనుచు ఊచేరు లలనలిరుగడలా
బాలగండవరగోపాల ! నినుచాల
లలనా జనాపాంగ ! లలిత సుమచాప
తలపులోపల మెలగు తత్వ ప్రదీప - లాలీ ......
మొత్తకురే అమ్మలాల ! ముద్దులాడు ....
అని స్వామిని కొట్టబోయే గోపికలను వారిస్తాడు అన్నమయ్య

శ్రీకృష్ణుడి బాల్య క్రీడా విశేషాలని కుప్పపోశాడు అన్నమయ్య వాటిల్లోంచి ఏ రత్నాన్ని ఎన్నుకోవటం ? ఏ మాధుర్యాన్ని ఆస్వాదించటం ? అల్పప్రాణులమూ మనుష్యమాత్రులమూ అయిన మానవజన్మ సరిపోతుందా ఆ పాటలన్నిటినీ ఆనందించటానికి

ముద్దుగారే యశోద ముంగిట ముత్యమువీడు
దిద్దరాని మహిమల దేవకీ సుతుడు.....
అన్నమయ్య పాటతో స్వామికి గొబ్బిళ్ళు పెడదామా ?

కొండగొడుగుగా గోవుల గాచిన
కొండొక శిశువుకు గొబ్బిళ్ళో --

కావలిస్తే గురుతెరింగిన దొంగకూగూగు వీడె' అయిన నవనీత చోరుడిని పట్టిస్తాడు కూడా అన్నమయ్య. అదిగో ఆ మురళి వాయించే పిల్లవాడేనా ఏమిటి ? అన్నమయ్య ఆనందపారవశ్య పరమ కోటి ?

సౌందర్య భావ మదనకోటి ? మనకోటి పుణ్యాలమేటి ?
"నందనందన వేణునాద వినోదా !
మందకుందదంతహాస గోవర్ధనధరా !

కలియుగంలో శ్రీ వేంకటగిరీశుడై అవతరించాడు పరమాత్మ. కలౌ వేంకటనాయకః అని ప్రశస్తి. ఆ తిరుమలకొండ సామాన్యమైనదా ? కట్టెదుర వైకుంఠం కాణాచైన కొండ - తెట్టెలాయె

మహిమలే తిరుమల కొండ - అదిగో అల్లదిగో హరివాసము ....
అదె వేంకటాచల మఖిలోన్నతము
అదె చూడుడదెమ్రొక్కుడానందమయము'

ఆర్త రక్షణ పరాయణుడైన శ్రీ వేంకటేశుడు 'కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు. కొండలంత వరములు గుప్పెడివాడు. ఆ ఆశ్రిత మందారుణ్ణి నుతించే వేంకటేశ్వర మంత్రం అమృతవర్షిణి రసాకర్షిణి -

అన్ని మంత్రములు ఇందే ఆవహించెను
వెన్నతోడ నాకు గలిగె వేంకటేశు మంత్రము ..... అని
అన్నమయ్య జన్మ సాఫల్యం చేసుకున్నాడు.
"పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమా !
ఎడయకుమయ్యా కోనేటి రాయడా !"
నిగమనిగమాంతవర్ణిత మనోహర రూప
నగరాజధరుడా ! శ్రీ నారాయణా !
దివిజేంద్రవంద్య శ్రీ తిరువేంకటాద్రీశ"

అంటూ అద్భుతంగా స్తుతించి ధన్యుడూ ధన్యతముడూ అయినాడు అన్నమయ్య

సమస్తలోక శరణ్యాలు, సర్వతీర్థాలు అన్నీ 'ఆ బ్రహ్మకడిగిన పాదము లే --

మహాభావుకుడైన అన్నమయ్య అలమేలుమంగమ్మ వారిని అద్భుతంగా వర్ణిస్తాడు.

పరమాత్ముడైన హరి పట్టపురాణివి నీవు
ధరమము విచారింపతగు నీకు అమ్మా !......."

అని ప్రార్థించిన అన్నమయ్య ఆవిడ పెళ్ళినాటి వేడుకలను కనుల ముందుంచాడు.

పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు కొంత
పెడమరలి నవ్వీని పెండ్లి కూతురు .....

అయిన శుభదర్శినికి మంగళహారతులిచ్చాడు ఆ భక్త శిఖామణి. ఉయ్యాలలూచాడు అన్నమయ్య. తీవ్ర భావనామయలోకపు ఋషి ఆయన - తెలుగు జాతి చేసుకున్న పుణ్యఫలం ఆయన - ఇట్టి బిడ్డను చూసుకుని ఆ 'క్షీరాబ్ధి కన్యక' ఎంత సంప్రీతురాలైందో.

ఒక పరికొక పరియొయ్యారమై
మొగమున కళతెల మొలిచి నట్లుండె
జగదేకపతి మేన చల్లిన కర్పూరధూళి
జిగిగొని నలువంక చిందగాను
మొగి చంద్రముఖి యురమున నిలిపెగాన

పొగరూవెన్నెలదిగబోసినట్లుండె .... ఆ జగన్మాతాపితరులు పద్మావతీ శ్రీనివాసులు ఎంత సంతుష్టులైనారో - వేంకట పతి లావణ్య శృంగారరాయడట - షోడశ కళానిధియు .... అందువలన ఆయనకి అన్నమయ్య షోడశోపచారములు చేస్తాడు. ఆ స్వామి కల్యాణానికి పసిడి అక్షంతలు పట్ట శోభనమే శోభనమే వైభవముల పావన మూర్తికి అని ఘోషించి చిత్తజ గురుడా ! నీకు శ్రీ మంగళం. నా చిత్తములో హరి నీకు శ్రీ మంగళం ....

అంగనలీరేయారతులూ - అంగజగురునకు నారతులూ అని హారతులెత్తించి వేంకటేశ్వర ప్రభను విస్తరింపజేశాడు అన్నమయ్య.

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే
కందువగు వేనాధికములిందులేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ --
నిండార రాజు నిద్రించు నిద్రయునొకటే
అండనేబంటు నిద్ర అదియునొకటే .....

అని సర్వజన సమానత్వాన్ని ఘోషించాడు అన్నమయ్య

'అల్ప బుద్ధులకు అల్పఫలమే' అనేది ప్రత్యక్షసూత్రం "ఎంత మాత్రమున ఎవ్వరుతలచిన అంతమాత్రమే నీవు ........

.........................................................................

నీ వలన కొరతేలేదు నీరు కొలది తామరవు...."

తంద్రీ ! "అంటూ మారుమూల తెలుగు పదాల్లో నించీ కూడా అమృతాన్ని పిండి తెలుగు వారికి అందించాడు అన్నమయ్య.

విష్ణుమూర్తి ఖడ్గమైన నందకాంశతో జన్మించిన కవివతంసుడు అన్నమాచార్యులు -- శ్రీహరి వాసమైన వైకుంఠంలో ఆంధ్రవాగ్గేయకారక అగ్ర పదవిని అధిష్ఠించిన సుప్రతిష్ఠితుడై వున్నట్టి ఆయన తెలుగు పలుకుబడులకు మురిసి మనసుప్పొంగిన ఆ శేషశాయి, సర్వేశ్వరుడు సమస్త విశ్వాన్నీ తదంతర్గత భారతదేశాన్నీ - అందున్న ఆంధ్రదేశమునూ అమృతపు చూపుల నాశీర్వదించునుగాక -- "కంటి శుక్రవారము గడియలేడింట - అంటి అలమేల్మంగ అండనుండే స్వామి" మనలనుచల్లగాకాపాడుగాక.

జగత్కల్యాణసౌభాగ్య స్వరూపులైన ఆది దంపతులు అలమేలుమంగా శ్రీనివాసులకు అన్నమాచార్యులిచ్చిన శుభాశంసనములతో ఈ వ్యాసం ముగించక తప్పదు గనక ముగిస్తున్నాను -- ఏ పాటావదలలేక ఈ ఇబ్బంది.

పెట్టని కోట ఇందరికి పెండ్లి కొడుకుకి, బొమ్మ
బెట్టెనసురులకెల్లబెండ్లి కొడుకుకి .... ఇందిర వడ్డించ
నింపుగ భుజించే వేంకట స్వామికి ......
జయమంగళము నీకు సర్వేశ్వరా.
జయమంగళము నీకు జలజవాసినికి .....

---

## దేశభక్తి గీతం

జయహో భారతధాత్రీ ! జయ ప్రియ భారత జనయిత్రీ !
జయ కాశ్మీర శిరోమణిమకుట ప్రకాశిత సుందర గాత్రీ !

ప్రాగ్గిశాగ్ర సామ్రాజ్య ప్రాభవ ప్రవిమలాధ్యక్ష మూర్తీ !
దిగ్దిగంత విస్తారిత పూరిత చంద్రికా ధవళకీర్తీ !
॥జయహో !॥

వేదశాస్త్ర విజ్ఞాన విభాసిత జీవన శాంతి ప్రదాత్రీ !
శాంత్యహింస సముజ్వల భావ ప్రభావిత భాగ్య సవిత్రీ !
॥జయహో !॥

హిమగిరీంద్ర శిఖరాగ్ర పీఠ సింహాసనాధి నేత్రీ !
సుమ సుగంధ చిర సంస్కృతీ హృదయ శోభిత సుందరగాత్రీ !
॥జయహో !॥

- దూసి ధర్మారావు
Srikakulam, AP

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants** with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

# స్నేహ (వావి-వలస)

పులవర్తి రామారావు, **Mahwah, NJ**

స్నేహ....

మెట్లు దిగుతూ లివింగ్ రూమ్‌లోకి ప్రవేశిస్తూ 'Dad' అని పిలిచింది. కుడిచేతిలో టెన్నిస్ ర్యాకెట్, ఎడమ చేతిలో ముఖము మీద జారే బాబ్డ్‌హెయిర్‌ను వెనుకకు జరిపింది. టెన్నిస్‌కోర్టుకు సరిపోయే స్కర్ట్, హాఫ్ స్లీవ్ షర్ట్ తెల్లని డ్రెస్‌కు మ్యాచింగ్ తెల్లని రీబాక్ షూస్, సాక్సు, చక్కని హుషారైన యువతి. దాదాపు 20 సం.ల వయస్సు, పసిమి ఛాయ. 5'6''. ఆకర్షణీయమైన విశాల నయనాలు, సొగసు, చొరవ. డిగ్రీ స్టూడెంట్.

విలాసంగా మెట్లు దిగి తండ్రి దగ్గరకు వెళ్ళి నిలిచింది. డా. కృష్ణారెడ్డి సోఫాలో కూర్చొని నిదానంగా టి.వి.లో బేస్‌బాల్ ఆట తిలకిస్తున్నారు. శనివారం శలవు దినం గదా. కాల్‌డ్యూటీ లేదు. ఆట చూస్తూ కాఫీ తాగుతున్నారు. సమయం 10గం. కావచ్చు.

'Dad, I am my way to the court, sky is fine, and my boy friend, the next door neighbour Bill will go with me. We togethet will play two or three sets, relax and eat pizza or sandwiches out. I will join you and mom at lunch around 2 P.M. O.K. ?'

'O.K. Baby ! mind the wheel and the road when you drive' రెడ్డిగారు బదులు చెప్పి, టి.వి. ఆఫ్ చేసి దిగాలుగా ఆలోచనలో పడ్డారు. బయట కారు బయలుదేరిన శబ్దము.

మరికొద్ది సేపటికి డోర్‌బెల్ మోగింది. రెడ్డిగారు తలుపు తెరిచి చూస్తే ఎదురుగా మిత్రులు అనంతశర్మ, కంప్యూటర్ సైంటిస్టు. పదేండ్ల క్రితం కాకినాడ నుండి వచ్చి న్యూజెర్సీలో స్థిరపడ్డారు. రెడ్డిగారు అంతకుముందే మరో పదేళ్ళముందు, తిరుపతి నుండి వచ్చి జనరల్ సర్జన్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. అప్పట్లో న్యూజెర్సీలో తెలుగువాళ్ళు తక్కువ. వారి పరిచయం క్రమేపి గాఢ స్నేహంగా వృద్ధి చెందింది. మనసులో దాపరికాలు, మొహమాటాలు లేవు. రెడ్డిగారు సాదరంగా ఆహ్వానించారు. శర్మగారు లోనికి వచ్చి ఎదుటి సోఫాలో కూర్చుంటూ.

రెడ్డిగారూ ! ఏమిటిది ? ఒంటరిగా ఏదో ఆలోచిస్తూ కూర్చున్నారు ? స్నేహ ఇప్పుడే బయట ఎదురైంది. టెన్నిస్ రాకెట్‌తో బిల్‌తో కారెక్కుతూ కనపడింది. బహుశా టెన్నిస్‌కోర్టుకు ప్రయాణమైనట్లుంది.'

శ్రీమతి రెడ్డిగారు ఘుమ ఘుమ్మనే కాఫీ కప్పులతో బయటకు వచ్చి టేబిల్ మీద ఉంచి శర్మగారిని పలకరించింది.

'అన్నయ్యగారూ, కాఫీ తీసుకోండి. అమ్మాయి స్నేహను చూసేరుగా. టెన్నిస్ అనీ, డాన్సు క్లబ్బులనీ, బాయ్ ఫ్రెండ్సని ఆమె గొడవే ఆమెది. కాలేజ క్లాసులలో మెరిట్ చూపుతున్నదని తగిన మంచి మ్యాచ్ కోసం కళ్ళలో వత్తులు పెట్టుకొని వెతుకుతున్నాము. మొన్న ఆ మధ్య ఇండియా వెళ్ళినపుడు మాకు నచ్చిన డాక్టరు కుర్రవాని సంబంధం మేము చూశాము. మా కులస్థుడు, నిదానస్థుడు. తల్లితండ్రులున్నారు. అమెరికా వచ్చి జాబ్ చేస్తానన్నాడు. అతడు అస్వతంత్రుడని, చాందసుడని స్నేహ నిందవేసి ఆ సంబంధం తిరస్కరించింది. మా అవస్థ, ఆందోళన చూస్తున్నారు కదా !''

కాఫీ తాగుతూ శర్మగారు సమాధానంగా అన్నారు.

'విన్నానమ్మా, విన్నాను. డోలు వచ్చి మద్దెలతో మొరపెట్టుకున్నట్లుంది మీరు చెప్పేది. పిల్లల వివాహ సమస్య వలస వచ్చిన తెలుగువాళ్ళందరికీ ఉన్నదేగా. ఇండియాలో మనవన్నీ అరేంజ్‌డ్ మేరేజసకదా. తల్లిదండ్రులు సంప్రదాయము, పేరు ప్రతిష్ఠ, హోదా విచారించి వధూవరులను ఎన్నిక చేసేవారు. ఆ సంసారాలు ఎగుడు దిగుళ్ళు లేక కలకాలం నిలిచేవి. అక్కడి విలువలు అవి. ఇక్కడి విలువలు వేరే వేరు. కుటుంబ విలువలకు తావు తక్కువ. నదురు, స్నేహం ఉంటే చాలనే ధోరణి ఇక్కడి పిల్లలకు.'

కృష్ణారెడ్డిగారు కలుగ చేసుకుంటూ' అదేనండి నేను చెప్పేది శర్మగారూ. తెల్లవాళ్ళంటే వారిదో ప్రపంచం. వాళ్ళ చర్చలు, క్లబ్బులు, డాన్సులు. వంట వార్పులు అలవాట్లు అన్నీ ప్రత్యేకం. వాళ్ళలో అన్నీ ప్రేమ పెళ్ళిళ్ళే. వాళ్ళ డేటింగ్సు, boy, girl form సింగిల్ కుటుంబాలు, డైవోర్సులు. ఆ వెనుక వచ్చే కోర్టు కేసులు, సెటిల్‌మెంట్సు మనకు పూర్తిగా కొత్త. ఆవేశంతో ఊబిలోనికి దూకితే ఆ తరువాత వారేమయ్యేది, మనమేమయ్యేది ? చెప్పండి.'

రెడ్డిగారికి అడ్డు తగులుతూ శర్మగారు, 'ఇప్పుడు మాత్రం మనమేమి చేస్తున్నామండి. మన పిల్లల అలవాట్లు, విద్యాబుద్ధులు. వేష భాషలు అన్నీ ఇంచుమించు తెల్లవారివేగా. చర్మం రంగు మాత్రమే తేడా. మనము ఇక్కడకు వలస వచ్చి స్థిరపడిన తరువాత ఇవన్నీ సమస్యలుగా పరిగణిస్తే ఎల్లాగండి ? ఎప్పుడో ఒకప్పుడు అమెరికన్ సొసైటీలో కలసిపోక తప్పదు. ఓటు హక్కు పొందేకైనా. కాస్త ముందూ వెనుక తేడా, నాకైనా మీకైనా. అందరితోబాటు మనమూ ఉరుకులూ పరుగులూ పెట్టాల్సిందే.'

రెడ్డి : 'శర్మగారూ ! మీరే ఆవిధముగా నిర్ణయిస్తే ఎల్లాగండి. మనవారిక్కడ గుళ్ళు, గోపురాలు, పూజలు, పునస్కారాలు ఎవరు మారేరండి ? అమెరికాలో స్థిరపడినంత మాత్రాన మన పద్ధతులు మారాలని రాజ్యాంగంలో లేదే. వలస వచ్చిన వాళ్ళందరు వివిధ జాతుల వారే గదా. ఎవరి మతాలు అలవాట్లు వారివి. వర్కు ప్లేసులోను, సంఘంలోను, రాజకీయాలలోను కలవక తప్పదు. దేశ చట్టాల్ని గౌరవించాల్సిందే. అదే హద్దు. దానిని మించి ఎవరి ఆచార వ్యవహారాలు వారివే ప్రస్తుతానికి. ఆ పైన వచ్చే తరాలవారు ముందు ముందు ఏ విధంగా మసలుతారో మనం ఇప్పుడు ఊహించలేము. దాని అవసరమూ లేదు.'

శర్మ : 'బాగుంది. చరిత్రలో ఎన్ని దేశాలలో ఎన్నెన్ని వర్ణ సంకరాలు కాలేదు. కాని చరిత్ర వేరు, సమకాలీన నిత్య జీవితం వేరు. నిత్య జీవితంలో మన అలవాట్లు. సంప్రదాయాలు కొంతలో కొంతైనా పాటిస్తూనే వున్నాము. ఏమైనా కొంత ఘర్షణ, రాజీ పడటము, మేళవింపు తప్పవు. ఈ తరం పిల్లలకు అటే మొగ్గు, అమెరికాలో మీ కులస్తులున్నారు మంచి హోదాలలో. వావి వరుసలు కుదిరితే మీరు సంబంధాలు కలుపుకుంటే మంచిదేమో పరిశీలించండి.'

ఇదంతా విని రెడ్డిగారిలో తొట్రుబాటు చోటు చేసుకుంది. ముఖము కందగడ్డైంది. ఆలోచనలో పడి చివరకు అన్నారు.

'అదేనండి నా సమస్య. ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలతోనే బెడదంతా. వారికి ఏది తోచితే అదే నెగ్గాలి. సంప్రదాయాలు కాదని పిల్లలు వ్యక్తిత్వము మీదనే నిలబడితే తెలుగు వాళ్ళకు, తెల్లవాళ్ళ పిల్లలకు తేడా ఉండనే ఉండదు. వావి వరుసలైనా చూడకపోతే మన పెద్దరికం గంగలోనే. అందుకే మా ఆవిడ ఇండియాలోని సంబంధాలనే చేసుకోవాలని పట్టుబడుతున్నది. అక్కడి పిల్లలు అణుకువగా మంచిగా ఉంటారనేదే ఆమె అభిప్రాయం' అని భార్య దిక్కులు చూచారు.

గొంతు సవరించుకొని శ్రీమతి రెడ్డి 'అన్నయ్యగారూ, మీకు తెలియని కొత్త విషయమేమిలేదు. పూజ పునస్కారం, శుచి శుభ్రం, ఏదో కొంత సంగీత జ్ఞానం మన తెలుగువారి సంస్కృతిలోనివేగదా. మేము వరునిలో కోరేది అదే. సాఫీగా కలకాలం సాగాలి వారి సంసారం.'

(మిగతా 37 వ పుటలో )

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

## స్నేహ (ముగింపు)

కన్నతల్లి కూడా కొడుకును, కూతుర్ని తేడాగా చూస్తుంది. ఇలా చెప్పాలంటే సవాలక్ష సమస్యలు ఆడవాళ్ళను చుట్టుముట్టుతుంటాయి. ఇలా కొన్ని వందలవేల సం॥రాలు జరిగిపొయ్యాయి.

1975ని ప్రపంచ మహిళా సం॥గాను 76-85ని ప్రపంచ మహిళా దశాబ్దంగాను యు.ఎన్.ఒ. వారు డిక్లేర్ చేశాక 1975లో స్టేటస్ కమిటీవారు దేశమంతా పర్యటించి స్త్రీల సమస్యలను సర్వేచేసి 32 రికమండేషన్ను చేశారు. తరవాత కొపెన్ హెగన్ సభలు, మెక్సికో, నైరోబి సభలవల్ల స్త్రీలను ఒక్క కుదుపు కుదిపాయి. బీజింగు సభలు వారి జీవిత విధానాన్నే మార్చివేశాయి.

ఈనాడు మహిళల్లో కొందరుముందుకొచ్చి రచయితలుగాను, సంగీత సాహిత్యాలలో, చిత్రలేఖనంలో ఆటల్లో, పాటల్లో చదువులో, రేంకుల్లో ముందుకొస్తున్నారు. కుక్కర్లు, గ్రైండర్లు, వాషింగ్ మెషీన్లవల్ల స్త్రీ ఎంతో లాభం పొంది విద్యా ఉద్యోగాలకు పరుగెత్తుతున్నారు. గర్భస్రావపు హక్కు, ఆస్తి హక్కు, అత్యాచారాలపై తిరుగుబాటు చేస్తున్నారు. ప్రేమ వివాహాలు అక్కడక్కడ జరుగుతున్నాయి. ఏ పరిధిలోనూ జండరు డిఫరెన్సు ఉండరాదని ఉద్ఘోషిస్తోంది. ఈనాటి మహిళాలోకం.

కాని ఈ అభివృద్ధి అంతా 10 శాతం మాత్రమేనని సర్వేవల్ల తేలింది. అందువల్లే మా సంస్థలు గత 6 ఏళ్ళుగా ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ మీద పోరాటం జరుపుతున్నా 33 శాతం రిజర్వేషన్లమీద ఉద్యమాలు - సభలు జరుపుతున్నారు. కేంద్రంలో 4 సార్లు ప్రభుత్వం మారినా ఇంతవరకు బిల్లు పాస్ కాలేదు.

**చట్టాలు (Law)** : ఇండియాలో ముస్లిం, క్రిష్టియన్, హిందూ మతాలు వేరుగా ఉంటాయి. వివాహం, విడాకులు, దత్తత, ఆస్తిహక్కు లాంటివన్నీ మతాన్ని బట్టి ఉంటాయి. అన్ని మతాల చట్టాలు స్త్రీలను చిన్న చూపు చూశాయి. ద్వితీయ శ్రేణిగా పరిగణించాయి. అంటే స్త్రీలకు ఏమతం గార్డియన్‌షిప్ ఇవ్వలేదు.

అన్ని రంగాలలో స్త్రీలను కించపరచటం అన్ని దేశాలలో అన్ని కాలాలలో జరుగుతున్న నగ్న సత్యం. ఈ పరిస్థితి మారాలంటే స్త్రీలు అంతా ఐక్యతతో అధికారం కోసం పోరాటాలు జరపాలి. అందుకు అన్ని మతాలవారు. కులాలవారు, జాతులవారు కలిసి ఐక్యతతో సభలు. సమావేశాలు. వర్క్‌షాపులు జరపాలి. స్త్రీలు పార్లమెంటులో, అసెంబ్లీల్లో 33 శాతం ఉన్ననాడు వారి సమస్యను వారే పరిష్కరించుకోగలరు. అంతేకాదు సహజంగా వారు మతృహృదయం కలవారు కనుక దేశ సమస్యలను. రాష్ట్ర సమస్యలను సరిదిద్దగలరు. ఈ దేశంలో విలయతాండవం చేస్తున్న లంచగొండితనం. కల్తీలు, బ్లాక్ మార్కెట్ స్మగ్లింగ్‌లు లాంటి దుశ్చర్యలను అరికట్టాలంటే స్త్రీల భాగస్వామ్యం అనివార్యం.

ప్రపంచ స్త్రీలంతా ఒక ధ్యేయంతో, లక్ష్యంతో తమ హక్కులను తాము అనుభవించగల తాహతు ఏనాడు సాధిస్తారో ఆనాడే అసలైన ఎంపవర్‌మెంటు ఆఫ్ ఉమెన్ సిద్ధిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కొన్ని దేశాలలో ఆర్థిక స్వాతంత్ర్యం ఉంది. మరికొన్ని దేశాలలో రాజకీయాధికారం ఉంది. కానీ ఏ దేశంలోనూ సంపూర్ణ స్వాతంత్ర్యం స్త్రీకి లేదు. అభివృద్ధి చెందుతున్న ఇండియాలో స్త్రీలు ఇప్పుడిప్పుడే తమ సమస్యల నివృత్తికై పోరాటాలు సాగిస్తున్నారు. వారి అభివృద్ధికై పాటు పడుతున్నారు. కాని వారి శక్తి ఇంకా చాలటంలేదు. కనుక సోదర దేశాల స్త్రీలు కూడా వారికి తమ సహాయాన్ని అందించిననాడే వారి అధికారాన్ని వారు పొందగలరు. ఇది చాలా విస్తృత పరిధిలో జరగాలి. అయినా ఇది ఆగని పోరాటంగా మారితేనే తమ కోర్కె నెరవేరుతుంది. అధికారం. స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీలకు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆశించటం అనుచితం కాదు.

## నోరి నరసింహశాస్త్రి (ముగింపు)

నోరివారు తమ స్నేహితులతో యుద్ధ వర్ణన చేయడం తనకు చాలా ఇష్టమని, తాను అందులో లీనమవుతానని చెప్పుకొనేవారట. అదే విధంగా రుద్రమదేవి నవలలో జన్నిగ సేనలు, కొప్పెరుంజింగని సేవలు ఏవిధంగా తలపడింది. జన్నిగ ఏ విధంగా వ్యూహరచన చేసి యుద్ధతంత్రాన్ని నడిపింది, కొప్పెరుంజింగని ఓడించింది కళ్ళకు కట్టినట్లు వర్ణించారు.

ఈయన బహుభాషా పండితులు, సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞగలవారు. ఈ నవలలో కావ్యాలేగాక శాసనాలనుంచి కూడా శ్లోకాలను ఉదాహరించారు. ఒకటి రెండు చోట్ల ప్రాకృతం ఉదాహరించారు. తెలుగులో మహాభారతము, నిర్వచనోత్తర రామాయణము, పండితారాధ్య చరిత్ర, దశకుమార చరిత్ర, నృసింహ పురాణము, మనుచరిత్ర, శ్రీ కాళహస్తీశ్వర మహత్యము, సర్వేశ్వర శతకము, సుమతీ శతకము, నారాయణ శతకము, క్రీడాభిరామము మొదలైనవాటిని ఉదాహరించారు.

సంస్కృతంలో ఉపనిషత్తులు, భారతము, మనుస్మృతి, కులార్ణవ తంత్రము, విక్రమోర్వశీయము, నీతి శాస్త్రము, అమరుకము, కావ్యాదర్శము, దశకుమార చరిత్రము, పుష్పబాణవిలాసము, వ్రతకల్పము, హేమాద్రి దాన ఖండము, ప్రతాపరుద్రీయము, పాణినీయము, భాసనాటకాలు (ఊరు భంగనాటక ప్రదర్శన) పేర్కొన్నారు.

ఈయన రుద్రమదేవి కాలంనాటికి లేనియక్షగానాల ప్రస్తావన చేశారు.

ఇన్ని శ్లోకాలు, పద్యాలు ఉదాహరించిన నవల నోరివారి రుద్రమదేవి తప్ప మరొకటి లేదు.

ఇతివృత్త స్వరూప స్వభావాలేవైనా పఠితలలో ఉద్దిష్ట ప్రయోజనం సాధించిన రచన ఉత్తమ రచన.

రుద్రమదేవి నవల నిశిత పరిశీలనానంతరం సమర్థుడైన కవికి ఏ ఇతివృత్తమైనా రసావిష్కరణకు ప్రతిబంధకం కాదని తెలుస్తుంది. నన్నయ, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పోతన, ధూర్జటి మొదలైన ఆంధ్రసాహితీ మూర్తుల సజీవచిత్రణ చేసిన పుంభావ సరస్వతులు కవి సామ్రాట్టులు నోరి నరసింహశాస్త్రిగారు. చారిత్రక సాహిత్య సృష్టిలో అగ్రగణ్యులైన శాస్త్రిగారు ఆంధ్రసాహిత్య జగత్తులో ప్రత్యేక స్థానమలంకరించిన మహనీయులు.

---

## Women in AP, India (ముగింపు)

చిక్కు సమస్య సమస్యగానే మిగిలేట్లుంది. దానిని ఒక కొలిక్కి తేవాలని శర్మగారు, రెడ్డిగారూ ! అమెరికాలో రెండు దశాబ్దాలున్నా మీరు తెలుగు తనాన్ని పోనిచ్చుకోలేదు. వధువులు వరులను, వరులు వధువులనను దిగుమతి చేసుకొనుట ఎల్లప్పుడు వీలుకాదు. ఇంతకీ వివాహాలు మనకా, మన పిల్ల కొరకా ? ఇండియాలోనా, అమెరికాలోనా ? కాపురం ఈ దేశములోనే - Little India లో చేసేటప్పుడు ఇక్కడి సంబంధాలనే చేసుకోవడం లోకజ్ఞతేమో. ఛాందసం తగ్గాలి. అన్యోన్యత - little compatibility సమస్య కాకూడదు. మీ కులములో కాకపోయినా మీకు తెలిసిన ఇతర హిందూ కుటుంబంలోని మంచి సంబంధం నిర్ణయించుకోండి మీకు, స్నేహకు నచ్చినది. ఇంతకీ స్నేహ మనస్సు తెలుసుకున్నారా లేదా ? ఆమె ఈ తరం అమెరికన్ పిల్ల. ఆమె అభిరుచులు, శ్రేయస్సూ రెండూ మీరు గమనించాలి.'

రెడ్డిగారిలో ఉత్సాహం పెరిగింది. 'శర్మగారూ ! కొత్త కొత్త పంథాలను చొరవగా వివరించారు. పప్పు అన్నం తినే మీకు ఇంత ధైర్యం ఎవరిచ్చారండీ? నీతి నిజాయితి ముఖ్యం, కులం ఆ తరువాతే అనటానికి.'

శర్మ : అంతా ఏడుకొండలవాని దయే. సహస్రకోటి సమస్యలకు అనంత కోటి ఉపాయాలు. త్వరలో ముహూర్తం పెట్టించండి. మీ సందడిలో మా పప్పు అన్నం మరువకండి. ఇక లేస్తాను. మా ఆవిడ నేను తిరిగి చేరితేగాని ముద్ద ముట్టదు.

Kalanjali School of Dance
(An academy of Indian Classical Dance)

**Classes offered in Bharatanatyam, Kuchipudi Styles**
By
Smt. Sudha Devulapalli
Weekdays & Weekends
At Kendall Park & Edison
(732) 398-0849

Registration is now going on for beginners and advanced levels

శ్రీమతి దేవులపల్లి సుధ గారిచే
భరత నాట్యం, కూచిపూడి పద్దతులలో నృత్య శిక్షణ
కెండెల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీలలో





All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.

High Quality Personalized Care

**Hours by Appointment**

24 Plaza 9
Englishtown, NJ 07726
(732) 431-2622



Lakshmi Nandiwada
M.D.,F.A.A.P

Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted



Prem A. Nandiwada M.D.,M.S.

Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726
**(732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU


# American Express Financial Advisors Inc.

Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

Member ASTA American Society of Travel Agents

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@hotmail.com**
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative